
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
గురువారం 24 ఆగస్టు 2017 | 16





నెల్లూరు నగర మేయర్‌గా అబ్దుల్ అజీజ్ గెలుపు కోసం 2014లో వైసీపీ కార్పొరేటర్లతో గోవాలో నిర్వహించిన క్యాంపులో జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్ పాత్రపైనే ప్రస్తుత క్రికెట్ బుకీల కేసు విచారణ సాగుతోంది. ఆ క్యాంపు నిర్వహణకైన వ్యయంలో చాలామటుకు కృష్ణసింగ్ భరించినట్టు అతని విచారణలో గుర్తించిన పోలీసులు ఆ క్యాంపులో కీలక పాత్ర పోషించిన ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలపై సంబంధిత ప్రశ్నలే గుప్పించారు. అప్పటి వ్యయానికి సంబంధించిన లావాదేవీల్లో ఎమ్మెల్యేల పాత్రను నిర్ధారించుకునేందుకు నగదు చెల్లింపులు, బ్యాంకు ఖాతాల లింకులపైనే మంగళవారం నాటి విచారణ సాగినట్టు తెలుస్తోంది. ఆనాటి క్యాంపు నిర్వహణకు రూ.2 కోట్లకుపైగా ఖర్చయినట్టు అంచనా. మరోవైపు.. విచారణకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలకు ఆ పార్టీ అధినేత జగన్ మద్దతుగా నిలుస్తూ, పోలీసుల వేధింపులకు నిరసనగా ఈ నెల 27 తర్వాత జిల్లాలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టుదామని భరోసా ఇచ్చినట్టు సమాచారం. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు ముత్తుకూరుకు చెందిన మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డిని బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం బుధవారం నాటి కీలక పరిణామం.

జిల్లావ్యాప్తం బుకీలు, పంటర్ల అరెస్టు

■ 8లో...

'గోవా క్యాంప్'పైనే గురి

- ఎమ్మెల్యేల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు
- గోవా శిబిరంలో బుకీ కృష్ణసింగ్...?
- వైసీపీ కార్పొరేటర్లతో చెట్టపట్టాలు
- క్యాంపులో ఎమ్మెల్యేలు అనిల్, కోటంరెడ్డి
- ఖర్చులు భరించింది కృష్ణసింగే
- ప్రస్తుత విచారణలో అదే ప్రధానాంశం
- ఇద్దరు ఎమ్మెల్యేలకు జగన్ మద్దతు
- 27 తర్వాత జిల్లాలో ఆందోళనలకు సిద్ధం
- టాస్క్‌ఫోర్స్ అదుపులో కాకాణి అనుచరుడు మెట్టా



మందుల మాయాజాలం

- బ్రాండెడ్ పేరుతో జనరిక్ ఔషధాల విక్రయం
- కంపెనీలు, అమ్మకందారుల మధ్య ఒప్పందం
- అక్షరం తేడాతోనే మార్కెట్‌లో నకిలీలు
- శాంపిల్స్ సైతం అమ్మకాలు
- సామాన్యుడి నిలువు దోపిడీ

7



సంగం.. సా..గుతోంది!

గడువులోపు బ్యారేజి పూర్తి అనుమానమే! • ఇప్పటికి 65 శాతం పనులే!

రూ.32 కోట్లు పెరిగిన అంచనా • బ్యారేజీ పొడవూ 349 మీటర్ల పెంపు

గేట్లు, హెడ్‌రెగ్యులేటర్ల డిజైన్ అనుమతిలో జాప్యం • నల్లని బంకమట్టితో మరింత..

ఆనకట్ట పేరు	: సంగం బ్యారేజి
అంచనా విలువ	: రూ.147.5 కోట్లు
ఒప్పంద విలువ	: రూ.122.5 కోట్లు
బ్యారేజి పొడవు	: 846 మీటర్లు (కాంక్రీట్)
పనుల ప్రారంభం	: 2008
కాంట్రాక్టర్	: హార్విన్స్ కన్‌స్ట్రక్షన్
బ్యారేజీ పొడవు	: 1,195 మీటర్లు
మొదట కాలపరిమితి	: 30 నెలలు
పెరిగిన కాల పరిమితి	: 2017, అక్టోబరు
ప్రస్తుతం నిర్మాణ ఏజెన్సీ	: ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్
జరిగిన పనులు	: 65 శాతమే

రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టులలో సంగం బ్యారేజీ నిర్మాణం చేర్చినా గడువులోపు పూర్తి అవుతుందా అన్న అనుమానాలు రేగుతున్నాయి. పెరిగిన బ్యారేజి పొడవు... నిర్మాణంలో బంకమట్టి... సకాలంలో అందని డిజైన్ అనుమతులు వెరసి పనుల పూర్తికి మరింత జాప్యం అయ్యేలా ఉందని గుత్తేదారులతోపాటు అధికారులూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి పనులు పూర్తి చేసి, నవంబరులో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించాలని 4 నెలల క్రితం మంత్రి మంత్రి నారాయణ నిర్ణయించారు. అయితే, ఇప్పటికి 65 శాతం పనులు పూర్తయ్యాయి. మరో రెండు నెలల్లో పనులు అవుతాయా అన్న సందేహాలు వ్యక్త మవుతున్నాయి.

9

గరుడుడిపై వెంకయ్య చిద్విలాసం



గొలగమూడిలోని వెంకయ్యస్వామి బుధవారం రాత్రి గరుడవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారు సింహవాహనంపై ఊరేగారు. భక్తులు బారీగా తరలి రావడంతో మందిరం, చుట్టుపక్కల ప్రాంతాలో కిక్కిరిసి పోయాయి.

- 16లో..

నిస్వార్థ నేత ఇక లేరు!

సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే 'పిట్ల' కన్నుమూత

6



18 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా నిరాడంబర జీవితం

మన్నారుపోలూరులో నేడు అంత్యక్రియలు

జీడీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

- పోస్టల్ ఉద్యోగుల సమ్మె

7వ పేజీలో

శ్రీసిటీలో అత్యాధునిక ఫైర్ స్టేషన్

- ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

16వ పేజీలో

ధీరోదాత్తుడు ఆంధ్ర కేసరి

- కలెక్టర్ ముత్యాలరాజు
- ప్రకాశం పంతులుకు ఘన నివాళి

16వ పేజీలో

వీఎస్‌యూలో రెండో పీజీకి అవకాశం

3వ పేజీలో



పర్యావరణానికి ప్రయోజనం

వినాయక వ్రతం

● ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు ● ఔషధ గుణాలకు నిలయం ఆ 21 పత్రాలు

సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే వినాయక చవితిలో ఆరోగ్య విషయాలు కూడా మిళితమై ఉన్నాయి. భాద్రపద మాసం చవితినాడు ఈ పండుగ వస్తుంది. వ్రతానికి వినియోగించే 21 రకాల ఆకుల (పత్రాలు)లో ఎన్నో ఔషధ గుణాలున్నట్లు ఆయుర్వేద శాస్త్రం చెబుతున్నది. ఈ రుతువులో వర్షపునీరు కలుషితమవుతాయి. ఈ నీటిని కూడా శుద్ధి చేసే గుణం ఉన్న ఈ పత్రాలను వినాయకుడితో కలిపి నిమజ్జనం చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. పర్యావరణానికి కూడా ఎంతో మేలని నెల్లూరుకు చెందిన నవ్య ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ రాజశేఖర్ వివరించారు.

- నెల్లూరు, (వైద్యం/సాంస్కృతికం)

● మాచి పత్రం (మాచిపత్రి)

ఇది చర్మవ్యాధులను నివారిస్తుంది. దద్దుర్లు, తలనొప్పి, వాతపు నొప్పులు, కళ్ల వ్యాధులు నివారించేందుకు ఉపయోగపడుతుంది.

● బృహతీ పత్రం (వాకుడాకు)

ఇది దగ్గు, జలుబు, జ్వరం, అజీర్ణం, మూత్ర వ్యాధులను నివారిస్తుంది. అలాగే నేత్ర వ్యాధులను, దంత వ్యాధులకు నివారించే గుణం ఈ ఆకులో ఉంది.

● బిల్వపత్రం (మారేడు)

ఈ పత్రం విరోచనాల, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్ర వ్యాధులు, శరీర దుర్గంధం తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

● దూర్వాయుగ్మం (గరిక)

ఈ గరిక గాయాలు, చర్య వ్యాధులు, దద్దుర్లు, మూత్రంలో మంట, ముక్కు సంబంధిత వ్యాధులు, ఉదర సంబంధ వ్యాధులు, మొలలు నివారిస్తుంది.



● తులసి పత్రం (తులసి ఆకు)

తులసి ఆకులు దగ్గు, జలుబు, జ్వరం, చెవిపోటు, పన్నునొప్పి, తుమ్ములు, చుండ్రు, అతిసారం, గాయాలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. అలాగే ముఖ సౌందర్యాన్ని పెంచి వ్యాధి నిరోధక శక్తిగా ఉపయోగపడుతుంది.

● చూతపత్రం (మామిడాకు)

రక్త విరోచనాలు, చర్మ వ్యాధులు, క్రిమికీటకాల నివారణకు ఉపయోగపడుతుంది.

● కరవీరపత్రం (గన్నేరు)

ఇది కణుతులు నివారించి, తేలు కాటు, విష కీటకాల కాట్లకు ఎంతో ఔషదంగా ఉపయోగపడుతుంది. దురద, కళ్ల సంబంధ వ్యాధులు, చర్మ సంబంధ వ్యాధులు తగ్గిస్తుంది.

ఉత్తరేణి

ఇది దంతాలు పరిశుభ్రతకు, పిప్పి పన్ను, చెవిపోటు నివారణకు ఉపయోగపడుతుంది. రక్తం కారడం, మొలలు, ఆనెలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం, మూత్ర పిండాలలో రాళ్లను తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

● విష్ణుక్రాంత పత్రం (విష్ణుకాంత)

జ్వరం, కఫం, పడిశం, దగ్గు, ఉబ్బసం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. అలాగే జ్ఞాపకశక్తిని పెంపొందించే గుణం వీటిలో ఉంటుంది.

● దామిడి పత్రం (దానిమ్మ)

విరేచనాలు, అతిసార, దగ్గు, కామెర్లు, మొలలు, ముక్కు నుంచి రక్తం కారడం, కండ్ల కలక, గొంతు నొప్పి, చర్మ వ్యాధులు నివారిస్తుంది.

● దేవదారుపత్రం (దేవదారు)

దేవదారు ఆకులు అజీర్తి, పొట్ట సంబంధ వ్యాధులు, చర్మ సంబంధ వ్యాధులు, కంటి సంబంధ వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

● మరువకపత్రం (మరువం)

ఇది జీర్ణశక్తి, ఆకలి పెంచేందుకు ఉపయోగపడుతుంది. జుట్టురాలడం, చర్మ వ్యాధులు తగ్గించేందుకు ఔషదంగా పనిచేస్తుంది. మంచి సువాసనలు వెదజల్లుతుంది.

● సింధువారపత్రం (వావిలి)

వావిలాకు ఆహారంలో వినియోగిస్తాం, జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, గాయాలు, చెవిపోటు, చర్మ వ్యాధులు, మూర్ఛ, ప్రసవం తర్వాత వచ్చే ఇబ్బందులను తొలగిస్తుంది.

● జాజిపత్రం (జాజిఆకు)

వాత నొప్పులు, జీర్ణాశయ వ్యాధులు, మలాశయం వ్యాధులు, నోటిపూత, దుర్వాసన, కామెర్లు, చర్మ వ్యాధులు నివారిస్తుంది.

● గండకీ పత్రం (దేవకాంచనం)

గండకీ ఆకులు మూర్ఛ వ్యాధి, కఫం, పొట్ట సంబంధ వ్యాధులు, నులిపురుగుల వ్యాధులకు ఉపయోగపడుతుంది.

● శమీ పత్రం (జమ్మిఆకు)

ఇది కఫం, మూల వ్యాధి, కుష్ఠువ్యాధి, అతిసారం, దంత వ్యాధులను నివారిస్తుంది.

● అశ్వత్థపత్రం (రావిఆకు)

మలబద్దకం, కామెర్లు, వాంతులు, మూత్ర వ్యాధులు, జ్వరాలు, నోటిపూత, చర్మ వ్యాధులను నివారిస్తుంది. జీర్ణశక్తి, జ్ఞాపక శక్తిని పెంచుతుంది.

● అర్జునపత్రం (తెల్లమద్ది)

ఇది చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, మలాశయ దోషాలు, గుండె జబ్బును నివారించే గుణం వీటిలో ఉంది.

● ఆర్క పత్రం (జిల్లేడు)

ఇది అన్నీ చోట్ల పెరిగే మొక్క. వీటి ఆకులు చర్మ వ్యాధులు, సెగ గడ్డలు, కీళ్ల నొప్పులు, చెవిపోటు, కోరంత దగ్గు, విరోచనాలు, దంత సంబంధ వ్యాధులు, తిమ్మిర్లు, బోదకాలు నివారణకు ఉపయోగపడుతుంది.

● దత్తూరపత్రం (ఉమ్మెత్త)

సెగ గడ్డలు, చర్మ వ్యాధులు, పేను కొరుకుడు, శరీర నొప్పులు, శ్వాస కోశ , రుతు వ్యాధులు నివారిస్తుంది. ఇవి విషతుల్యం కాబట్టి వైద్యుని సూచనతోనే వాడుకోవాలి.

● బదరీ పత్రం (రేగు)

రేగు ఆకులు జీర్ణకోశ వ్యాధులు, రక్త సంబంధ వ్యాధులు, చిన్న పిల్లల వ్యాధులు నివారిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుంది.



తాము తయారు చేసిన మట్టిప్రతిమలతో చిన్నారులు

మట్టి ప్రతిమలతో విద్యార్థుల ప్రదర్శన

అనంతసాగరం: వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించాలని కోరుతూ అనంతసాగరంలోని శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రదర్శించారు. వాటితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గోలి ప్రభాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

మట్టి గణపతినే పూజిద్దాం! రంగు విగ్రహాలను దూరం పెడదాం!



'జన్మభూమి'లో విద్యార్థుల వివరాలు

● ప్రిన్సిపాళ్లకు ఆర్‌ఐవో బాబూ జాకబ్ ఆదేశం

నెల్లూరు (క్యాంపస్) : జన్మభూమి పోర్టల్‌లో విద్యార్థుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఆర్‌ఐవో బాబూజాకబ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. నెల్లూరులోని డీకేడబ్ల్యూ కళాశాలలో బుధవారం జూనియర్ కళాశాలల ఆయన వారితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపకార వేతనాలకు అర్హత ఉన్న విద్యార్థులందరి వివరాలు జన్మభూమి పోర్టల్‌లో నమోదుకు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ఉపకార వేతనాలకు అర్హులు కాని విద్యార్థుల వివరాలు కూడా గ్రూపుల వారీగా వారి సంఖ్యను బట్టి అదే పోర్టల్‌లో మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా సులభంగా పొందుపరుచుకోవచ్చన్నారు. ప్రతి ప్రిన్సిపాల్ విధిగా వారి ఆధార్ నెంబరు ఇచ్చి అనుసంధానమైన మొబైల్ నెంబర్‌తో ఎప్పటికప్పుడు హాజరు వివరాలను నమోదు చేయాలన్నారు. విద్యార్థులతో సైన్స్ ప్రాక్టికల్స్‌ను పూర్తి స్థాయిలో చేయించాలన్నారు. దీనిపై ప్రత్యేక బృందాలు తనిఖీ చేస్తాయని, ప్రాక్టికల్స్ నిర్వహించని కళాశాలలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవీఈవో బీమా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌ఐవో బాబూజాకబ్

ఇసుక ట్రాక్టర్లకు 'జీపీఎస్' తప్పనిసరి : కలెక్టర్

నెల్లూరు(కలెక్టరేట్): జిల్లాలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లన్నిటికీ జీపీఎస్ పరికరం అమర్చుకోవాలని కలెక్టర్ ముత్యా లరాజు ఓ ప్రకటనలో కోరారు. ఆ ట్రాక్టర్ల యాజమానులు తప్పని సరిగా సెప్టెంబరు 4వ తేదీలోగా పరికరాలు అమర్చు కోవాలని తెలిపారు.

అమరావతి కళాశాల గుర్తింపు ఉపసంహరణ

నెల్లూరు (క్యాంపస్) : వెంకటగిరిలోని అమరావతి జూనియర్ కళాశాల (08198) గుర్తింపును ఉపసంహరించుకున్నామని ఆర్‌ఐవో బాబుజాకబ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు గుర్తింపు రద్దు చేశామని తెలిపారు. తక్షణమే ఆ కళాశాలను మూసివేసి విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల సర్టిఫికెట్లు అందచేయాలని సూచించారు.

వీఎస్‌యూలో రెండో పీజీకి అవకాశం

నెల్లూరు (క్యాంపస్) : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఒక పీజీ పూర్తిచేసిన వారు మరో పీజీ చేసేందుకు న్యాయస్థానం అవకాశం కల్పించిందని వర్సిటీ విద్యార్థులు గంగిరెడ్డి, రమణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీఎస్‌యూలో ఒక పీజీ చేసిన వారు రెండో పీజీ చేయడానికి వీలులేదంటూ పీజీ సెట్ అడ్మిషన్ల నియమావళిలో పొందుపరిచారని, దీనిపై తాము హైకోర్టును ఆశ్రయించగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. రెండోసారి పీజీ చేయాలనుకునే వారికి ప్రస్తుతం వర్సిటీలో మిగిలి ఉన్న సీట్లలో తక్షణం అడ్మిషన్ ఇవ్వాలని కోర్టు ఆదేశిందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

27 నుంచి జనసేన సేవలు

నెల్లూరు (బారకాసు) : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈనెల 27 నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జనసేన సేవాదళ్ కోఆర్డినేటర్ పీ టోనీబాబు తెలిపారు. బుధవారం నెల్లూరులోని రెడ్‌క్రాస్ రక్తనిధిలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 27న లిటిల్ హార్ట్స్ అనాథ పిల్లల స్కూల్‌లో కలర్ కాంపిటీషన్ నిర్వహిస్తామనీ, 28న రోగులకు దుప్పట్లు, 29న మొక్కల పంపిణీ చేస్తామనీ, 30న ఉదయగిరి నియోజకవర్గంలో వైద్య శిబిరం జరుపుతామనీ తెలిపారు. 31న పదో తరగతి విద్యార్థులకు అబ్దుల్ కలాం గురించి వ్యాసరచన పోటీలు, ఒకటిన సర్వమత ప్రార్థనలు, పాదయాత్ర చేస్తా మన్నారు. 2న రక్తదాన శిబిరం జరుగుతుందని చెప్పారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. సమావేశంలో సభ్యులు రమేష్, నవీన్, హుస్సేన్, వెంకటేష్, రాజా, భాను, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బోరుబావుల పూడ్చివేతకు ప్రత్యేక చర్యలు

కావలిరూరల్: రూరల్ మండలంలోని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న బోరుబావుల పూడ్చివేతకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ కృష్ణారావు బుధవారం తెలిపారు. రైతులు, డిపార్టుమెంట్ అధికారులు బోర్లు వేసి నీటి లభ్యత లేక పూడ్చకుండా ఉంచిన 455 బోరు బావులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీటన్నిటినీ బోర్లు వేయించిన వారు వారం రోజుల్లో పూడ్చాలని లేని పక్షంలో వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ. 2500 జరిమానా విధిస్తామన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ ఏఈ, వీఆర్వో, కార్యదర్శి, సర్పంచ్‌లు ఒక టీంగా ఏర్పడి నిరుపయోగంగా ఉన్న బోర్లు బావులను పూడ్పించనున్నట్లు వివరించారు.

దేశభక్తికి నిలువుటద్దం ఆంధ్రకేసరి

కావలి: దేశభక్తికి నిలువటద్దం టంగుటూరి ప్రకాశం పంతులని కావలి ఆర్డీవో భక్తవత్సలరెడ్డి కొనాయాడారు. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రకాశం పంతులు సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోతో పాటు పరిపాలన అధికారి జనార్ధన్‌రావు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

● విద్యావనరుల కేంద్రంలో

కావలి మండల విద్యావనరుల కేంద్రంలో ప్రకాశం పంతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో కె. శ్రీధర్ మాటాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితాన్ని అనుభవించి ఆస్తులను త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● సీర్స్ ఆధ్వర్యంలో

సీర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షతన ప్రకాశం పంతులు జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇంజనీర్ ఎంవీ చలపతి రావు, సీర్స్ సంస్థ బాధ్యులు గంగయ్య, వేణుగోపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా విద్యార్థులకు వకృత్వ, చిత్రకళ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

టంగుటూరికి ఘన నివాళులు

కావలిరూరల్: కావలిలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ జ్యోతి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ తెలుగు వారిలో స్వాతంత్ర్యకాంక్ష కలిగిన నేతల్లో టంగుటూరి అగ్రభాగాన నిలిచారన్నారు. ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ సుబ్బారావు, ఈవోపీఆర్‌డీ ఆదినారాయణ, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, రికార్డు అసిస్టెంట్ బీవి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంకుతాతయ్య కుటుంబానికి బీద పరామర్శ

కావలిరూరల్: కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాళెం సాగునీటి సంఘ అధ్యక్షుడు పంకు తాతయ్య కుటుంబ సభ్యులను రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు బుధవారం పరామర్శించారు. ఈ నెల 13న పంకు తాతయ్య తండ్రి సింగయ్య గుండెపోటుతో మృతి చెందడడం ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆయన పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణారావు, మాల్యాద్రితో పాటు టీడీపీ నేతలు ఉన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కమిషనర్, అధికారులు

కావలిటౌన్: మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పట్టణానికి సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కావలి పట్టణ షాదీ మంజిల్‌లో ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. అధికారులు, బ్యాంకర్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొని ఆన్‌లైన్ దరఖాస్తులను, ఆధార్, రేషన్ కార్డులను పరిశీలించారు. కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మైనార్టీ రుణాలు 89 గాను 667 మంది 167 మంది హాజరయ్యారని తెలిపారు. , ఎస్సీ రుణాలు 321గాను 720 మంది దరఖాస్తు చేసుకోగా 610 మంది హాజరయ్యారన్నారు. ఎస్టీ రుణాలు 30 గాను 267 మంది దరఖాస్తు చేసుకోగా 38 మంది హాజరయ్యారన్నారు. బీసీ రుణాలు 85 గాను 530 మంది దరఖాస్తు చేసుకోగా 147 మంది హాజరయ్యారని వెల్లడించారు. కాపు రుణాల 190గాను 614 మంది దరఖాస్తు చేసుకోగా 183 మంది హాజరయ్యారని తెలియజేశారు.

దేశభద్రత భవిత యువతతోనే

కావలిటౌన్: భారతదేశ భద్రత, భవిత యువత పై ఆధారపడి ఉందని భారతీయ జనతాయువమోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు రమేష్‌నాయుడు తెలిపారు. బుధవారం ఐదులాందర్ల సెంటర్‌లోని ఉత్తరం పేట రామాలయ మండపంలో బీజేవైఎం జిల్లా నాయకులు ప్రసన్నకుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో అగ్ర స్థానంలో దూసుకుపోతుందన్న విషయం పొరుగుదేశాలు గుర్తించాయన్నారు. ట్రిపుల్ తలాక్ చెల్లదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ అయిన భరత్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో అమిత్‌షా పర్యటన ఉంటుందని బీజేవైఎం కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కీచక వీఆర్వో మాకొద్దు

విడవలూరు: కీచక వీఆర్వో మాకొద్దంటూ ఓ మహిళా వీఆర్ఏ కుటుంబ సభ్యులతో కలిసి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన విషయం అలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. చౌకిచర్ల వీఆర్వోగా దాసు ఏడాది క్రితం పార్లపల్లిలో విధులు నిర్వహించేవాడు. ఆ సమయంలో తోటి మహిళా సిబ్బందిపై లైగింక వేధింపులకు పాల్పడ్డాడు. అధికారులు వీఆర్వోని బుచ్చి మండలానికి డిప్యు టేషన్‌పై బదిలీ చేశారు. దీంతో వివాదం సర్దుమణిగింది. కొద్దినెలల తరువాత అధికార పార్టీ నాయకుడి అండదండలతో చౌకిచర్లకు వీఆర్వోగా నియమితుడయ్యాడు. తిరిగి అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో చౌకిచర్ల నుంచి పార్లపల్లికి బదిలీ అయ్యేం దుకు రంగం సిద్ధం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పార్లపల్లి వీఆర్ఏలు ఇటువంటి స్త్రీలోలుడు మాకొద్దంటూ కుటుంబ సభ్యులతో కలసి తహసీల్దారు బాలమురళీకి ఫిర్యాదు చేశారు. తహసీ ల్దారు వీఆర్వోని మందలించి చౌకిచర్ల లోనే పని చేయాలని ఆదేశించినట్లు తెలిసింది.

అవాస్తవం

పార్లపల్లికి పోవటానికి ఆసక్తి లేదు. తన పై వస్తున్న ఆరోప ణలన్నీ అవాస్తవాలు.
- దాసు, చౌకిచర్ల వీఆర్వో

చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

కావలి(క్రైం): వినాయక చవితి సంర్భంగా కావలి పోలీసు డివిజన్‌పరిధిలో ఉత్సవాలు నిర్వహించే కమిటీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కావలి డీఎస్పీ ఎస్.రాఘవరావు కోరారు. ఉత్సవాల సందర్భంగా మైక్‌ను ఏర్పాటు చేసుకొనేందుకు విధిగా చలానా చెల్లించి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి అన్నారు. విద్యుత్ దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి విద్యుత్ సరఫరా కోసం విద్యుత్‌శాఖ అనుమతులు పొంది ఉండాలన్నారు. పోలీస్, అగ్నిమాపకశాఖ అధికారుల అనుమతులతోనే ఉత్సవాలలో భాగంగా బాణసంచా కాల్చాలని తెలియజేశారు. ఎలాంటి అశ్లీల నృత్యాలు, మతసామరస్యాలకు, శాంతి భద్ర తలకు ఇబ్బందికలిగించే కార్యక్రమాలు నిర్వహించ రాదని స్పష్టం చేశారు.



డీఎస్పీ రాఘవరావు

ఇళ్ల నిర్మాణ శంకుస్థాపనకు మంత్రి లోకేష్



ఇళ్ల నిర్మాణ వివరాలను తెలుసుకుంటున్న రాజధాని నిర్మాణకమటీ సభ్యులు బీద మస్తాన్‌రావు

కావలి: కావలి పట్టణ మద్దూరుపాడులో పట్టణ గృహ నిర్మాణ పథకంలో భాగంగా అందరికీ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి పంచాయతీ రాజ్‌శాఖా మం త్రి నారా లోకేష్‌ను ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించారని రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు తెలిపారు. మద్దూరుపాడులో పట్టణ గృహ నిర్మాణ పథకానికి కేటాయించిన స్థలాన్ని కావలి ఆర్డీవో భక్తవత్సలరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు, హౌసింగ్ డీఈ, టిడ్కో సంస్థ ప్రతినిధులు నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ బాధ్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పి. అలేఖ్య, ఆ వార్డు కౌన్సిలర్ పులి రజని, టీడీపీ పట్టణ అధ్యక్షులు అమరా వేదగిరి తదితరులతో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరిగిన సీఆర్‌డీఏ సమావేశంలో హౌసింగ్ ప్రగతిపై ముఖ్యమంత్రితో చర్చించి స్థలానికి త్వరగా పరిహారం చెల్లించాలని కోరామన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి లోకేష్‌ను ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించి తగిన ఏర్పాట్లు చేసుకోమన్నారని వివరించారు. అనంతరం ఒకటోవార్డులో నిర్మాణంలో ఉన్న పక్కా గృహల అమలు తీరును పరిశీలించారు.

తపాలా ఉద్యోగుల సమ్మె



కావలి ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న సిబ్బంది

కావలిటౌన్: సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఒక్కరోజు సమ్మెలో భాగంగా బుధవారం కావలి పట్టణ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఉద్యోగ సంఘాల నాయకులు సీహెచ్ రామారావు మాట్లా డుతూ జీడీఎస్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి సమర్పించి 10 నెలలైనా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఆ కమిటీలోని సానుకూల అంశాలను వెంటనే అమలు పరచాలని ఆరు నెలలుగా అనేక ఆందోళనలు చేపట్టినా ప్రయోజనం లేకపోయిందన్నారు. అన్ని క్యాడర్‌లలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి టి. మాల్యాద్రి సమ్మెకు సంఘీభావం తెలిపారు. నాయకులు జాన్, పీ-4 సంయుక్త జి జీవన్‌కుమార్, కాలేషా, తిరుపతి రావు పాల్గొన్నారు,

ఇంటింటికీ టీడీపీని విజయవంతం చేయాలి



ఎరిక్సన్ బాబును సన్మానిస్తున్న బీఎంఆర్

కావలి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం సెప్టెంబర్ 3వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని దానిని విజయవంతం చేయాలని కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు కోరారు. కావలి నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం రాత్రి కావలి ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బీద మస్తాన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అమృత్ పకథంలో భాగంగా 3,510 ఇళ్లు మంజూరయ్యాయని త్వరలో వాటి పనులు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్రస్థాయి లిడ్‌క్యాప్ చైర్మన్ ఎరిక్సన్‌బాబును సన్మానించారు. ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, సమన్వయ కమిటీ సభ్యులు అలేఖ్య, రంగారావు, కేతిరెడ్డి రామకోటారెడ్డి, సుబ్రహ్మణ్యం, యానాధిశెట్టి, వేదగిరి, జ్యోతి బాబురావు, సుధీర్‌నాయుడు పాల్గొన్నారు.

దరఖాస్తుదారుల పడిగాపులు

కలిగిరి: మండలంలో కార్పొరేషను రాయితీ రుణాలకోసం 230 యూనిట్లకు 1255మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కేవలం ఒక్కరోజు మాత్రమే అందరికీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపేసరికి బుధవారం ఉదయం 8గంటల నుంచే వందలాదిమంది కుటుంబసభ్యులతో కలిసి ఎంపీడీవో కార్యాల యానికి చేరుకున్నారు. ముఖ్యంగా ఇంట ర్వ్యూలకు వచ్చిన మహిళలు ఇబ్బందులు చెప్పనలివి కాలేదు. కొంతమంది చంటిబిడ్డలతో వచ్చి సాయంత్రం వరకు పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఉదయం 11 గంటల తరువాత ప్రారంభమైన ఇంటర్వ్యూలు రాత్రి పొద్దుపోయేవరకు కొనసాగాయి. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులు స్థానిక ప్రజాప్రతినిధులపై, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వర్షం మిగిల్చిన నష్టం



కొండాపురం: వర్షాలకు పార్లపల్లి గ్రామానికి చెందిన వెంగళరెడ్డి 8 ఎకరాల్లో వేరుశనగ దెబ్బతింది. రెండురోజులపాటు నీళ్లలోనే ఉం డటంతో కాయలు మొలకెత్తుతున్నాయి. ఆదుకోవాలని కోరుతున్నాడు.

నేడు వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

కావలిరూరల్: కావలి పట్టణ పరిధిలోని బుడమగుంట క్రాస్‌రోడ్డు సమీపంలో కొలువై ఉన్న వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మట్టి విగ్రహాలనే వినియోగించాలి

కావలి: వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే వినియోగించాలని జేవీవీ నాయకులు షేక్ ఖాదర్‌బాష, ఆకుల రమణయ్య, జానకీ రాములు కోరారు. పట్టణ చైతన్య డిగ్రీ కళాశాలలో జేవీవీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు.

దగదర్తి రోడ్డు చూడతరమా..!

- కాంట్రాక్టరు నిర్లక్ష్యమే కారణం
- అవస్థల్లో వాహనచోదకులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



చినతోపు సెంటర్‌లో రోడ్డుపై చేరిన వర్షపునీరు

దగదర్తి: ఊరుగొప్ప..పేరు దిబ్బ అన్న సామెతకు దగదర్తి గ్రామం అతికినట్లు సరిపోతుంది. పేరుకు మండల కేంద్రమైనా గ్రామంలోని ప్రధాన రోడ్డును చూస్తే కుగ్రామాలలోని రోడ్ల కంటే అధ్వానంగా ఉంది. గ్రామంమీదుగా వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది.

● రూ. 6.5 కోట్ల నిధులు

దగదర్తి గ్రామంలో పాతూరు పోలేరమ్మ దేవస్థానం నుంచి కొత్తూరు ట్రాన్స్‌కో కార్యాలయం వరకు సివెంట్ రోడ్డు, ట్రాన్స్‌కో కార్యాలయం నుంచి సున్నపుబట్టి జాతీయ రహ దారి వరకు రెండు లేన్ల బీటీ రోడ్డుకు 2015లో రూ. 6.5 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టరు 80 శాతం మేర బీటీ రోడ్డు పనులు, 20 శాతం సీసీ రోడ్డు పనులు చేపట్టి మిగిలిన పనులు గాలికి వదిలేశారు. డబుల్‌రోడ్డు నిర్మాణం కోసం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం పలు గ్రామస్థులు స్వచ్ఛందంగా స్థలాలు వదులుకున్నారు. కొందరు మాత్రమే వేసిన కోర్టు కేసులు బూచీగా చూపించి మొత్తం రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టరు ఆపివేశాడు. దీంతో రోడ్డు నిర్మాణం అటకెక్కింది.

● అధ్వానంగా రోడ్డు

దగదర్తి గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్డు పెద్దపెద్ద గుంటలను తలపిస్తోంది. పలు చోట్ల కంకర తేలిపోయింది. వాహనదారులు పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.

● నరకం చూస్తున్న ప్రజలు

రోడ్డు పూర్తిగా దెబ్బతిన గుంటలమయం కావడంతో వర్షపునీరు అంతా గుంటల్లోకి చేరింది. రోడ్లు పొలాలను తలపిస్తున్నాయి. రోడ్డు పొడవునా బురద పేరుకుపోయింది. గుంట ఎక్కడుందో తెలియక వాహన దారులు వాటిల్లో పడిపోతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు అవస్థలు పడుతున్నారు. ఇక వాహనాల రాకపోకల ద్వారా బురద పాదచారులపై పడుతోంది. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అనారోగ్యాల మయం

దెబ్బతిన ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ఏర్పడిన పెద్దపెద్ద గుంటల్లో చేరిన వర్షపునీరు రోజుల తరబడి నిల్వ ఉంటుంది. ఈ వర్షపునీరు రోజుల తరబడి నిల్వ ఉండడం వల్ల బురదమయం అయి భరించలేని దుర్గంధం వస్తుంది. ఈ మురికి నీటి గుంటలపై దోమలు ఆవాసాలు ఏర్పర్చుకుని రోగాలను వ్యాపింపచేస్తున్నాయి. ఏ చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డుకు ఇరువైపులఉన్న గృహవాసులు ముక్కు మూసుకుని, లేక ముక్కులకు గుడ్డ కట్టుకుని కాలాన్ని వెల్లదీస్తున్నారు. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారు.



కొత్తూరు రామాలయం వద్ద కొలనులా మారిన రోడ్డు

వాహనాలు రావాలంటేనే భయమేస్తోంది



ఈ రోడ్ల మీదకు వాహనాలతో రావాలంటేనే భయమేస్తుంది. ఈ గుంటల్లో ప్రయాణిస్తే వాహనం త్వరగా పాడై పో తుంది. త్వరగా రోడ్డు నిర్మా ణం పూర్తిచేయించాలి.

- పచ్చిపాల ప్రసాద్, ఉపసర్పంచ్ దగదర్తి

పాదాచారుల పరిస్థితి దారుణం



పాదాచారుల ప్రయాణం నరకంగా ఉంది. రోడ్డు పొడవునా గుంటలు, రోడ్డు పక్కన మోకాటి లోతు గుంటల్లో బురదతో ఇబ్బందిగా ఉంది.

- యాకసిరి రమ, వార్డు సభ్యులు, దగదర్తి

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు



రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. రోడ్ల నిర్మాణం చేపట్టాలి.

- తిరివీధి మీరమ్మ, ఎంపీటీసీ దగదర్తి బిట్-2

ముగిసిన రాయితీ రుణాల ఇంటర్వ్యూలు

కలిగిరి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన ఇంటర్వ్యూలు ముగిశాయి. ఎంపీపీ మద్దసాని ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్వ్యూలు జరిగాయి. ఎంపీపీ మాట్లాడుతూ ఎస్సీలకు సంబంధించి 64 రుణాలకు 435మంది, ఎస్టీ 50రుణాలకు 340 మంది, బీసీ 50రుణాలకు 340 మంది, కాపు 95 రుణాలకు 331 మంది, ముస్లిం మైనార్టీ 10 రుణాలకు 48మంది దర ఖాస్తు చేసు కున్నారని వివరించారు. ఎంపీడీవో నర్మద, సిబ్బ ంది శ్రీనివాస దీక్షితులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌లు పంపిణీ

కొండాపురం: మండలంలోని దివ్యాంగులకు గురువారం రాయితీ బస్‌పాస్‌లు పంపిణీ చేస్తామని కావలి డివిజన్ దివ్యాంగుల సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టీ.సీ మాల్యాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటలవరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు. పాస్‌లు కావల్సిన వారు ఆధార్‌కార్డు, పాస్‌పోర్టుసైజ్ ఫొటో, అంగవైకల్య ధ్రువీకరణ పత్రం తమవెంట తీసుకు రావాలని ఆయన కోరారు.

కిక్కిరిసిన ఎంపీడీవో కార్యాలయం

అల్లూరు : ఎస్సీ, ఎస్టీ రుణాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో కనకదుర్గాభవాని ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సిండికేట్‌బ్యాంక్, ఎస్‌బీఐ, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, ఇస్కపల్లి సిండికేట్ బ్యాంకు సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహించారు.

దగదర్తిలో..

దగదర్తి: దగదర్తి మండలంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాయితీ రుణాల ఎంపిక కమిటీతో పాటు అధికారులు, బ్యాంకర్లు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ ఎంపీడీవో పరంధామయ్య పాల్గొన్నారు.

రాయితీ రుణాల లబ్ధిదారుల ఎంపిక

కొండాపురం: రాయితీ రుణాల మంజూరు కోసం అధికారులు, జన్మభూమి కమిటీల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, ఎంపీడీవో నాగరాజకుమారి మాట్లాడుతూ బీసీ, కాపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రాయితీ రుణాలు మండలానికి 207 మంజూరయ్యాయని వివరించారు. మొత్తం ఆన్‌లైన్లో 1061 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ప్రతి ఒక్క యూనిట్‌కు ఇద్దరు చొప్పున జాబితాను రూపొందించి ఆయా బ్యాంకులకు అందజేయనున్నట్లు తెలిపారు.



లబ్ధిదారుల పత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

పీవీఆర్‌కే ప్రసాద్ చిరస్మరణీయులు



పీవీఆర్‌కే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

కలిగిరి: హిందూధర్మ పరిరక్షణ సంస్థ డైరెక్టర్‌గా పనిచేసిన పీవీఆర్‌కే ప్రసాద్ చిరస్మరణీయులని కలిగిరి మండల సమరసత సేవా ఫౌండేషన్, హిందూధర్మప్రచారక్ కర్రా భాస్కర్ కొనియాడారు. బుధవారం దివంగత పీవీఆర్‌కే ప్రసాద్ చిత్రపటానికి ఫౌండేషన్ సభ్యులతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంగం మండల హిందూధర్మ ప్రచారక్ పీ రాజశేఖరరెడ్డి, ఎన్‌జీఓవో పీ హజరత్తయ్య, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పేట మాజీ ఎమ్మెల్యే

పిట్ల కన్నుమూత

- ఎస్సీ నియోజకవర్గంలో తొలి ఎమ్మెల్యే
- 18 ఏళ్లు శాసనసభ్యుడిగా ఉన్నా నిరాడంబర జీవితం ● పింఛన్‌తోనే జీవనం
- మన్నారుపోలూరులో నేడు అంత్యక్రియలు

సూళ్లూరుపేట : ఒకటి, రెండు కాదు... ఏకంగా 18ఏళ్ల ఎమ్మెల్యేగా పనిచేసినా ఆ స్థులు సంపాదించుకోని నిస్వార్థపరుడాయన. మూడుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ కొట్టినా సొంత కారు కూడా సమకూర్చుకోని నిరాడంబరజీవి. పైగా మాజీ అయిన తదుపరి ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌తోనే శేష జీవితాన్ని గడిపాడు. అలాంటి నిస్వార్థనేత పిట్ల వెంకటసు బ్బయ్య బుధవారం సాయంత్రం అనారోగ్యంతో కన్నుమూశారు. సూళ్లూరుపేటకు 1967 నుంచి 1987 వరకు ఎమ్మెల్యేగా పనిచేసి మంచి వ్యక్తిగా పేరుగడించారు.

● బద్దెపూడి పేరారెడ్డి శిష్యుడిగా..

స్వాతంత్ర్యనంతరం సూళ్లూరుపేట, గూడూరు ఉమ్మడి నియోజకవర్గాలుగా కొనసాగేవి అనంతరం 1962లో సూళ్లూరుపేట ప్రత్యేక నియోజకవర్గంగా (జనరల్) ఏర్పడింది. ఆ కాలంలో సూళ్లూరుపేటను రాజకీయాల్లో శాసించే బద్దెపూడి పేరారెడ్డి పసుపులేటి సిద్దయ్య నాయుడుపై పోటీచేసి స్వల్పఓట్లతో ఓటమి పాలయ్యారు. అయితే 1967లో సూళ్లూరుపేటను ఎస్సీ నియోజకవర్గంగా ప్రభుత్వం మార్పుచేసింది. దాంతో పేరారెడ్డి మన్నారుపోలూరుకు చెందిన పిట్ల వెంకటసుబ్బయ్యకు కాంగ్రెస్ టిక్కెట్ ఇప్పించేందుకు ప్రయత్నించారు. కానీ అధిష్ఠానం మేర్లపాటి మునస్వామికి టిక్కెట్ ఇవ్వడంతో ఆగ్రహించిన పేరారెడ్డి పిట్ల వెంకటసుబ్బయ్యను స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దించి గెలిపించారు. వెంటనే అధిష్ఠానం వద్దకు పిట్ల వెంకటసుబ్బయ్యను తీసుకెళ్లి నా అభ్యర్థి గెలిపించుకు వచ్చానంటూ కాంగ్రెస్‌పార్టీలో చేర్పించాడు. అలా సూళ్లూరుపేట ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడిన తదుపరి తొలి ఎమ్మెల్యేగా పిట్ల వెంకటసుబ్బయ్య ఎన్నికయ్యారు. అనంతరం 1972లో కాంగ్రెస్ టిక్కెట్‌పై కటారి మునస్వామిపై పోటీచేసి విజయం సాధించారు. 1978లో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా జనతాపార్టీ అభ్యర్థి దొడ్డి వీరాస్వామిపై పోటీచేసి గెలుపొందారు. అలా మూడుమార్లు శాసనసభ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించిన పిట్ల వెంకటసు బ్బయ్యకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని తలంచింది. కానీ చదువులేని తనకు మంత్రి పదవి వద్దని ఆయన సవినయంగా నిరాకరించారు.



సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యుడు పిట్ల వెంకటసుబ్బయ్య (ఫైల్)

● చెంగాళమ్మ తిరునాళ్ల నిర్వహణ

ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో సూళ్లూరుపేట చెంగాళమ్మ తిరునాళ్లను నిర్వహించి తన భక్తిని చాటుకున్నారు. అనంతరం 1983లో ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ స్థాపించడంతో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కొత్త వ్యక్తికి బరిలోకి దించాలని తలిస్తింది. మైలారి లక్ష్మీదేవమ్మకు కాంగ్రెస్ టిక్కెట్ దక్కడంతో పిట్ల వెంకటసుబ్బయ్య మౌనం వహించారు. టీడీపీ అభ్యర్థి నల్లి ప్రకాశం చేతిలో లక్ష్మీదేవమ్మ ఓటమి పాలయ్యారు. తదుపరి 1985లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నాగయ్య అనే వ్యక్తికి టిక్కెట్ ఇవ్వడంతో స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నేతలు వ్యతిరేకించారు. బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి పిట్ల వెంకట సుబ్బయ్యతో కలసి కాంగ్రెస్ అభ్యర్థిని నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు. దాంతో పిట్ల వెంకటసుబ్బయ్య కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి టీడీపీ అభ్యర్థి మదనంబేటి మణెయ్య చేతిలో పరా జయం పొందారు. అప్పటి నుంచి ఆయన రాజకీయాలకు దూరమయ్యారు. మన్నారుపోలూరులో కేవలం ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌తో నిరాడంబరంగా జీవించారు. మూడు మాసాల క్రితం అనారోగ్యంపాలై బుధవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు పిట్ల సుబ్రహ్మణ్యం గతంలో ఐదేళ్లపాటు పేట మండల అధ్యక్షుడిగా పనిచేశాడు.

● నేడు అంత్యక్రియలు

పిట్ల వెంకటసుబ్బయ్యకు బుధవారం మన్నారుపోలూరు గ్రామ పొలాల్లో అంత్యక్రియలు జరగనున్నాయి.

రైల్లో నుంచి జారిపడి యువకుడి మృతి

నెల్లూరు (క్రైం): రైలులో నుంచి జారిపడి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. బుధవారం వెలుగు చూసింది. రైల్వే పోలీసుల వివరాల మేరకు కరెంటాఫీస్ సెంటర్ సమీప రైలుపట్టాల వద్ద మంగళవారం రాత్రి గుర్తుతెలియని 30 ఏళ్ల యువకుడు రైలులో నుంచి కిందపడ్డాడు. స్థానికులు గుర్తించి బాధితుడిని 108 ద్వారా చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బుధవారం మృతి చెందాడు. రైల్వే హెచ్‌సీ వరలక్ష్మి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కాఫీ రంగు నైట్ ప్యాంట్, నలుపు, పచ్చగీర లుండే ఫుల్‌హ్యాండ్స్ చొక్కా ధరించి ఉన్నాడు. ఇతర వివరాలేమీ లభ్యం కాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం

తడ : తడ కండ్రిగ పంచాయతీ పరిధిలోని నిప్పో కాలనీలో ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. బుధవారం సాయంత్రం సుమారు 8 మందిపై ఈ పిచ్చికుక్క దాడి చేసి గాయపరచింది. దీంతో స్థానికులు ఆ కుక్కపై దాడి చేసి చంపేశారు. క్షతగాత్రులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.

భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు

నెల్లూరు (లీగల్) : కట్టుకున్న భార్యను హత్య చేసిన కేసులో నేరం రుజువు కావడంతో గాడిమేరి రాఘవయ్య అనే నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ మూడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి గొల్లా శ్రీదేవి బుధవారం తీర్పు చెప్పారు. విడవలూరు మండలం రామతీర్థం పాతూరు గ్రామానికి చెందిన గాడిమేరి రాఘవయ్య, విజయమ్మ దంపతులు. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రాఘవయ్య తన భార్యపై అనుమానం పెంచుకున్నాడు. అది తీవ్రం కావడంతో ఎలాగైనా ఆమెను అంతమొందించాలని పథకం పన్నాడు. అందులో భాగంగా 2013 ఆగస్టు 16వ తేదీన విజయమ్మను గొడ్డలితో మెడపై నరికాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమెను నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రికి అక్కడి నుంచి చెన్నైకు తరలిస్తుండగా మృతి చెందింది. విజయమ్మ తండ్రి నాటూరు చినగోవిందు ఫిర్యాదు మేరకు విడవలూరు పోలీసులు రాఘవయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ ఈదూరు భాస్కరయ్య వాదించారు.

రూ.4 లక్షల మద్యం పట్టివేత

గూడూరు(టౌన్): పట్టణంలోని ముత్యాలపేటలోని ఓ మద్యం దుకాణంలో ఎక్సైజ్ డ్యూటీ సుంకం చెల్లించకుండా అక్రమంగా అమ్మకాలు జరుపుతున్నారన్న సమాచారంతో బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడి చేసి రూ.4లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఎస్ కుమారీశ్వరన్ మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనర్ చెన్నకేశవరావు ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ బాబుశ్రీధర్‌తో కలసి మద్యం దుకాణంపై దాడులు నిర్వహించగా గత అబ్కారీ సంవత్సరానికి సంబంధించిన 90 కేసుల మద్యాన్ని గుర్తించామన్నారు. వీటిలో 15 కేసులు ప్రీమియం బ్రాండు కాగా, మిగిలిన 75 చీప్ లిక్కర్ మద్యం ఉందన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని కార్యాలయానికి తరలించి నిర్వాహకులపై కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు ప్రసాద్ రెడ్డి, జలీల్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ మద్యం స్వాధీనం చేసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు

ఇక నుంచి వారానికే పర్మిట్

● డీటీసీ శివరామప్రసాద్ వెల్లడి

తడ : ఆల్ ఇండియా పర్మిట్‌తో తిరిగే బస్సులకు ఇక నుంచి వారం రోజుల పర్మిట్‌లు మాత్రమే మంజూరు చేస్తామని జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్ శివరామ ప్రసాద్ వెల్లడించారు. భీములవారిపాళెం చెక్‌పోస్టు రవాణాశాఖ కార్యాలయంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గతంలో ఆల్‌ఇండియా పర్మిట్ బస్సులకు క్వార్టర్లీ ట్యాక్స్ (3 నెలలపన్ను)ను విధించేవారమని చెప్పారు. ప్రభుత్వం తాజాగా ఈ విధానాన్ని రద్దు చేసి వీక్లీట్యాక్స్ (వారం రోజుల పన్ను) వసూలుకు ఆదేశాలు జారీచేసిందన్నారు. ఈ ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన బస్సులు మనరాష్ట్రంలో తిరగాలంటే ఒకసీటుకు 350 రూపాయల చొప్పున పన్ను చెల్లించాల్సి ఉందన్నారు. ఇలా పర్మిట్ పొందిన తరువాత బస్సు తిరుగుతుందని వారం రోజుల్లో ఒక్కట్రిప్పుమాత్రమే తిరగాలని ఆయన తెలిపారు. ఒకవేళ పర్మిట్ పొందిన తరవాత ఒక రోజులోనూ లేక రెండు రోజుల్లోనూ ఒక ట్రిప్పు తిరిగి వచ్చిన తరువాత ఈ పర్మిట్ పనికిరాదని మరలా పర్మిట్ తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. పర్మిట్ తీసుకోకుండా తిరిగితే మూడింతల పన్ను, జరిమాన వసూలు చేస్తామని ఆయన చెప్పారు.

40శాతం తగ్గిన ప్రమాదాలు

రోడ్డు భద్రతా బృందాలను ఏర్పాటు చేసిన తరువాత 40 శాతం వరకు ప్రమాదాలు తగ్గాయని రవాణాశాఖ ఉప కమిషనర్ శివరామ ప్రసాద్ తెలిపారు. గతంలో రోజుకు 200 వరకు లైసెన్స్‌లు మంజూరు చేసేవారమని ప్రస్తుతం ఆ సంఖ్య 800కు చేరుకుందన్నారు. అలాగే రిజిస్ట్రేషన్లు సైతం భారీగా పెరిగాయని ఈ రహదారి భద్రతా బృందాలను ఇలాగే తనిఖీలకు ఉంచుతామని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా తెలుగు, ఆంగ్లం, తమిళ భాషల్లో రూపొందించిన ఆల్ ఇండియా పర్మిట్ నూతన విధాన ఫ్లెక్సీలను డీటీసీ ఆవిష్కరించారు. డీటీసీ వెంట ఏఎంవీఐలు అనిల్‌కుమార్, రంగారావు ఉన్నారు.



ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న డీటీసీ

లారీ బోల్తా : క్లీనర్ మృతి

●డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

దుత్తలూరు: మొక్కజొన్న లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడడంతో క్లీనర్ మృతి చెందగా, డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు శ్రీకాకుళం జిల్లా నుంచి మొక్కజొన్న లోడుతో చిత్తూరు జిల్లా పుంగనూరుకు వెళుతున్న లారీ బుధవారం తెల్లవారుజామున మండలంలోని ఏపిపాళెం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే యత్నంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో క్లీనర్ వెంకటచలపతి (42) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను 108లో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని స్వగ్రామం చిత్తూరు జిల్లా గుర్రంకొండ గ్రామమని పోలీసులు తెలిపారు.



వెంకట చలపతి మృతదేహం

గుళికలు తిని యువకుడి ఆత్మహత్య

ఉదయగిరి: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మండల పరిధిలోని సర్వరాబాదుకు చెందిన సూరా వెంకటరాజు (35)కు భార్యతో మనస్పర్థలున్నాయి. దీంతో కొంత కాలంగా ఆమె అతనికి దూరంగా ఉంటోంది. అప్పటి నుంచి ఆయన మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. మంగళవారం రాత్రి పొలంలో గుళికల మందు తిని, బాధ భరించలేక కేకలు వేయడంతో స్థానికులు అతనిని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.



మృతిచెందిన వెంకటరాజు

రైల్లో ప్రయాణికుడి మృతి

గూడూరు(టౌన్): చెన్నై- గూడూరు ప్యాసింజర్ రైలులో చెన్నైకి చెందిన ప్రయాణికుడు దినేష్ (52) మృతి చెందాడు. మంగళవారం రాత్రి చెన్నైలో బయలు దేరిన ప్యాసింజర్ రైలు అర్థరాత్రి 12 గంటల ప్రాంతంలో గూడూరుకు చేరుకుంది. ప్రయాణికులు అందరూ గూడూరులో దిగుతూ బోగీలో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గుర్తించి స్థానిక రైల్వేపోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రైలు బోగీలను పరిశీలించి మృతదేహాన్ని గుర్తించి బుధవారం ఉదయం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద లభించిన ఐడీ కార్డు ఆధారంగా మృతుడు చెన్నైకి చెందిన దినేష్‌గా గుర్తించి వారి బంధువులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



దినేష్ మృతదేహం

రైలు ఢీకొని యువకుడి దుర్మరణం

నెల్లూరు (క్రైం) : రైలు ఢీకొనడంతో ఒక యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటన బుధవారం జరిగింది. రైల్వే పోలీసుల వివరాల మేరకు చింతారెడ్డిపాళెనికి చెందిన రాజు వీఆర్ కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన కుమారుడు కాయల శ్రీకాంత్ (23) ఇంటర్మీడియట్ పూర్తి చేసి ప్రస్తుతం చిన్నచిన్న పనులు చేసుకుంటున్నాడు. మంగళవారం రాత్రి పని నిమిత్తం బయటకు పోయి తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఎస్-2 థియేటర్ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఉదయం గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. హెచ్‌సీ ప్రభాకర్‌రావు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మందుల మాయాజాలం

ఆరోగ్యం బాగోలేదని ఆసుపత్రి వెళ్లిన సామాన్యులు ఓ రకంగా దోపిడీకి గురవుతుండగా, మందులు కొనుగోలులో మరో రకం దోపిడీకి గురవుతున్నారు. తక్కువ ధరకు లభించే జనరిక్ మందులను కూడా బ్రాండెడ్ మాటున అధిక ధరలకు అమ్ముతున్నారు. బ్రాండెడ్ కంపెనీలు, మందుల షాపుల యజమానులు కుమ్మక్కై ఈ దందాకు పాల్పడుతున్నారు. జిల్లాలో రోజూ రూ.కోట్లలో మందుల వ్యాపారం జరుగుతుంది. ఇందులో సామాన్యుల నుంచి లక్షలు దోచుకుంటున్నారు. దీనికి అడ్డుకట్ట వేయడంలో అన్ని స్థాయిలో అధికారులు విఫలమవుతున్నారు.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)

- బ్రాండెడ్ పేరుతో జనరిక్ ఔషధాల విక్రయం
- కంపెనీలు, అమ్మకందారుల మధ్య ఒప్పందం
- అక్షరం తేడాతో మార్కెట్‌లో నకిలీలు
- వాటినే రాస్తున్న వైద్యులు
- శాంపిల్స్ సైతం అమ్మకాలు
- సామాన్యుడి నిలువు దోపిడీ

● అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని..

గ్రామీణ ప్రజల అమాయకత్వమే విక్రయదారులకు ఆసరా. పట్టణ ప్రజల తెలియనితనమే వారికి పెట్టుబడి. ఈ రెండింటితోనూ వారి వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ప్రిస్క్రిప్షన్‌లో రాసిన మందులకు బదులుగా అలాగే ఉండే జనరిక్ మందులు అంటగడుతున్నారు. కొందరు మందుల షాపుల యజమానులు అమాయక ప్రజలు వస్తే ఫార్మా కంపెనీ చెందిన బ్రాండ్‌కు బదులుగా జనరిక్ మందులను అంటగడుతున్నారు. అయితే బ్రాండెడ్ ధర జనరిక్‌తో పోలిస్తే అధికంగా ఉంటుంది. జనరిక్ మందులు ఇచ్చేటప్పుడు తక్కువ ధరనే వసూలు చేయాలి. కానీ జనరిక్ మందులను కూడా బ్రాండెడ్ మందులను అమ్మినరేటుకే అమ్ముతున్నారు. బ్రాండెడ్ జనరిక్ పేరుతో ఈ తరహా మందులు మార్కెట్లో హల్‌చల్ చేస్తున్నాయి. మందుల దుకాణదారులు అంతా ఒక తాటిపై నిలబడి ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో 1500కు పైగా మందుల దుకాణాలున్నాయి. వీటి ద్వారా నిత్యం రూ.కోట్లలో వ్యాపారం జరుగుతోంది. నెల్లూరులోనే ఈ వ్యాపారం ఎక్కువగా ఉంటోంది.

● అంతా జనరిక్ మయం

ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారమంతా జనరిక్‌మయంగా మారింది. బ్రాండెడ్ మందులకు బదులుగా కొందరు యజమానులు జనరిక్ మందులను విక్రయిస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో జనరిక్ మందుల రేట్లు ఉంటాయి. బ్రాండెడ్ మందుల కంటే వీటిని కొనుగోలు చేస్తే డబ్బులు తక్కువ ఖర్చవుతుంది. ఆ మందులును కొనుగోలు చేసిన వారికి దుకాణదారులు డిస్కౌంట్‌లను కూడా ఇవ్వాల్సి ఉంది. డాక్టరు రాసిన మందుల చీటిని పట్టుకుని వచ్చిన వారికి ముందుగానే ఆ రకం లేదు దానికి పనిచేసేదే మరో రకం ఉంది ఇవ్వమంటారా ..? అని చెప్పి మరీ బ్రాండెడ్ మాటున జనరిక్ అంటగడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇవన్నీ ప్రజలకు తెలియకపోవడంతో దుకాణదారులు మోసగిస్తున్నారు.. ఉదాహరణకు ఎమోక్సిసిలిన్ బయట మార్కెట్‌లో రూ. 101 ఉంటే జనరిక్ షాపుల్లో కేవలం రూ.38కే వస్తుంది. దాంతో ఆయా మందుల షాపుల యజమానులు బ్రాండెడ్‌కు బదులుగా జనరిక్ మందులను అంటగడుతున్నారు.

● అక్షరం తేడాతో..

బయట మార్కెట్లో బ్రాండ్ పేరుతో లభించే మందులు చిన్నపాటి పేరు మార్పిడితో జనరిక్ మందులుగా అందుబాటులోకి వస్తున్నాయి. అయితే ఈ విషయం చాలామందికి తెలియదు. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ దుకాణదారులు లక్షలు గడిస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీ మందులను కొనుగోలు చేస్తే దుకాణదారులకు అధిక మొత్తంలో పర్సంటేజీ ఇస్తారు. కాని ఈ బ్రాండెడ్ జనరిక్ మందులపై ఏజెన్సీలకు భారీ ఆఫర్లు ఇస్తున్నట్లు సమాచారం. అంతేకాక షాపు యజమానలకు ఒకటి కొంటే ఒకటి ఫ్రీ అని లక్షలు టార్గెట్ చేసిన వారికి పర్సంటేజీలతో పాటుగా విదేశీ ప్రయాణం అంటూ దుకాణదారులకు ఎరవేస్తున్నట్టు తెలుస్తోంది. బ్రాండెడ్ జనరిక్ మందులపై రూ.10 ఎమ్మార్పీ ఉండాల్సిన చోట రూ.80గా ఉంటోంది. అయితే వీటిని తయారు చేసే కంపెనీలు మాత్రం రూ.10కే మందుల దుకాణ దారులకు ఇస్తున్నాయి.

● శాంపిల్స్ సైతం విక్రయం

కంపెనీలు శాంపిల్స్‌ను వైద్యులకు ఇస్తుంటారు. వాటిని ఆ వైద్యులు దుకాణదారులకు పంపించి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మార్గంలో సైతం వారు ఆదాయాన్ని అర్జిస్తున్నారు. అంతేకాదు జనరిక్ మందులు కొనుగోలు చేసిన వారికి దుకాణదారులు డిస్కౌంట్ ఇవ్వాలి. ఈ డిస్కౌంట్ విషయం సామాన్యులకు తెలియదు. దీంతో డిస్కౌంట్ ఇవ్వకుండా మెడికల్ షాపులు ఎంఆర్‌పీ రేటును వసూలు చేస్తూ డిస్కౌంట్‌లు స్వాహా చేస్తున్నారు. ఎవరైనా తెలిసి గట్టిగా డిస్కౌంట్ అడిగితే కొంతమేరకు ఇస్తున్నారు. కొందరు ఆర్‌ఎంపీలు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాపారాన్ని జోరుగానే సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు దృష్టిసారించి ఈ ఆక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

దుకాణాల్లో మాత్రం దానిపై ఎమ్మార్పీ రూ.80కే అమ్ముతున్నారు. కొందరు యజమానులు మీకు డిస్కౌంట్ ఇస్తున్నామంటూ రోగులకు రూ.5 తగ్గించి ఇస్తుండడంతో అసలు విషయం వారికి తెలియక 'అబ్బా.. మంచివాళ్లురా' అనుకుంటున్నారు.

హౌసింగ్ లక్ష్యాలు సాధించాలి

● తరుణ వ్యాధులు ప్రబలనివ్వొద్దు ● సీఎస్ దినేష్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ముత్యాలరాజు తదితరులు

నెల్లూరు(కలెక్టరేట్): అర్బన్ హౌసింగ్, ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకాల లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. ఆయన బుధవారం విజయవాడ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌లతో సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రణాళిక శాఖాధికారులను ఆదేశించారు. పథకాల విజయవంతానికి నిరంతర సమీక్షలు, మార్పు చేర్పులు అవసరమని, వాటిని ప్రణాళిక శాఖ మాస నివేదికలో పొందుపరచాలన్నారు. వనం-మనం లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. అలాగే, సీజనల్(తరుణ) వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సీజన్ మారినప్పుడు వచ్చు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు పెరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ ముత్యాలరాజు, జేసీ వెంకట సుబ్బారెడ్డి, డీఆర్వో వెంకట సుబ్బయ్య, కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

జీడీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

● పోస్టల్ ఉద్యోగుల సమ్మె

నెల్లూరు (సాంస్కృతికం) : తపాలాశాఖ జీడీఎస్‌లకు సంబంధించి చంద్ర కమిటీ చేసిన సిఫార్సులు తక్షణం అమలు చేయాలని, జీడీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ శాఖ ఉద్యోగులు బుధవారం ఒక్కరోజు సమ్మె చేపట్టారు. ఉద్యోగ సంఘాలు ఢిల్లీలో ఇచ్చిన పిలుపు మేరకు నెల్లూరు పోస్టల్ డివిజన్‌లోని అన్ని యూనియన్లు సమ్మెలో పాల్గొన్నాయి. జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులు ధర్నా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏపీఈయూ గ్రూప్ సీ డివిజనల్ కార్యదర్శి ఏవీ కృష్ణయ్య, పీ4 డివిజనల్ కార్యదర్శి సీహెచ్ వెంకయ్య, జీడీఎస్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి సంపత్‌కుమార్ మాట్లాడుతూ తమ 10 డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. సమ్మెకు సీఐటీయూ నాయకులు మోహనరావు, కే శ్రీనివాసులు, ఎల్ఐసీ ఉద్యోగ సంఘం నాయకుడు సాయిబాబు సంఘీభావం తెలిపారు.

గొంతుకోసి దారుణ హత్య



సంఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ సుబ్బారావు

గూడూరు(టౌన్): పట్టణంలోని శాంతినగర్ కూడలి వద్ద గాయత్రి లైనింగ్ వర్క్‌షాపు నిర్వాహకుడు గోవిందు నారాయణ(38) దారుణహత్యకు గురయ్యాడు. బుధవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని జనార్దన్‌రెడ్డి కాలనీకి చెందిన నారాయణ లైనింగ్ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం యథావిధిగా దుకాణం తెరిచిన ఆయన ఆరోజు రాత్రి పనులు ముగించుకుని దుకాణంలోనే నిద్రించాడన్నారు. ఆ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి అతనిని హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నారాయణను హత్య చేయాల్సిన అవసరం ఏవరికి ఉందనే కోణంలో వివరాలు సేకరిస్తున్నారు. హతుడితో ఆ రాత్రి ఎవరు ఉన్నారు. దుకాణంలోకి వచ్చి హత్య చేశారంటే అతనికి తెలిసిన వారై ఉంటారని భావిస్తున్నారు. నారాయణ అవివాహితుడు. నారాయణ తండ్రి మరణించగా, తల్లి మాత్రం ఉంది. హత్యకు గల కారణాలు పాత కక్షలా లేక వివాహేతర సంబంధమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. సీఐ సుబ్బారావు, ఎస్ఐ సుధాకర్ విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్ లక్కీ సంఘటనా స్థలంలో కలియతిరిగి ఎటువంటి ఆధారాలు అందించలేకపోయింది. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఈ తరహాలో హత్య జరగడం పట్టణంలో సంచలనం రెకెత్తించింది. నారాయణ నలుగురితో సఖ్యతగా ఉండే వ్యక్తి హత్యకు గురికావడం చర్చానీయాంశమైంది.

క్రికెట్ బెట్టింగ్‌రాయుళ్ల అరెస్టు

ఓజిలి: ఓజిలి మండలం కురుగొండలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన నలుగురిని అరెస్టుచేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై విజయకుమార్ తెలిపారు. కురుగొండకు చెందిన ఎస్‌కే షఫీ ఇంట్లో ఈ బెట్టింగ్ జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడిచేశారు. ఈ మేరకు బెట్టింగ్‌కు పాల్పడుతున్న నలుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వారినుంచి నాలుగు సెల్‌ఫోన్‌లు, 4 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్సైతోపాటు హెడ్‌కానిస్టేబుల్ సుబ్రమణ్యం, పోలీసులు పాల్గొన్నారు.

కోటలో నలుగురు..

కోట: మండలంలోని విద్యానగర్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న నలుగురిని బుధవారం ఇన్‌చార్జి ఎస్‌ఐ వేణుగోపాల్ అరెస్టు చేశారు. విద్యానగర్‌కు చెందిన సాయిరెడ్డి, శ్రీకాంత్, సాయిశివ, పవన్‌కుమార్‌ను అరెస్టు చేసి కోట కోర్టులో హాజరు పరిచారు.

నెల్లూరులో ఏడుగురు...

నెల్లూరు (క్రైం) : నెల్లూరులో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఏడుగురిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. స్టోన్‌హౌస్‌పేటకు చెందిన ఏ వెంకటేశ్వర్లు, ఏ రమేష్, ఎస్ సుబ్రహ్మణ్యం ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని రెండో పట్టణ ఎస్‌ఐ తిరుపతయ్యకు సమాచారం అందింది. దీంతో ఆయన సిబ్బందితో కలసి దాడిచేసి ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12వేలు నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక టీవీ స్వాధీనం చేసుకున్నారు. అలాగే, కుక్కలగుంట రాజేంద్రనగర్‌లో ఉన్న ఓ ఇంటిలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని మూడో నగర ఎస్‌ఐ వెంకటేశ్వరరాజుకు సమాచారం అందింది. ఆయన తన సిబ్బందితో కలిసి ఆ ఇంటిపై దాడి చేశారు. అక్కడ బెట్టింగ్‌కు పాల్పడుతున్న మంగళి జనార్దన్, రంగనాయకులపేటకు చెందిన సయ్యద్ అహ్మద్, ఆదిత్యనగర్‌కు చెందిన ఆదినారాయణ, సంతపేటకు చెందిన తటవర్తి సునీల్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.4వేల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గేమింగ్‌యాక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

ఆరుగురు పంటర్లు కూడా..

నెల్లూరు (క్రైం) : క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతూ నగదు లావాదేవీలు నిర్వహిస్తున్న ఆరుగురు పంటర్లను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. నెల్లూరులోని వీఆర్సీ సెంటర్‌లో ఉన్న ఓ హోటల్‌లో క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలుసుకుని నాల్గో నగర సీఐ సుధాకర్‌రెడ్డి దాడి చేశారు. రామలింగాపురానికి చెందిన బుర్ర లీలామోహన్, సైదాపురానికి చెందిన సింహ వివేక్, టెక్కేమిట్టకు చెందిన మొహ్మద్ సయూబ్, చిల్డ్రన్స్ పార్కు ప్రాంతానికి చెందిన వరిగొండ సురేంద్ర, మనుబోలుకు చెందిన సింగం నవీన్‌కుమార్‌రెడ్డి, స్టోన్‌హౌస్‌పేటకు చెందిన ఎస్ మల్లయ్య బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.59,300 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.


గోవా క్యాంప్‌పైనే గురి!

- ఎమ్మెల్యేల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు
- గోవా క్యాంపులో బుకీ కృష్ణసింగ్...?
- వైసీపీ నాయకులతో చెట్టపట్టాలు
- ప్రస్తుత విచారణలో అదే ప్రధానాంశం

(నెల్లూరు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : నెల్లూరు నగర మేయర్‌గా అబ్దుల్ అజీజ్ గెలుపు కోసం వైసీపీ కార్పొరేటర్లతో గోవాలో నిర్వహించిన క్యాంపులో జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్ సూత్రధారిగా వ్యవహరించారని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల కృష్ణసింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, ఇదే అంశాలతోపాటు ఆ క్యాంపుకు అయిన ఖర్చును లెక్కలతో సహా వివరించినట్లు సమాచారం. దీంతో వైసీపీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్ కుమార్‌యాదవ్‌లను అవే ప్రశ్నలతో విచారణ సాగించారు. మూడేళ్ల క్రితం జరిగిన గోవా క్యాంపు నేడు వైసీపీ ఎమ్మెల్యేల పీకకు చుట్టుకున్నట్టయింది.

గోవా క్యాంపు జరిగిందిలా..

2014లో జరిగిన నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో 32 మంది కార్పొరేటర్లను వైసీపీ గెలుచుకుంది. వైసీపీ అభ్యర్థిగా మేయర్‌ను మేయర్‌గా అబ్దుల్ అజీజ్ పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఇంతలో మంత్రి నారాయణ, టీడీపీ నాయకులు వైసీపీ కార్పొరేటర్లకు వల వేసి ఆకర్ష పథకం అమలు చేశారు. దీంతో వైసీపీ కార్పొరేటర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించి పోలింగ్ రోజు తీసుకువచ్చే విధంగా ఆ ఎన్నికల్లో అన్నీ తామై వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్‌లు క్యాంపు రాజకీయాలకు తెర తీశారు. 2014 మేలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన వైసీపీ కార్పొరేటర్లందరిని మొదట చెన్నై శిబిరానికి తరలించి అక్కడి నుంచి విమానాల్లో గోవాకు తీసుకెళ్లారు. వారం రోజులపాటు గోవాలోనే మకాం వేసి మసాజ్‌లు, ఇతర కార్యకలాపాలన్నీ వారి ముందుంచారు. గోవాలో ఓ రూమ్ సుమారు రూ. 15వేల వరకు రోజు అద్దె చెల్లించడం, ఆహారం, ఇతర ఖర్చులన్నీ కలుపుకుంటే రూ. లక్షల్లో ఖర్చు అయినట్లు సమాచారం. 32 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఇద్దరు ఎమ్మెల్యేలు, వీరికి ఎస్కార్ట్‌గా ఉన్న కొందరు పార్టీ శ్రేణులు, కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు కలిపి మొత్తం వంద మంది గోవా క్యాంపులో ఉన్నారు. ఈ గోవా క్యాంపులో జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్ కూడా ఉన్నట్లు సమాచారం. గోవా క్యాంపు అనంతరం విమానాల్లో చెన్నైకి తీసుకువచ్చి చోలాచాట్ అనే ప్రముఖ హోటల్‌లో బస చేశారు. అదే రోజు ఉదయం తిరిగి నెల్లూరుకు ప్రత్యేక బస్సుల్లో తీసుకువచ్చి ఓటింగ్ చేయించారు. ఇప్పుడు గోవా క్యాంపు ఖర్చుపై పోలీసుల దృష్టి పడింది. ఇటీవల కృష్ణసింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, గోవా క్యాంపుకు అయిన ఖర్చులో చాలా వరకు తానే సర్దుబాటు చేశానని అది కూడా ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, అనిల్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల వల్లేనని వెల్లడించినట్లు సమాచారం. ఈ గోవా క్యాంపుకు సుమారు రూ. 2 కోట్లకు పైగా ఖర్చు పెట్టారని అప్పట్లోనే వైసీపీలో ప్రచారం జరిగింది. కృష్ణసింగ్‌తోపాటు ఎస్‌కే షంషేర్, పలువురు క్రికెట్ బుకీలు కూడా ఎస్కార్ట్‌గా వైసీపీ కార్పొరేటర్లకు ఉన్నట్లు తెలిసింది. కృష్ణసింగ్ ఇచ్చిన సమాచారం మేరకు అందించిన లెక్కలు, లింకులు మేరకు పరిశీలిస్తే కొందరి నేతల ఖాతాల్లోకి కృష్ణసింగ్ నగదు జమ చేశారని ఆధారాలు లభించాయి. ఇవన్నీ పరిగణలోకి తీసుకున్న పోలీసులు మంగళవారం వైసీపీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, అనిల్ లను ఇవే అంశాలపై ప్రశ్నల పరంపర కొనసాగించారు. వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం ఆనాటి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అజీజ్ ఈ ఖర్చును భరించారని వెల్లడించారు. కృష్ణసింగ్ ఆర్థిక సహకారం చేసింది తమకు తెలియదని చెప్పారు.


కృష్ణసింగ్

కాని కృష్ణసింగ్ నుంచి సేకరించిన సమాచారంలో గోవా క్యాంపుకు ఆర్థిక సహకారం చేశారని సమాచారం పోలీసుల వద్ద ఉండడంతో క్యాంపు ఖర్చులపైనే ఎమ్మెల్యేల తొలి విచారణలో పోలీసులు పలు అంశాలు రాబట్టారు. ఇదే అంశంపై పోలీసులు మరింత సమాచారం రాబట్టేందుకు ఈనెల 27న మరో సారి వైసీపీ ఎమ్మెల్యేలను విచారించేందుకు సిద్ధమవుతున్నారు. ఆ రోజు ఉన్న ఆధారాల ప్రకారం ఎమ్మెల్యేల ముందు పెట్టి అవసరమైతే అరెస్టులు చేసేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారం.

రంగంలోకి దిగిన జగన్

జిల్లాలో వైసీపీ పార్టీని కాపాడుకుని ఆ పార్టీ నేతలకు అండగా ఉండాలని ఆ పార్టీ అధినేత జగన్ భావిస్తున్నారు. మంగళ, బుధ వారాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో జగన్‌లో మాట్లాడి కొన్ని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. వైసీపీ పూర్తిగా ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, కార్యకర్తలకు అండగా నిలుస్తుందని వెంటనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వ్యవహారాలపై విమర్శలు గుప్పించాలని జగన్ ఆదేశించినట్టు తెలిసింది. క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో అధికార పార్టీ నేతలు కూడా ఉన్నా వైసీపీ నేతలే లక్ష్యంగా పోలీసులు విచారణ సాగిస్తున్న వైనాన్ని ఎండగట్టాలని జగన్ ఆదేశించడంతో బుధవారం ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలంతా కలిసి నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి పలు విమర్శలు చేశారు. మరో వైపు వైసీపీ ఎమ్మెల్యేలను ఈనెల 27న రెండో విడత విచారణ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆనాటి పరిణామాల ప్రకారం అవసరమైతే నెల్లూరులోనే తన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిద్దామని జగన్ హామీ ఇచ్చినట్టు సమాచారం.

టాస్క్‌ఫోర్ అదుపులో కాకాణి అనుచరుడు మెట్టా

సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు ముత్తుకూరుకు చెందిన మెట్టా విష్ణు వర్ధన్‌రెడ్డిని బుధవారం టాస్క్‌పోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముత్తుకూరు వైసీపీ మండల కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న ఆయన కాకాణికి అత్యంత సన్నిహితుడగా వ్యవహరిస్తుంటారు. క్రికెట్ బుకీ కృష్ణసింగ్‌కు అవసరమైన ఆర్థిక సర్దుబాటు మెట్టా సమకూరుస్తుంటారని ఇటీవల రూ. 1.70 కోట్లు కృష్ణసింగ్‌కు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి అప్పు కింద ఇచ్చారని పోలీసులకు సమాచారం అందింది. దీనిపై రెండు రోజులుగా మెట్టా కోసం పోలీసులు గాలిస్తూ వచ్చారు. బుధవారం మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డిని అదుపు లోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు మొదట ఆరో నగర పోలీసుస్టేషన్‌లో ఉంచి అనంతరం రహస్య ప్రదేశానికి తీసుకెళ్లారు. ఆయనతో పాటు చంద్రశేఖర్, ప్రసాద్, మరో వ్యక్తిని కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

క్రికెట్ బెట్టింగ్‌లో వైసీపీనే టార్గెట్!

- దురుద్దేశంతోనే ఎమ్మెల్యేలపై కేసులు
- అధికార పార్టీ నేతలను ఎందుకు ప్రశ్నించరు?
- కాల్ డేటాను బయటపెట్టండి!
- కేసులు నిర్ధారణ కాకుంటే క్షమాపణ చెప్పాలి
- ఎంపీ మేకపాటి, ఎమ్మెల్యేలు కాకాణి, అనిల్ కోటంరెడ్డి

నెల్లూరు (బారకాసు) : క్రికెట్ బెట్టింగ్ కేసులో నెల్లూరు సిటీ, రూరల్ ఎమ్మెల్యేలపై పోలీసులు కేసులు బనాయించడం వెనుక దురుద్దేశం ఉన్నట్లు తెలుస్తోందని నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహనరెడ్డి విమర్శించారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యేలకు పోలీసులే వెళ్లి నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. 160 సెక్షన్‌ను పరిశీలిస్తే కేవలం కేసు నిరుపణ అయితే ఒక నెల జైలు శిక్ష, రూ.100 జరిమానా ఉంటుందన్నారు. ఇలాంటి చిన్నకేసు కోసం ప్రజా ప్రతినిధులను అగౌరవ పరిచేలా వ్యహరిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఎస్పీ తెర వెనుకకు వెళ్లారని డీఐజీ, అదనపు ఎస్పీలు మాత్రమే ఈ కేసుపై విచారించడం వెనుక దురుద్దేశం ఉందన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లో కేవలం వైసీపీనే టార్గెట్ చేసినట్లు ఉందని, ఇందులో ప్రమేయం ఉన్న అధికార పార్టీ నేతలను ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేసుల నుంచి వైసీపీ ఎమ్మెల్యేలు బయటపడితే వారికి జరిగిన అవమానానికి పోలీసులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబుపై చిన్న మాట అంటే దాన్ని పెద్ద తప్పుగా టీడీపీ కేడరంతా ఒక ఉమ్మడిగా విమర్శించడం సరికాదన్నారు.

● వారిని ప్రశ్నించరా!?

వైసీపీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ బుకీలతో సంబంధాలు ఉన్న మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలపై ఇంత వరకు ఎందుకు కేసులు పెట్టి విచారించలేదని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలే ఇందుకు కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రయత్నించడం లేదని కేవలం వైసీపీని టార్గెట్ చేసేలా ద్వంద ప్రమాణాలు పాటిస్తోందన్నారు. బెట్టింగ్ కేసులో వాస్తవాలు బహిర్గతం కావాలంటే బుకీలతో ఎవరెవరు మాట్లాడారో కాల్‌డేటాను బయట పెట్టాలని పట్టుబట్టారు. ఎమ్మెల్యే అనీల్ మాట్లాడుతూ వైసీపీకి చెందిన బుకీ ఒక్కరే ఉండగా నలుగురు టీడీపీ వారే అన్నారు. వారిపై ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లో పంటర్లుగా 20 వేల మందికిపైగా ఉన్నారని, వారికి కౌన్సెలింగ్ ఇస్తే సరిపోయే దానికి కేసులు బనాయించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3, 14, 18 తేదీల్లో స్వయంగా ఎస్పీ ఎమ్మెల్యేల ప్రమేయం లేదని చెప్పి ఆ తర్వాత ఇలాంటి నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. తాను తప్పు చేశానని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తప్పుకుంటానని బహిరంగ సవాల్ విసూరుతున్నట్లు చెప్పారు. ఐదేళ్ల పదవి కాలంలో వచ్చిన కోటి రూపాలయల జీతాన్ని కూడా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నానని అలాంటి మెచ్చలేని తనపై ఇలాంటి కేసులు బనాయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నేతలు మేడిగా మురళి, రూప్‌కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోటంరెడ్డి, తదితరులు



తల్లిదండ్రులతో మామిడి లక్ష్మయ్య



లక్ష్మయ్యను అభినందిస్తున్న ఆస్ట్రేలియా మాస్టర్ అథ్లెటిక్స్ ప్రతినిధులు

నిరుపేదగా జన్మించినా.. దివ్యాంగుడైనా.. ఏమాత్రం చలించలేదు. ఏదో సాధించాలన్న తపన.. కన్నతల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్న కోరిక.. అతడిని క్రీడల్లో గల్లీ నుంచి అంతర్జాతీయ స్థాయికి చేర్చాయి. క్రీడల్లో ప్రతిభతోనే రైల్వేలో ఉపాధి సాధించాడు. ఆయనే మామిడి లక్ష్మయ్య.

- నాయుడుపేట

- ఆత్మవిశ్వాసంతో అంతర్జాతీయ స్థాయికి..
- దివ్యాంగుడైనా అథ్లెటిక్స్‌లో రాణిస్తూ..
- స్పాన్సరర్ల కోసం ఎదురుచూపు

టాలెంట్

భళా.. లక్ష్మయ్య!

నాయుడుపేట కలగూరపేటలో నివాసం ఉంటున్న మామిడి కృష్ణయ్య, సంపూర్ణమ్మ దంపతుల కుమారుడు లక్ష్మయ్య. టిఫిన్ దుకాణం నడుపుకునే నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. పుట్టిన నాలుగేళ్లకే కుడి కాలుకి పోలియో సోకింది. అయినా తోటివారితో సమానంగా ఆటపాటలతో గడిపేవాడు. చదువులోనూ ముందుండేవాడు. క్రీడల పట్ల ఆసక్తి ఉండటంతో కఠోరసాధన చేసి అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు.

● లక్ష్మయ్య ప్రస్థానం

2004 ఆగస్టు 13 నుంచి 15 వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలో విన్నర్‌గా, 2005 జూలై నెల్లూరులో జరిగిన పోటీలోనూ విన్నర్‌గా నిలిచారు. 2005 నవంబరు 5న హైదరాబాదులో 10కే రన్‌లో ద్వితీయస్థానం (దివ్యాంగుల విభాగం), 2005 డిసెంబరు మైసూరులో జరిగిన దక్షిణ ఇండియా క్రికెట్ టోర్నీలో విన్నర్‌గా, 2007లో ఫిబ్రవరి బెంగుళూరులో జరిగిన జాతీయస్థాయి క్రీడల్లో 400, 800 మీటర్ల కాంస్య పతకాలు, 2007 సెప్టెంబరు చెన్నైలో జరిగిన జాతీయస్థా యి క్రీడల్లో 100, 400 రన్‌లు బంగారు, రజత పతకాలు, 2007 డిసెంబరు సూళ్లూరుపేటలో జరిగిన ఫ్లెమింగో ఫెస్టివల్ 5రూ రన్‌లో అవార్డు, 2008 ఫి బ్రవరి హర్యానాలో జరిగిన పదోవ జాతీయస్థాయి, అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో కాంస్య పతకం, 2008 ఆగస్టు బెంగుళూరులో జరిగిన 7వ జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్‌లో కాంస్య పతకం, 2008 నవంబరు హైదరాబాదులో జరిగిన 10కే రన్‌లో బంగారు పతకం, 2008 డిసెంబరు తిరుపతిలో జరిగిన 92.7 ఎఫ్‌ఎం 5కే రన్‌లో మొదటిస్థానం, 2009 ఫిబ్రవరి మధురైలో జరిగిన దక్షిణ ఇండియా క్రీడల్లో 100, 200, 400 రన్‌లో బంగారు. ర జతం, కాంస్య పతకాలు, 2009 ఫిబ్రవరి రాజస్థాన్‌లో జరిగిన 11వ జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో 400, హైజంప్‌లో కాంస్య పతకం, 2008-2009 స్వాతం త్ర్యదినోత్స వంలో జిల్లా స్థాయి ఉత్తమ క్రీడాకారుల అవార్డు, 2010 చండీఘర్‌లో జరిగిన అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లో హైజంప్‌లో బంగారు పతకం, 400 రన్‌లో కాంస్య పతకం, 2011 కర్ణాటకలోని బల్లారిలో జరిగిన జాతీయస్థాయి బ్యాడ్మింటన్‌లో ద్వితీయస్థానం 2012 ఆగస్టులో బెంగుళూరులో మల్లేశ్వరి క్లబ్ 12వ జాతీయ స్థాయి బ్యాడ్మింటన్‌లో తృతీయస్థానం, 2013 మార్చి బెంగుళూరులో 14వ సీని యర్ జాతీయ స్థాయిలో 400 మీటర్ల రన్, హైజంప్‌లో రజితం సాధించాడు. 2014 ఆగస్టు 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం రోజు సింహపూరి ఫౌండేషన్ క్రీడల్లో ఉత్తమ క్రీడాకారుడిగా అవార్డు సాధించాడు. 2014 ఫిబ్రవరిలో ఎన్‌టీపీసీ -కనిహ నేషనల్ బ్యాడ్మిటన్ క్రీడల్లో మంచి ప్రతిభ సాధించాడు. 2015 మార్చి24వ తేదీ చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి 6వైఎల్ఎ బ్యాడ్మింటన్ చాంపి యన్‌షిప్ ప్రతిభ కనప రిచారు.



తిరుపతిలో (2006) నిర్వహించిన 5కే రన్‌లో ప్రథమస్థానం సాధించిన లక్ష్మయ్యకు పతకం అందజేస్తున్న వీసీ విశ్వేశ్వరరావు

● క్రీడలతో ఉపాధి

క్రీడల్లోనే రాణిస్తూ రైల్వే శాఖలో లక్ష్మయ్య ఉపాధి సాధిం చాడు. 2012 మే 27వ తేదీ దక్షిణ మధ్య రైల్వే రాతపరీక్షలు రాసి క్రీడల కోటాలో ఉద్యోగం సాధిం చాడు. ఎంద రికో ఆదర్శ ప్రా యు డిగా నిలిచాడు.

● అంతర్జాతీయ స్థాయికి..

గల్లీ స్థాయి నుంచి పట్టుదలతో అంతర్జాతీయ స్థాయికి క్రీడల వరకు ఎదిగాడు మామిడి లక్ష్మయ్య. సార్క్ ఇంజ ర్నేష నల్ క్రీడలు అక్టోబరు 28వ తేదీ నుంచి 3 రోజుల పాటు ఖాట్మండ్‌లో జరగనున్నాయి. ఈ క్రీడల్లో లక్ష్మయ్య పాల్గొన నున్నాడు.

● దాతల కోసం ఎదురుచూపు

మామిడి లక్ష్మయ్య క్రీడా పోటీలకు వెళ్లేం దుకు కోసం దాతలు, ప్రభుత్వం స్పాన్సర్ చేస్తే దేశఖ్యాతిని ఇనుమడింపచేసేలా సత్తా చాటు తానడంతో సందేహం లేదు.



మామిడి లక్ష్మయ్య

డిగ్రీ కళాశాలలో ముగిసిన ఆర్జేడీ విచారణ

రాపూరు: రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అవకతవకలపై మూడు రోజులుగా గుంటూరు రీజనల్ జాయింట్ డైరెక్టర్ వరప్రసాద్ చేపట్టిన విచారణ బుధవారం ముగిసింది. యూజీసీ నిధులు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టారు. 2016 సంవత్సరంలో కళాశాల అభివృద్ధికి రూ.54 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధుల వినియోగం సక్ర మంగా లేదని, దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టి పూర్తి చేశామన్నారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.



రాపూరు డిగ్రీకళాశాలలో విచారిస్తున్న ఆర్‌జేడీ

శ్రీవారికి ప్రత్యేక పూజలు

కొండూరు(వాకాడు): మండలంలోని కొండూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారికి పుష్పాలంకరణతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా చంద్రభూషణ్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు.





సంగం వద్ద జరుగుతున్న బ్యారేజ్ పనులు

- గడువులోపు బ్యారేజి పూర్తి అనుమానమే!
- గేట్లు, హెడ్‌రెగ్యులేటర్ల డిజైన్ అనుమతిలో జాప్యం

సంగం.. సా...గుతోంది!

సంగం : జిల్లాకు సోమశిల జలాశయం వరప్రసాదినయితే సంగం ఆనకట్ట ఆయువు పట్టువంటిది. సోమశిల జలాశయం నుంచి వచ్చే ప్రతి నీటిబొట్టును డెల్టాకు పంపిణీ చేసేది సంగం ఆనకట్ట నుంచే. ఇంత ప్రాధాన్యం కలిగిన సంగం ఆనకట్టను 1882-86లో బ్రిటీష్ హయాంలో నిర్మించారు. ఇది శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన బ్యారేజి నిర్మాణానికి 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పూండ్ల కన్‌స్ట్రక్షన్ పనులు దక్కించుకున్నా మూడేళ్లు పనులు జరగలేదు. దీంతో ప్రభుత్వం ఆ కాంట్రాక్టర్‌ను తొలగించి రూ.147.5 కోట్లతో మళ్లి టెండర్లు పిలిచింది. హార్విన్ కంపెనీ రూ. 122.5 కోట్లకు దక్కించుకుంది. బ్యారేజి నిర్మాణానికి మూడేళ్ల గడువు విధించింది. కానీ 2014 వరకు పనులు 30 శాతం కూడా పూర్తి కాలేదు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చింది. అందులో భాగంగా సంగం బ్యారేజి ప్రాధాన్యతను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 2016లో రెండుసార్లు స్వయంగా సందర్శించి నిధులు కొరత లేకుండా చేస్తాం... 2016, అక్టోబరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో సదరు కాంట్రాక్టర్ నిర్మాణ బాధ్యతలను మరో సంస్థకు అప్పగించింది. ఒప్పందం చేసుకున్న ఆర్‌ఆర్ సంస్థ బ్యారేజి నిర్మాణం పనులను వేగం పెంచింది. దీంతోపాటు బ్యారేజి నిర్మాణం పూర్తికి 2017 మార్చి వరకు గడువు కోరింది. డిజైన్‌ల అనుమతి జాప్యంతోపాటు నిధుల కొరతతో మరింత అనుమతి కావాలని కాంట్రాక్టర్ కోరారు. ఆ మేరకు ప్రభుత్వం కూడా అనుమతి ఇచ్చి 2017 అక్టోబరుకు పూర్తి చేయాలని ఆదేశించింది.

● 70 శాతం పనుల పూర్తి

సంగం బ్యారేజి పనులు మొదటి అంచనా ఒప్పందం ప్రకారం 75 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం బ్యారేజి నిర్మాణంలో 846 మీటర్ల పొడవులో 59 పియర్స్ (పిల్లర్స్)గాను 55 పూర్తయ్యాయి. మిగిలిన పియర్స్‌తోపాటు పెరిగిన 346 మీటర్ల పొడవులో మరో 10 పియర్స్ మాత్రమే వివిధ దశల్లో ఉన్నాయి. పెరిగిన బ్యారేజి కుడివైపున భూమిలోపల ఇసుక కాకుండా నల్లటి బంక మట్టి ఉంది. దీంతో 24 పియర్స్‌ను పైల్ క్యాప్ ద్వార నిర్మించాల్సి ఉంది. యుద్ధప్రాతిపదికన చేసినా నెల రోజులకుపైగా పడుతుంది. అదేవిధంగా పెరిగిన 346 మీటర్ల పొడవునా బ్యారేజికి రక్షణగా డౌన్, అప్పర్ స్ట్రీమ్ కాంక్రీట్ పనులు చేయాలి. వీటితోపాటు మరో రక్షణ కాంక్రీట్ సీసీ బ్లాక్‌లకు కాంక్రీట్ పనులు పూర్తి చేయాలి. ఇవన్నీ ఒక ఎత్తయియితే గేట్లు ఏర్పాటుకు ఇంకా అనుమతులు రాలేదు. అంతేకాదు కనుపూరు హెడ్‌రెగ్యులేటర్ అసంపూర్తిగా ఉంది. రిజర్వాయర్‌కు నీటిని తరలించే కనిగిరి ప్రధాన కాలువ హెడ్‌రెగ్యులేటర్లకు ఇంత వరకు అనుమతులు రాలేదు. అనుమతులు వచ్చి పనులు ప్రారంభిస్తే పూర్తికి రెండు నెలల సమయం కావాలి. అంతేకాదు బ్యారేజి పొడవునా గేట్లు ఏర్పాటు చేస్తేనే లక్ష్యం మేరకు ఆనకట్ట వద్ద నీటిని నిలిపే అవకాశం ఉంటుంది. అలా చేస్తేనే కనుపూరు, కావలి కాలువలకు నీటిన తరలించడానికి సులభంగా ఉంటుంది. లేకపోతే యథావిధిగా ఆనకట్ట వారధిపై ఇసుక బస్తాలతో రింగ్ బండ్ ఏర్పాటు చేసుకోవలసి వస్తుంది. బ్యారేజితోపాటు పెన్నానదికి అవతలివతలకు రాకపోకలు సాగించడానికి వంతెనకు కాంక్రీట్ పనులు చేయాలి. ఇవన్నీ రెండు నెలల కాలంలో సాధ్యమయ్యేనా అని ఈ ప్రాంత రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

● రూ.10 కోట్ల బకాయి విడుదల

కాంట్రాక్టర్‌కు రావలసిన బకాయి రూ.10 కోట్లు ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. దీంతో పనుల వేగం పెరిగింది. అయితే రావలసిన డిజైన్ అనుమతులు త్వరగా వస్తే పనుల్లో మరింత వేగం పెంచేందుకు కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నట్లు నాలుగు రోజుల కిందట బ్యారేజి సందర్శనకు వచ్చిన చీఫ్ ఇంజనీరుకు చెప్పడం జరిగింది.

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?

1. **2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?**
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. **కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?**
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. **ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?**
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. **షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?**
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. **2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?**
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. **‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగల్స్ విజేత?**
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. **ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. **ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?**
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. **మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

10. **ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. **తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. **2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?**
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?**
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. **2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. **ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?**
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. **భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?**
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. **‘నికోలాయ్ కుదషెవ్’ ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?**
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. **భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. **పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?**
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. **2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. **2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?**
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. **‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. **భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)**
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. **భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?**
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. **హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?**
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. **ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. **మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?**
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. **2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?**
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. **కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?**
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. **‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?**
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. **శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?**
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. **ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?**
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. **స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. **2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. **దేవేంద్రతోపాటు 2017కిగాను ‘ఖేల్‌రత్న’ పొందిన మరో క్రీడాకారుడు?**
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. **2017కిగాను ‘ధ్యాన్‌చంద్’ అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?**
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. **2017కిగాను ‘ద్రోణాచార్య’ అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?**
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. **2017కిగాను ‘అర్జున’ అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?**
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ
12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరఫున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు

పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1

వయసు: 21 ఏళ్లు

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి

దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31

చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016

వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 23

పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1

అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.

సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి

సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5

వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010

వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.

వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.

వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000

ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29

వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016

వెబ్‌సైట్: www.ncert.nic.in

వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

కొడవలూరు: మండలంలో ఎక్కడ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయదలచిన నిర్వాహకులు పోలీస్ స్టేషన్‌లో ముందస్తు అనుమతి తీసుకోవాలని ఏఎస్‌ఐ కేవీ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుస్టేషన్‌లో బుధవారం మాట్లాడుతూ రోడ్లపై వినాయక విగ్రహాల ఏర్పాటు చేసుకునే వారు విద్యుత్ శాఖ, డీఎస్పీ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారుల అనుమతి తీసుకోకుండా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఏదైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వ్యవసాయాధికారి ఆకస్మిక తనిఖీ



రైతులతో మాట్లాడుతున్న చంద్రనాయక్

కోవూరు: పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి.చంద్రనాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పడుగుపాడు, చెర్లోపాళెం గ్రామాల్లో ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమాల్ని పరిశీలించారు. వ్యవసాయశాఖ సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల్ని 75శాతం రాయితీతో అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మైక్రో న్యూట్రియన్స్ నూటికి నూరుశాతం రాయితీతో ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కుప్పయ్య, ఏవో కల్యాణి, ఏఈవో జయ లక్ష్మీ, ఎంపీఈవో మోహరున్నీషా, రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

బుచ్చిరెడ్డిపాళెం: ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల ముసుగులో పలువురు దౌర్జన్యాలకు పాల్పడుతున్నందుకు నిరసనగా గురువారం ప్రైవేటు విద్యాసంస్థలు బంద్‌కు పిలుపునిచ్చారు. ఇటీవల కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో విద్యాసంస్థల బంద్ పేరుతో విద్యార్థి సంఘాల్లో విద్యార్థులు కానివారు అక్రమ వసూళ్లకు, దాడులకు పాల్పడడం దారుణమని ప్రైవేటు విద్యాసంస్థల అసోషియేషన్ నాయకులు పేర్కొన్నారు. గురువారం బంద్ సందర్భంగా బుధవారం వారు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శ్రీధర్, మస్తాన్‌సాహెబ్, ప్రతాప్‌రెడ్డి, మల్లీశ్వర్‌రెడ్డి, గణేష్, మున్నా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల్ని ఆదుకోవాలి



మాట్లాడుతున్న ఆవుల నాగేంద్ర

కోవూరు: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల్ని ఆదుకోవాల్సిందిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఆవుల నాగేంద్ర కోరారు. స్థానిక వియానీ హోమ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్య, ఉపాధి, రక్షణ రంగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాల్సిందిగా కోరారు. దివ్యాంగులతో కమిటీల్ని నియమించి అభివృద్ధి కార్యక్రమాల్ని చేపట్టాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వియానీహోమ్ నిర్వాహకులు మెట్టీ కల్పన, రమ, చిట్టికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితికి ముమ్మర ఏర్పాట్లు

బుచ్చిరెడ్డిపాళెం:బుచ్చిరెడ్డిపాళెంలో వీధి,వీధుల్లో పోటాపోటీగా శుక్రవారం వినాయక చవితి సందర్భంగా గణనాధుని విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేజీలతోపాటు ఆయా ప్రదేశాలలో విద్యుదీపాల అలంకరణను చేపడుతున్నారు.వినాయక చవితి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు యువకులు ఏర్పాట్లలో నిమఘ్నమై ఉన్నారు.

రాయితీ వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : రాయితీపై వ్యవసాయ శాఖ అందజేస్తున్న పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నీరజ అన్నారు. మండలంలోని రేబాల, పెనుబల్లి గ్రామాలలో బుధవారం నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన ఆమె రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ కూలీల కొరతను అధిగమించేందుకు తక్కువ ఖర్చుతో వ్యవసాయశాఖ అందజేస్తున్న పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తగ్గిన తీపి..

- 5వేల నుంచి వంద ఎకరాలకు పడిపోయిన చెరకు సాగు
- వరిసాగుపై ఆసక్తి పెంచుకున్న రైతన్న



చెరకు పంట

బుచ్చిరెడ్డిపాళెం: గిట్టుబాటు ధర..కూలీల సమస్యలు, రవాణా ఖర్చులు వెరసి విసుగు చెందిన రైతన్నలు చెరకు పంట వైపు దృష్టి పెట్టడం లేదు. దీంతో మండలంలో ఒక్కసారిగా చెరకు సాగు గణనీయంగా తగ్గిపోయింది. చెరకు సాగుకు ఎంతో ప్రసిద్ధిగాంచిన బుచ్చిరెడ్డిపాళెం మండలం ప్రస్తుతం అందుకు భిన్నంగా మారింది. చెరకు పంట సాగు చేసేందుకే రైతులు ఏ మాత్రం ఇష్టపడడంలేదు. 40 ఏళ్ల క్రితం చెరకు సాగుపై ఆసక్తి చూపిన రైతులు క్రమేపీ ఆ పంట సాగుపై అధికంగా దృష్టి కేంద్రీకరించారు. అప్పటి నుంచి ఏడాదికేడాదికి మండలంలోని అనేక గ్రామాల్లో చెరకు సాగు పెరిగిపోయింది. అప్పట్లో మిగిలిన పంటలతో పోల్చితే చెరకు పంట సాగే ఆశాజనకంగా ఉండడంతో ఈ పంట సాగు చేసేందుకు రైతులు ఎగబడ్డారు. మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంతో పాటు వవ్వేరు, రేబాల, మినగల్లు, దామరమడుగు, కాగులపాడు, చెల్లాయపాళెం, పెనుబల్లి, ఇసుకపాళెం, నాగమాంబాపురం తదితర గ్రామాల్లో దాదాపుగా 5వేలకు పైగా ఎకరాల్లో చెరకు పంట సాగు గరిష్ట స్థాయికి చేరుకుంది. అందుబాటులో కోవూరు సహకార చక్కెర కర్మాగారం ఉండడంతో రైతులకు అది అనుకూలంగా ఉండేది. ఒక్కసారి చెరకు పంటను సాగు చేస్తే మూడు సంవత్సరాలపాటు దిగుబడి వచ్చేది. మొదటి ఏడాది మాత్రమే ఖర్చులు ఎక్కువ అయ్యేవి. ఆ తరువాత రెండు సంవత్సరాలు సాధారణ ఖర్చులు మాత్రమే అయ్యేవి. ఈ నేపథ్యంలో రైతులు పోటాపోటీగా వరిసాగు చేసే పొలాల్లో చెరకు పంట సాగు చేయడానికి మొగ్గు చూపేవారు. అప్పట్లో చెరకు కొట్టడంతోపాటు క్రషింగ్ సమస్య ఉండేదికాదు. కోవూరు సహకార చక్కెర కర్మాగారాన్ని 1977వ సంవత్సరంలో ప్రారంభించారు.అప్పట్లో టన్ను చెరకు ధర రూ. 565 ఉండగా అది క్రమేణంగా పెరుగుతూ 2000 సంవత్సరం నాటికి రూ. 1400కు చేరుకుంది. ఆ తరువాత అంచెలంచెలుగా పెరుగుతూ ప్రస్తుతం అది రూ. 3వేలకు చేరింది. మొదట్లో నాణ్యమైన చెరకు విత్తనం అందుబాటులో ఉండేది. ఆ తరువాత చెరకు పంట సాగు జోరందుకోవడంతో చీడపీడల సమస్య అధికమయింది. విత్తన చెరకులో నాణ్యత లోపించడంతో రెడ్‌డ్రాట్ తెగులు సోకితే పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయేది. అదే సమయంలో కూలీల సమస్య అధికం కావడంతో రైతుల్లో చెరకు పంట సాగుపై ఉన్న మోజు 2000 సంవత్సరం తరువాత నుంచి సన్నగిల్లుతూ వచ్చింది. 2005 నుంచి షుగర్ ఫ్యాక్టరీలో మొరాయింపులు అధికంకావడంతో రైతులు ప్రైవేటు ఫ్యాక్టరీలపై మొగ్గు చూపాల్సి వచ్చింది. ఏడాదికేడాదికి సహకార చక్కెర కర్మాగారం పనితీరు దిగజారిపోవడంతో రైతులు పడే బాధలు వర్ణనాతీతం అయ్యాయి.చెరకు పంట సాగుతో పోల్చితే వరి సాగు అనుకూలంగా ఉండడంతో రైతుల దృష్టి మరలింది. చక్కెర కర్మాగారం నుంచి సకాలంలో తోలించే చెరకుకు డబ్బులు అందడంలో తీవ్ర జాప్యం జరుగుతుండేది. ఇది కూడా చెరకు రైతులను తీవ్ర కలతకు గురిచేసేది. 2012వ సంవత్సరంలో కోవూరు సహకార చక్కెర కర్మాగారం మూత పడింది. అప్పటికే మండలంలో చెరకు సాగు గణనీయంగా తగ్గిపోయింది. ప్రస్తుతం 100 నుంచి 200 ఎకరాలలోపే చెరకు పంట సాగవుతోంది.

బయోమెట్రిక్ విధానంతో అర్చకుల విధులు

- ఆలయ కమిటీ సమావేశంలో తీర్మానం



సమావేశానికి హాజరైన పాలకవర్గ సభ్యులు, ఏవో

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : జొన్నవాడ ఆలయ అర్చకులు బయోమెట్రిక్ విధానంతో విధులు నిర్వహించాలని కమిటీ సమావేశం తీర్మానించింది. దీంతో ఆ విధానం బుధవారం అమల్లోకి వచ్చినట్లయింది. బుధవారం ఆలయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, కమిటీ సభ్యులతోపాటు కార్యనిర్వహణాధికారి శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడతూ బయోమెట్రిక్ విధానం అమలు జిల్లాలోనే జొన్నవాడ ఆలయం నుంచే ప్రారంభమైనట్లు తెలిపారు. వచ్చే నెల 1వతేదీ నుంచి ఆలయంలో పలు మార్పులుతోపాటు నవరాత్రోత్సవాలకు వచ్చే భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్చకులు, సిబ్బంది వల్లగానీ ఇతర ఆలయ ఉద్యోగుల వల్లగానీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ఆలయంలో ఉద్యోగ, మిరాశీ అర్చకులకు మాత్రమే విధులు నిర్వహించేలా ఆదేశాలిస్తామన్నారు. అలా విధులు నిర్వహించలేని వారు వ్రాతపూర్వకంగా ఇవ్వవలిసి ఉంటుందని చెప్పారు. ఆలయ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, పాలూరు వెంకటేశ్వర్లు, బాలారవి, చిట్టిబోయిన వేణు, కొప్పర్తి హరనాధ్, తిరివీధి రాధాకృష్ణయ్య, జల్లి పెంచలయ్య, పసుపులేటి వెంకటరమణమ్మ, ఎక్స్‌అఫిషియో సభ్యుడు వీవీఎస్‌జీ ప్రసాద్ పాల్గొన్నారు.

కోడెదూడలు వేలం: త్వరలో ఆలయానికి చెందిన 10పైగా కోడెదూడలు, 3 షాపింగ్ రూములు, 6ఎకరాల వ్యవసాయభూమికి వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఛైర్మెన్ తెలిపారు.

రైతు ధర్నాకు నాయకుల సన్నాహాలు



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీపీఎం నేతలు

ఇందుకూరుపేట : మండలంలోని మల్టీనేషనల్ ఆక్వా పరిశ్రమలకు వ్యతిరేకంగా గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా మహాధర్నా నిర్వహిస్తున్నారు. ఈ ధర్నాపై ఇందుకూరుపేట, నెల్లూరు రూరల్, ముత్తుకూరు, ప్రాంతాలలో రైతులను అప్రమత్తం చేసి ఈ ధర్నాకు సంసిద్ధులను చేశారు. మాజీ ఎంపీ మధు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ వంటి ప్రముఖులందరూ మండలంలో పర్యటించి ఆక్వా పరిశ్రమలను హెచ్చరించినా ఫలితం లేకపోవడంతో గురువారం ధర్నాకు సమాయత్తమయ్యారు. రాష్ట్ర, జిల్లా నాయకులు ధర్నాకు హాజరు కానున్నట్లు చంద్ర రాజగోపాల్ తెలిపారు. యాగర్ల వద్ద మూడు ఆక్వా పరిశ్రమలు కలుషిత నీటిని వ్యవసాయ కాలువల్లోకి వదలడంతో కొన్నేళ్లుగా వేల మంది రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ నష్టాలను చవిచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ధర్నా చేస్తున్నామని రాజగోపాల్ తెలిపారు.

మానసిక దివ్యాంగులకు ఫిజియోథెరపీ



బాలుడికి ఫిజియోథెరపీ చేస్తున్న పావని

కోవూరు: స్థానిక భవిత కార్యాలయంలో బుధవారం మానసిక దివ్యాంగులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఫిజియోథెరఫిస్టు పావని మాట్లాడుతూ బాలల తల్లిదండ్రులు మానసిక దివ్యాంగుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా కోరారు.

మట్టి ప్రతిమల్నే ప్రతిష్ఠించాలి

కోవూరు: మట్టి వినాయక ప్రతిమల్ని ప్రతిష్ఠించి నిమజ్జనం చేయాల్సిందిగా కోరుతూ రూరల్ అవేర్‌నెస్ ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్(రాపో) ప్రతినిధులు బుధవారం పట్టణంలో ప్రచారం చేశారు. బజారు కూడలిలో మట్టి వినాయక ప్రతిమల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రమణ, మురళి, శివకుమార్ పాల్గొన్నారు.



ప్రచారంలో రాపో ప్రతినిధులు

నిరుద్యోగులకు శిక్షణ

వింజమూరు: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కింద నైపుణ్య శిక్షణకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జేఆర్‌పీ వెస్లీ తెలిపారు. ఉపాధి కోర్సులో 90 రోజులు ఉచిత శిక్షణ అందించి బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి అందిస్తారన్నారు. 18-26 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగులు హాజరు కావాలన్నారు. జిల్లా సమాఖ్య కార్యాలయం అయ్యప్పగుడి దగ్గర పురుషులకు, వెంకన్నపురం స్వగ్రామ వికాస కేంద్రంలో శిక్షణ ఉంటుందన్నారు.

మొక్కుబడి ఇంటర్వ్యూ

- రుణాలకు అర్హుల ఎంపిక కమిటీలో బినామీలు
- నిరుద్యోగ అభ్యర్థుల్లో నిరాశ

వరికుంటపాడు: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం లక్ష్యంగా వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు, ఎంపిక కమిటీ సభ్యుల నిర్లక్ష్యం కారణంగా మొక్కుబడిగా మారుతున్నాయి. కొందరు సభ్యులు మొక్కుబడిగా ఎంపిక కార్యక్రమానికి హాజరవుతుండగా, మరి కొందరు సభ్యులకు బదులుగా వారి కుటుంబ సభ్యులు బంధువులు హాజరై ఎంపికలో పాలు పంచుకుంటుండడం, అధికారులు సైతం వారిని అనుమతిస్తుండడం చర్చనీయాంశంగా మారింది.

వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రుణాలకు అర్హులను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూ నిర్వహించాల్సిన కమిటీలో సభ్యులైన ఎంపీపీ సుంకర వెంకటాద్రి, జడ్పీటీసీ సభ్యురాలు నూనె వేణి హాజరు కాలేదు. తోటలచెరువు ఎంపీటీసీ విజయలక్ష్మికి బదులుగా ఆమె భర్త చంద్ర వెంకయ్య, పాములపల్లి సర్పంచు నక్కల నాగయ్యకు బదులుగా ఆయన బంధువు హాజరయ్యారు. ఇక గణేశ్వరాపురం ఎంపీటీసీ సభ్యుడు హారూన్, వరికుంటపాడు సర్పంచు మట్టె హరినారాయణ మొక్కుబడిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఇంటర్వ్యూల విశ్వసనీయతపై అభ్యర్థుల్లో సందేహాలు తలెత్తాయి. రాజకీయ పలుకుబడి వున్న వారికే ఏకపక్షంగా రుణాలు మంజూరయ్యే అవకాశాలున్నాయని అభ్యర్థులు సందేహం వ్యక్తం చేశారు. కాగా మండలానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా 117 యూనిట్లు మంజూరు కాగా 450 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో జహీర్ తెలిపారు. 60 శాతం దరఖాస్తుదారులు హాజరు కాగా 1:2 నిష్పత్తిలోఎంపిక చేసి నివేదికలను ఆయా బ్యాంకులకు అందచేయనున్నట్లు ఎంపీడీవో జహీర్ తెలిపారు.


ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులు

సీతారామపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సబ్సిడీ రుణాలకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్‌కు 37 యూనిట్లు లక్ష్యం కాగా 102 మంది, ఎస్టీ కార్పొరేషన్ 9 యూనిట్లకు 26, బీసీ కార్పొరేషన్ 30 యూనిట్లకు 104 , మైనారిటీ కార్పొరేషన్ 10 యూనిట్లకు 19, కాపు కార్పొరేషన్ 64 యూనిట్లకు 87 మంది దరఖాస్తు చేసుకోగా వారందరికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో కిరణ్‌కుమార్ తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, బ్యాంకు మేనేజర్లు, ఎస్సీ కార్పొరేషన్ అధికారి మాలకొండయ్య, రుణాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వింజమూరు: మండలానికి 169 యూనిట్లు మంజూరు కాగా 805 మంది దరఖాస్తు చేసుకోగాచ సుమారు 500 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీడీవో ప్రత్యూష, జడ్పీటీసీ పీవీ నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, కొండ స్వామి, రఘునాథ్‌రెడ్డి, ఖాజావలి తదితరులు ఇంటర్వ్యూ నిర్వహించారు

సబ్సిడీ రుణాలపై సమావేశం

ఉదయగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సబ్సిడీ రుణాలపై స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులను 1:2 నిష్పత్తిలో ఎంపిక చేశారు. బీసీ 43, కాపు 16, ఎస్టీ 6, మైనారిటీ 57, క్రిస్టియన్ మైనారిటీ 2, ఎస్సీ 49, సొసైటీ రుణాలు 71 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో వీరాస్వామి తెలిపారు.

తపాలా ఉద్యోగుల సమ్మె


నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

ఉదయగిరి: ఎన్‌ఎఫ్‌ఈ యూనియన్ పిలుపు మేరకు బుధవారం పోస్టల్ ఉద్యోగులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా పోస్టుమాస్టర్ వై.శ్రీరాములు మాట్లాడుతూ ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో గండిపాళెం, ఉదయగిరి, నందిపాడు, దుత్తలూరు, వరికుంటపాడు, సీతారామపురం ప్రాంతాల్లోని సబ్, బ్రాంచ్ పోస్టాఫీసులు మూసివేశారన్నారు. పోస్టల్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి బ్రాంచ్ కార్యదర్శి ఈ.రామకృష్ణారెడ్డి, పోస్టల్ ఉద్యోగులు యు.ప్రకాశం, రాజశేఖర్, షేక్ గౌస్‌బాష, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

ఉదయగిరి రూరల్: పట్టణంలో గురువారం ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని, ప్రతిఒక్కరు మద్దతు తెలపాలని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.సుధాకర్, సయ్యద్ సందానీ కోరారు. కర్నూల్ జిల్లా కట్టమంచి పాఠశాలలో జరిగిన దౌర్జన్యానికి నిరసనగా ప్రైవేటు విద్యాసంస్థల రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. విద్యార్థి సంఘాల ముసుగులోని కొన్ని అసాంఘిక శక్తులు విద్యాసంస్థలను దౌర్జన్యంగా మూయించడం, బలవంతపు చందాలు వసూలు చేయడం తదితర సంఘటనలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు.

స్త్రీ నిధి రుణాలకు వడ్డీ రాయితీ


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం వైనారుత్

సీతారామపురం: మండలంలోని అన్ని గ్రూపులు స్త్రీనిధి రుణాలను పూర్తిగా చెల్లిస్తామంటే వడ్డీలో రాయితీ కల్పిస్తామని స్త్రీనిధి మేనేజర్ మేరి పేర్కొన్నారు. ఆమె బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సంఘమిత్ర ఈసీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగతంగానైనా స్త్రీనిధి రుణాలు చెల్లించవచ్చన్నారు. అనంతరం ఏపీఎం వైనారుత్ మాట్లాడుతూ ఈవోల మార్పులు, చేర్పులు జరిగితే మండల సమాఖ్యలో కూడా ప్రక్షాళన చేస్తామన్నారు. హార్టికల్చర్ కింద 99 ఎకరాలు గుర్తించామని, 20 కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్, పశుగ్రాస క్షేత్రాలకు రంగం సిద్ధం చేశామన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు పరిధిలో 12 ఓడీ గ్రూపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేశాన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఓబమ్మ, రమణమ్మ, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై నేడు సమావేశం

ఉదయగిరి: స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో గురువారం ప్రత్యామ్నాయ పంటలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏడీఏ సత్యవాణి బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు మండలాలకు చెందిన వ్యవసాయాధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

ఎర్రచందనం రవాణాపై ప్రత్యేక దృష్టి


ఎర్రచందనం నిల్వలు పరిశీలిస్తున్న సీసీఎఫ్


దేవమ్మ చెరువు బీట్‌లో వృక్షాల పరిశీలన

ఉదయగిరి: ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టినట్లు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ కె.సూర్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయగిరి రేంజ్ కార్యాలయంలో ఎర్రచందనం దుంగల నిల్వలను ఆయన పరిశీలించారు. అనంతరం రేంజ్ పరిధిలోని అటవీ భూముల్లో ఉన్న ఎర్రచందనం చెట్లకు సంబంధించిన మ్యాప్ పరిశీంచారు. ఎర్రచందనం నరికివేత అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అటవీ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రేంజ్ కార్యాలయాల్లో నిల్వ ఉన్న ఎర్రచందనం దుంగలను త్వరలో తిరుపతి గోదాముకు తరలించి భద్రపర్చనున్నట్లు వివరించారు. రేంజ్ పరిధిలోని కొత్తపల్లి, దేవమ్మచెరువు, పంద్రంగి బీట్లపై నిఘా ముమ్మరం చేసినట్లు చెప్పారు.

సీతారామపురం: మండలంలోని దేవమ్మచెరువు బీట్ ప్రాంతాలను సీసీఎఫ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొక్కల రీ జనరేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

అనంతరం చెక్‌పోస్టును తనిఖీ చేసి వాహన రాకపోకలు వాటి వివరాలు విధిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. గుంటూరు స్క్వాడ్ డీఎఫ్‌వో భీమయ్య, కావలి సబ్ డీఎఫ్‌వో ఆనంద్, గుంటూరు ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావు, ఉదయగిరి ఎఫ్‌ఆర్‌వో అల్లాభక్షు, సీతారామపురం డీఆర్‌వో సునీల్‌కుమార్, ఎఫ్‌ఎస్‌వో చంద్రశేఖర్, స్థానిక అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

- ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి


భోజనం వడ్డిస్తున్న ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి

ఉదయగిరి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన తనిఖీ చేసి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ పాటించాలని సూచించారు. వారానికి మూడు గుడ్లు తప్పక ఇవ్వాలని చెప్పారు. పాఠశాలకు 300 ప్లేట్లు, గ్లాసులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో తాగునీటి సమస్యను జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బాలిబోయిన శ్రీనివాసులయాదవ్, ఎంపీటీసీ సభ్యులు ఉప్పుటూరి హరి, షేక్ జబ్బార్, ప్రధానోపాధ్యాయుడు భిక్షాలు, ఉపాధ్యాయులు గౌస్‌బాషా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

ఉదయగిరి: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ బుధవారంతో ముగిసింది. శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను బోధనలో అమలు చేయాలని ఎంఈవో పి.మోహన్‌రావు సూచించారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు


వరినారుమళ్లను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

వరికుంటపాడు: సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారిణి కె.రాధ తెలిపారు బుధవారం తూర్పుకొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లెల్లో రైతు సమావేశాలు నిర్వహించారు. నారుమళ్లు పరిశీలించారు. నీరు అధికంగా నిల్వ ఉండడంతో, నారు కుళ్లిపోతుందన్నారు. నివారణ చర్యల్లో భాగంగా లీటర్ నీటిలో మెటాలాస్టికల్ లేదా బావిస్టిన్ రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎంపీఈవోలు షేక్ షాహినా, గాంధీ, శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మరుగుదొడ్లకు జియోట్యాగింగ్

ప్రత్యేక గుర్తింపు కోసం సర్వే

నెల్లూరు (కలెక్టరేట్) : జిల్లాను మలవిసర్జన రహితంగా మార్చడానికి నిర్మించిన మరుగుదొడ్లకు జియోట్యాగింగ్ చేయనున్నారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. జిల్లాలో స్వచ్ఛభారత్‌లో భాగంగా 2.50లక్షల మరుగుదొడ్లను నిర్మించారు. వీటి నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానాన్ని సాధించింది, నిర్మించిన మరుగుదొడ్ల వాడకంపై పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు గ్రామీణులు పాతపద్ధతిలోనే మలవిసర్జనకు రోడ్లపైకి, పొలాల్లోకి వెళుతున్నారు. మహిళలు గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనకు వెళితే కొందరు ఆకతాయిల వెకిలిచేష్టలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం గ్రామాల్లో స్వచ్ఛతా కార్యక్రమానికి ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే జియోట్యాగింగ్ చేయకపోవడంతో వాటి వాడకాన్ని కొందరు చేపట్టలేదు.

డిజిటల్ అసిస్టెంట్లతో జియోట్యాగింగ్

డీఆర్‌డీఏలో పని చేస్తున్న 960 మంది విలేజ్ డిజిటల్ అసిస్టెంట్లచే మరుగుదొడ్ల జియోట్యాగింగ్ ప్రక్రియ నుచేయించనున్నారు. మరుగుదొడ్డి నిర్మించిన ప్రతి ఇంటికి వెళ్లి మరుగుదొడ్డి ఫొటోను ట్యాబ్ వినియోగించి తీసి జియోట్యాగ్ చేయనున్నారు. దీనివలన మొత్తం మరుగుదొడ్లు, వాటి వినియోగంపై సమాచారం రానున్నది.

శిక్షణ కార్యక్రమం

విలేజ్ డిజిటల్ అసిస్టెంట్లకు జియోట్యాగింగ్‌కు సంబంధించి శిక్షణ పూర్తి చేశారు. వీరు వారి వారి గ్రామాలలో జియో ట్యాగింగ్ సమర్థవంతంగా పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ వలన మరుగుదొడ్లను పూర్తి స్థాయిలో వినియోగించుకునే అవకాశం కలుగనుంది.

సెమిస్టర్ విధానంలో ఓపెన్ వర్సిటీ పరీక్షలు



మాట్లాడుతున్న సురేష్‌బాబు

నెల్లూరు (క్యాంపస్) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు రీజనల్ కో ఆర్డినేటర్ వీ సురేష్‌బాబు చెప్పారు. నగరంలోని సర్వోదయ కళాశాలలో ని వర్సిటీ స్టడీ సెంటర్‌లో బుధవారం అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానంతో పాటు, ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకునేలా ఓపెన్ వర్సిటీ విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి కోర్సులను అందుబాటులోకి తీసు కొచ్చామని చెప్పారు. సెమిస్టర్ పద్ధతిలో పాఠ్యాంశ బోధన, పరీక్షల నిర్వహణ, ఎలా ఉంటుందో వివరించారు. 2017 - 18లో డిగ్రీ కోర్సులతోపాటు ఎంబీఏ, బీఎల్ఐ ఎస్సీ కోర్సులు కూడా సెమిస్టర్ విధానంలో కొనసాగుతాయన్నారు. ఇప్పటికే బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు) సెమిస్టర్ విధానంలో కొనసాగుతున్నదని వివరించారు.

2, 3 తేదీలలో ఏపీసీఎల్‌సీ సదస్సు

నెల్లూరు (కలెక్టరేట్) : సెప్టెంబర్ 2, 3 తేదీలలో హైదరాబాద్‌లో అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నామని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్లంకి వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రానికి వెళ్లాలంటే పోలీసుల అనుమతి కావాలా అని ప్రశ్నించారు. సామాన్యుడికి జీవించే హక్కును ప్రస్తుత ప్రభుత్వాల పాలనలో గాలిలో దీపంగా మారిందన్నారు. 10 ఏళ్ల క్రితంతో పోల్చుకుంటే నేడు దేశ వ్యాప్తంగా హక్కుల పరిస్థితి మరింత దిగజారిందని అన్నారు. రాజ్యాంగంలో జీవించే హక్కుకు భద్రత కల్పిస్తే, ఉద్యమించే ప్రజలను ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నారన్నారు. బలమైన హక్కుల నిర్మాణం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు చిట్టిబాబు, వీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత సదస్సు గోడ పత్రికలను విడుదల చేశారు.

జడ్పీ సీఈవోగా సుబ్రహ్మణ్యం

నెల్లూరు (బారకాసు): జిల్లా పరిషత్ సీఈవోగా కడప జిల్లా పంచాయతీ అధికారి సీహెచ్ సుబ్రహ్మణ్యంను నియమిస్తున్నట్లు ప్రభుత్వం బుధవారం జీవోను విడుదల చేసింది. ప్రస్తుతం నెల్లూరు జిల్లా పరిషత్ సీఈవో ఇన్‌చార్జిగా కొన్ని నెలలుగా నెల్లూరు రూరల్ ఎంపీడీవో వసుమతి వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఈవోగా జిల్లాకు వస్తున్న సుబ్రహ్మణ్యం జిల్లాకు సుపరిచితుడే. 2001లో జిల్లా పంచాయతీ అధికారిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం గుంటూరు, కడప, అనంతపురం తదితర జిల్లాల్లో పని చేసి కడప డీపీవో నుంచి బదిలీపై నెల్లూరుకు వస్తున్నారు. త్వరలో జడ్పీ సీఈవోగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ దరఖాస్తు గడువు పెంపు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ 2017 - 18 ప్రాజెక్టుల ప్రతిపాదనల సమర్పణ చివరి గడువు సెప్టెంబర్ 15వరకు పొడిగించామని డీఈవో మువ్వా రామలింగం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయతమైన సమాజమునకు ఉపయుక్తమైన ఆలోచనలు రేకెత్తించేందుకు ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఆన్‌లైన్ ద్వారా సెప్టెంబర్ 15వరకు అన్ని యాజమాన్యాలకు చెందిన ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు రెండు నుంచి ఐదు ప్రాజెక్టులు ప్రతిపాదనలు, వాటి సినాప్సిస్‌తో సహా ఇన్‌స్పైర్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 7995503030 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

2న సిక్కా క్లబ్ హౌస్ ప్రారంభం

నెల్లూరు (సాంస్కృతికం): నెల్లూరులో సౌత్ ఇండియన్ సినీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణపట్నం రోడ్డులో నిర్మించిన సిక్కా క్లబ్ హౌస్ సెప్టెంబర్ 2న ప్రారంభం అవుతుందని సినీ నటి కవిత తెలిపారు. బుధవారం సాయంత్రం ఇస్కాన్ సిటీలోని సిక్కా అసోసియేషన్ కార్యాలయంలో ఆమె బ్రోచర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరుతో తనకు చాలా అనుబంధం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలిగా, వాసవీ క్లబ్ తరఫున ఎన్నోసార్లు నెల్లూరుకు వచ్చానని చెప్పారు. అలాగే నెల్లూరులో ఐదు సినిమా షూటింగ్‌లలో పాల్గొన్నానని తెలిపారు. చెన్నైలో సినీ పరిశ్రమ నుంచి 50శాతమే హైదరాబాదుకు తరలిందని చెప్పారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో కేవలం లోకేషన్స్‌లో షూటింగ్‌ల కోసమే నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, తదితర ప్రాంతాల్లో సినిమా పరిశ్రమ షూటింగ్‌లు చేస్తుందని తెలిపారు. నెల్లూరు, చెన్నై, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ నాలుగు రాష్ట్రాలకు అందుబాటులో ఉందన్నారు. ఇక్కడ సినీ స్టూడియో ఏర్పాటైతే షూటింగ్‌లు, ఫిల్మ్ ఇనిస్టిట్యూట్, ఫిల్మ్ చాంబర్, మూవీ ఆర్టిస్టులు, డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్‌లు, ల్యాబొరేటరీ, తదితర వసతులు కల్పిస్తామన్నారు. సినీ రంగంలో అనుభవం ఉన్న తాను ఈ అసోసియేషన్‌లో డైరెక్టర్‌గా ఉండి దీని అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సినీ రంగానికి ఏ మాత్రం పరిచయం లేని వ్యక్తి నెల్లూరులో సౌత్ ఇండియన్ సినీ కల్చరల్ అసోసియేషన్ పేరుతో సినీ స్టూడియో నిర్మాణానికి ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.

సౌత్ ఇండియన్ సినీ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తాము ఈ ప్రాజెక్టును రెండు సంవత్సరాల నుంచి చేపట్టామని, అందులో భాగంగా సిక్కా క్లబ్ హౌస్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. సెప్టెంబర్ 2వ తేదీ సాయంత్రం 5గంటలకు క్లబ్ హౌస్ ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాజకీయ ప్రముఖులతోపాటు సినీ రంగానికి చెందిన పలువురు పాల్గొంటారని తెలిపారు. అదేరోజు సీనియర్ సినీ దర్శకుడు వీచంద్రశేఖర్‌రెడ్డి, కంకణాల శ్రీనివాసులరెడ్డిల దర్శకత్వంలో రెండు సినిమాల షూటింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ రావాల్సిందిగా కోరారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అధ్యాపక వృత్తిలో ఉన్న చంద్రశేఖర్‌రెడ్డి కళారంగం వైపు దృష్టి సారించి సినీ స్టూడియో నిర్మాణానికి ముందుకురావడం జిల్లా వాసులకు గర్వకారణమన్నారు. ఆయనకు సభ్యులంతా సహకారం అందిస్తామని తెలిపారు.



సిక్కా క్లబ్ హౌస్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సినీ నటి కవిత, తదితరులు

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్ల బంగారం

గ్రాము ధర	-	2,783
సవర (8 గ్రాములు)	-	22,264
వెండి కిలో ధర	-	42,100
వెండి గ్రాము ధర	-	42.10

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	84
లేయర్	82
స్కిన్ చికెన్	139
స్కిన్‌లెస్ చికెన్	163
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	92
లేయర్ లైవ్	82
స్కిన్ చికెన్	152
స్కిన్‌లెస్	178
లేయర్	140

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

గూడూరు నిమ్మ మార్కెట్‌కు బుధవారం సెలవు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:		78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:		6.435 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :		436 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:	50 క్యూసెక్కులు
ఆవిరి	:	50 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం	: -------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	-------------
నెల్లూరుచెరువుకాలువ :	-------------

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..



ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.

ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?


నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను

జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను

గుడిలో ఉన్నా కానీ బడిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు

జంబ్లింగ్ వర్డ్స్ :

1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

గరుడ వాహనంపై వెంకయ్యస్వామి

ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి వెంకయ్య స్వామికి గరుడవాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. శోభాయమానంగా అలంకరించిన గరుడవాహనంపై కొలువైన స్వామిని దర్శించుకుని భక్తులు నందపరవశులయ్యారు. ఊరేగింపు ముందు భక్తుల భజనలు గ్రామంలో హోరెత్తిం చాయి. ఈ సేవకు బీవీ లక్ష్మి ఉభయకర్తగా వ్యవహరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.



సింహ వాహన సేవలో భక్తులు

సింహ వాహనంపై వెంకయ్య చిద్విలాసం



సింహ వాహనంపై వెంకయ్యస్వామి

వెంకటాచలం: ఆరాధనోత్సవాల్లో భాగంగా గొలగమూడి వెంకయ్యస్వామి బుధవారం ఉదయం సింహ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సింహవాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. జంతువుల్లో సింహం ప్రత్యేకమైనదని, అదే తరహాలో మనిషి కూడా ఇతర ప్రాణుల కంటే భిన్నమైన రీతిలో జీవించాలని సూచించడానికి అన్నట్లు స్వామివారు సింహ వాహనంపై ఆసీనులై చిరు నవ్వులు చిందించారు. సింహవాహనంపై ఊరేగుతున్న స్వామిని కనులారా తిలకించడానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి స్వాగతం పలకడానికి మహిళలు తమ వాకిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దారు. గ్రామస్థులు కర్పూర హారతులు పట్టారు. కొబ్బరి కాయాలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ప్రసాదాలు స్వీకరించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సేవకు కాకుటూరు సూర్యప్రతాప్‌రెడ్డి కుటుంబం ఉభయకర్తలుగా వ్యవహరించారు.

నేడు ఆరాధన..

ఆరాధనోత్సవాల్లో చివరి రోజైన గురువారం ఉదయం స్వామికి రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుందని ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం వెల్లడించారు. రాత్రికి తెప్పోత్సవం జరుగుతుందన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే

ఆరాధనోత్సవాల సందర్భంగా వెంకయ్యస్వామికి స్థానిక శాసన సభ్యులు పట్టు వస్త్రాలను సమర్పిం చడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో గురువారం ఉదయం శాసన సభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేయనున్నారని ఈవో వెల్లడించారు.

ధీరోదాత్తుడు ఆంధ్ర కేసరి

● కలెక్టర్ ముత్యాలరాజు ● ప్రకాశం పంతులుకు ఘన నివాళి

నెల్లూరు (సాంస్కృతికం): స్వాతంత్ర్య సమరంలో తెల్లదొరల తుపాకీకి ఎదురు నిలిచిన ధీరోదాత్తుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని కలెక్టర్ ముత్యాలరాజు కొనియాడారు. దేశం కోసం, ప్రజల కోసం ఆయన సర్వం త్యాగం చేశారని ప్రస్తుతించారు. ప్రకాశం పంతులు 145వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా బుధవారం నెల్లూరులో నిర్వహించారు. కూరగా యల మార్కెట్ సమీపంలోని ప్రకాశం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యాయవాదిగా, స్వాతంత్ర్య పోరాట యోధుడిగానే కాక ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు తెలుగు ప్రజలకు నీతివంతమైన పాలన అందించారన్నారు. ఆయన మరణించినా ఆయన సేవలు అజరామరం అని, ఆ మహానేతను భావితరాలు ఆదర్శంగా తీసుకుని మంచి నాయకులుగా ఎదగాలని కోరారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా సమన్వయకర్త ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ తదితరులు కూడా టంగుటూరికి నివాళులర్పించారు. ఆయన ధైర్యసాహసాలను, దేశభక్తిని కొనియాడారు. పరిపాలనలో టంగుటూరిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదర్శంగా తీసుకుని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రకాశం విగ్రహాన్ని ముందుకు జరిపి ఐలెండ్‌ను మరింతగా అభివృద్ధి చేయాలని భువనేశ్వరి ప్రసాద్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అమృత్ పథకం నిధులతో చేస్తున్న అభివృద్ధి పనుల్లో ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.



టంగుటూరికి విగ్రహానికి పూలమాల వేస్తున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి



ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న కలెక్టర్, జేసీ-2



శ్రీసిటీలో అత్యాధునిక ఫైర్ స్టేషన్

● ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

తడ : శ్రీసిటీ సెజ్‌లో అత్యాధునిక ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెజ్‌లో రూ. 19.35 కోట్లతో మల్టీ యూనిట్ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఆ మేరకు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఫైర్ స్టేషన్‌లో అత్యాధునిక వసతులతో పాటు అన్ని విభాగాలకు చెందిన ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేస్తారు. జూన్‌లో శ్రీసిటీ సెజ్‌లోని జపాన్ పరిశ్రమలకు చెందిన ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసుకొని ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. నూతనంగా ప్రభుత్వం ఈ మల్టీ యూనిట్ ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సెజ్ అవసరాల నిమిత్తం ఈ ఫైర్ స్టేషన్ ఎంతో ఉపయోగపడు తుందని పలు పరిశ్రమలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

31 నుంచి మల్లాం బ్రహ్మోత్సవాలు

● గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాశం

గూడూరు: ఈనెల 31వ తేదీ నుంచి చిట్టమూరు మండలం మాల్లాంలో వెలసివున్న సుబ్రహ్మణేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు గూడూరు ఆర్అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 12వ తేదీ వరకు వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాపారెడ్డి వెంకట సుబ్బారెడ్డి, చిట్టమూరు మండల జడ్పీటీసీ భారతి, ఈవో రమణారెడ్డి, జీ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వోగా రవిశంకర్

నెల్లూరు (క్యాంపస్) : జిల్లా సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వోగా ఎస్ రవిశంకర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం కడప జిల్లా ప్రొద్దుటూరు వైల్డ్‌లైఫ్ డీఎఫ్‌వోగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే సోషల్ ఫారెస్ట్ నెల్లూరు సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న ఏ హిమబిందును ఉదయగిరి సెక్షన్ అధికారిగా నియమించారు.



సీపీఎస్ విధానం రద్దు చేయండి

చేజర్ల: నూతనంగా ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మిలీనియం మార్చ్‌కు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. చేజర్ల ఏపీసీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శంకర్, ప్రధానకార్యదర్శి కిషోర్, మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు రవిబాబు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

• ఇంటర్వ్యూ



సీసీ రోడ్లకు రూ.1.83లక్షల మంజూరు

షేక్ ఖాదర్‌మస్తాన్, పీఆర్ ఏఈఈ

?. మండలంలో ఎన్ని పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని ప్రారంభించారు?

!. 7 పంచాయితీలకు భవనాలు మంజూరయ్యాయి. గుడిపాడు, పెద్దఅబ్బీపురం, పందిపాడు గ్రామాల్లో నిర్మాణం ప్రారంభించాం. రాజవోలు, అనుమసముద్రం, దూబగుంట, కొండమీద కొండూరు గ్రామాల్లో త్వరలో పనులు ప్రారంభిస్తాం.

?. శ్మశానాల అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయి

!. మండలంలో 7 శ్మశానాల అభివృద్ధికి నిధులు మంజూరు కాగా, సీతీవరం, చిరమన, దూబగుంట, అనుమసముద్రంలలో దాదాపు పనులు పూర్తయ్యాయి. హసనాపురం, రాజవోలు, కావలియడవల్లి గ్రామాల్లో పనులు పూర్తికావాల్సి ఉంది.

?. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయా?

!. సీసీ రోడ్ల ఏర్పాటుకు మండలానికి రూ.1.83లక్షలు నిధులు మంజూరయ్యాయి. గతంలో మిగిలిన రూ.37.57లక్షలతో కలిపి త్వరలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం.

- ఏఎస్‌పేట

డంపింగ్ యార్డులా ఆనకట్ట!



ఆనకట్ట వద్ద చెత్తాచెదారం

ఏఎస్‌పేట: ఏఎస్‌పేటలోని ఆనకట్ట అధ్వానంగా మారుతోందని వైసీపీ నాయకుడు ఖాదర్‌బాషా, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 200 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు గ్రామంలోని బోర్లకు ఆధారంగా ఉన్న ఆనకట్టను, గత సంవత్సరం నీరు-చెట్టు పథకం కింద సుమారు రూ.10 లక్షలు వెచ్చించి అభివృద్ధి పరిచారు. కానీ పంచాయతీ పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలోని చెత్తాచెదారం, వ్యర్థాలను ఆనకట్టలో వేస్తుండడంతో డంపింగ్‌యార్డులా మారుతోందని వాపోయారు. దీంతో నిధులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆనకట్ట వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టాలని వారు కోరారు.

ఆదర్శం ఆంధ్ర కేసరి జీవితం

ఏఎస్‌పేట: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితచరిత్ర అందరికీ ఆదర్శమని గ్రంథాలయ అధికారి నారాయణరావు తెలిపారు. బుధవారం ఆయన ఏఎస్‌పేటలోని కస్తూరిబాగాంధీ విద్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలు నిర్వహించారు.



అనంతసాగరం: ఎంపీడీవో కార్యాలయంలో వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన మనత ప్రకాశం పంతులుదేనని తెలిపారు. తెలుగువారి ధైర్యాన్ని తెగువను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు ఆయన జీవితచరిత్రపై వక్తృత్వ పోటీ నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రత్యేక అధికారిణి లక్ష్మీదేవి, ఎంఆర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మహమ్మద్‌రఫీ, టీఎస్ఎంఆర్ ప్రిన్సిపాల్ అంకమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతసాగరం: ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు 146వ జయంతి వేడుకలు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో స్పెషలాఫీసర్ మహేశ్వరయ్య, ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేవూరు ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి ఆంధ్రకేసరి సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏఎస్‌పేట: నివాళులర్పిస్తున్న కేజీబీవీ విద్యార్థినులు

ఆత్మకూరు: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో బాపిరెడ్డి, పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రకాశంపంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బాపిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరు ప్రకాశంపంతులు చేసిన సేవలను కొనియాడారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు.

రుణాల మంజూరులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదు



సంగం: ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులు



చేజర్ల: ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

ఆత్మకూరు: రుణాల మంజూరులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదని మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు మంజూరు చేయిస్తామని కొందరు దరఖాస్తుదారులను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. అలాంటివారిని నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకుఅధికారులు, రుణాలమంజూరు కమిటీసభ్యులు, మున్సిపల్ ఇన్‌చార్జి మేనేజర్ షాజహాన్, మెప్మా అధికారులు భాస్కర్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ధనలక్ష్మి, జడ్పీటీసీ సల్మాన్‌షరీన్, ఎంపీడీవో వెంకటేశ్వర్లురావు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్‌బిఐ, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుతో పాటు పలు బ్యాంకుల మేనేజర్లు దరఖాస్తులను పరిశీలించారు. 127 యూనిట్లకు గాను 200కు పైగా దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. త్వరలో అర్హులైన వారిని ఎంపిక చేసి రుణాలు అందజేయనున్నట్లు వివరించారు.

సంగం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాయితీ రుణాల ఇంటర్వ్యూలకు 20 గ్రామాల నుండి అభ్యర్థులు హాజరయ్యారు. ఆయా గ్రామాల పరిధిలోని ఏరియా బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీఖాన్, బ్యాంకు అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాల కోసం 946 మంది దరఖాస్తు చేసుకోగా, 696 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. స్పెషలాఫీసర్ మహేశ్వరయ్య, ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, బ్యాంకుసిబ్బంది, కమిటీ సభ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

దరఖాస్తుల పరిశీలన

ఏఎస్‌పేట: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రమణయ్య ఆధ్వర్యంలో రుణ దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రభావతమ్మ, జడ్పీటీసీ హజరత్తమ్మ, బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సబ్సిడీ రుణాలపై బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 1108 మంది దరఖాస్తు చేసుకున్నారు. 688 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు మండల కార్యాలయ సిబ్బంది తెలిపారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపు హర్షణీయం

ఏఎస్‌పేట: గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించడం హర్షణీయమని సీపీడబ్ల్యూఏ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఖాజా మియా తెలిపారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న గ్రామీణవైద్యులకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధ కల్పించడం హర్షణీయమన్నారు. ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు మంజూరు చేయనుండడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సీపీడబ్ల్యూఏ తరఫున అభినందనలు తెలిపారు.

స్వచ్ఛ విద్యాలయాల బాధ్యత ఉపాధ్యాయులదే



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో హనుమయ్య

సంగం: పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా మార్చే బాధ్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులదేనని ఎంఈవో హనుమయ్య తెలిపారు. బుధవారం ఆయన స్థానిక ఎంఆర్సీ భవనంలో స్వచ్ఛ విద్యాలయాలపై మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ విద్యాలయాల్లో భాగంగా అన్ని పాఠశాలలకు వంట గ్యాస్ మంజూరయిందన్నారు. రాబోవు రోజుల్లో అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అన్ని పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభకు హాజరుకండి

చేజర్ల: విజయవాడలో ఈ నెల 28వ తేదీన నిర్వహించే సదస్సుకు మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బత్తల కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా పాల్గొంటారన్నారు.

వెంకయ్య స్వామి ఆరాధనోత్సవం

చేజర్ల: నాగలవెల్లటూరు గ్రామంలో బుధవారం వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. తెల్లవారు జామున సుప్రభాత సేవ, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వెంకయ్యస్వామి భక్తబృందం ఓం నారాయణ - ఆది నారాయన అంటూ ఉదయం, సాయంత్రం వరకు భజనలు చేసింది. మధ్యాహ్నం నెల్లూరుకు చెందిన అనూష హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. రాత్రి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మేళతాళాల మధ్య వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని పల్లనీళ్లపల్లిలో గురువారం ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నారు.

ఆత్మకూరు: పేరారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని వెంకయ్యస్వామి ఆలయంలో బుధవారం ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవతో ప్రారంభమయ్యే కార్యక్రమాలు రాత్రి 9 గంటలకు పల్లకీసేవతో ముగుస్తాయన్నారు. సాయంత్రం చింతామణి, సత్యహరిశ్చంద్ర నాటికలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు

అనంతసాగరం: అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం రాత్రి ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరిపై నాలుగు కుక్కలు దాడి చేయడంతో వారికి గాయాలయ్యాయి. ఆత్మకూరు మండలం నారంపేట గ్రామానికి చెందిన ఇద్దరు అనంతసాగరం నుంచి ఆత్మకూరుకు వెళుతుండగా పీహెచ్‌సీ వద్ద కుక్కలు దాడి చేశాయి.

ఉత్తర కాలువ ఆధునికీకరణ పనుల

నత్త నడక

● నాణ్యత ప్రమాణాలు అంతంతమాత్రం

● కొరవడిన పర్యవేక్షణ



అసంపూర్తిగా పనులు

అనంతసాగరం: ప్రవాహ సామర్థ్యం పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న సోమశిల జలాశయం ఉత్తర కాలువ ఆధునికీకరణకు ఆరేళ్ల క్రితం డిజైన్ చేయగా, ప్రభుత్వం 11, 32, 96 ప్యాకేజీ కింద కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసినా పనులు నత్తనడకన సాగుతున్నాయి.

తొలుత ఉత్తర కాలువ పొడవు 72.92 కిలో మీటర్లుగా పనులు చేశారు. కాలువలో 380 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 9.14 మీటర్ల వెడల్పుతో పనులను పూర్తి చేశారు. అనంతరం ఆధునికీకరణలో భాగంగా ఉత్తర కాలువ పొడిగింపు కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం 72.93 కిలో మీటర్ల నుంచి ప్రకాశం జిల్లా రాళ్లపాడు రిజర్వాయర్ వరకు 106 కిలో మీటర్ల పొడవునా పనులు చేస్తున్నారు. 380 క్యూసెక్కుల నుంచి 750 క్యూసెక్కుల ప్రవాహానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రతి ఏటా రెండో పంట సమయంలో ఆయకట్టుకు విరామం ప్రకటించి కాలువను వెడల్పు చేయడం, అడుగు భాగం, కాలువకు ఇరువైపుల కాంక్రీటు పనులు చేస్తున్నారు. 2011లో ఈ పనులు ప్రారంభమైనా ఇంత వరకు పూర్తి కాలేదు.

నాణ్యతా ప్రమాణాలు అంతంతమాత్రం..

పనులపై పర్యవేక్షణ లేకపోవడంతో నాణ్యత ప్రమాణాలు అంతంతమాత్రంగా ఉన్నాయని ఆయకటు దారులు వాపోతున్నారు. అనంతసాగరం మండలంలోని పాతాళపల్లి వద్ద 12వ కిలోమీటరు సమీపంలో ఒక వైపు కాలువ లైనింగ్ పనులు దెబ్బతిన్నాయి. ఆ ప్రాంతంలో ఇసుక బస్తాలు వేసి గండిని పూడ్చారు. అయితే కాలువకు ఒక వైపు తూము ఉండగా, అక్కడ పనులు చేయకుండా లైనింగ్ పనులు చేయడంతో లైనింగ్ దెబ్బతిందని రైతులు ఆరోపిస్తుండగా తూము నుంచి నీటి ప్రవాహం కోసం రైతులే గండికొట్టారని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది చేపట్టిన ఈ పనులు ఇలా మారడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే కాలువ లైనింగ్ పనులు దెబ్బతింటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు దృష్టిసారించి పనుల్లో నాణ్యత పాటించాలని రైతులు కోరుతున్నారు.

పనులు మా పరిధిలో లేవు

ఉత్తరకాలువ పనులు మా పరిధిలో లేవు. సబ్ డివిజన్ల వారీగా పనులు కేటాయించడం జరిగింది. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి.

-ఎస్వీ రావు, ఈఈ, సోమశిల జలాశయం

పనులు మందగమనం

సోమశిల ఉత్తర కాలువ పనులు చాలా కాలంగా జరుగుతున్నాయి. దీంతో జలాశయంలో నీరు సమృద్ధిగా ఉన్నా రెండవ పంట వేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా పనులు పూర్తి చేయాలి.

- తిరుపతినాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు

కలసి రండి.. అభివృద్ధి సాధిద్దాం

● ఎస్‌ఎంసీలు క్రియాశీలం కావాలి ● పూర్వ విద్యార్థుల పిలుపు

ఆత్మకూరు: విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల దుస్థితికి పూర్వ విద్యార్థులు స్పందించారు. తమను ఇంతటి స్థాయిని చేకూర్చిన పాఠశాలకు తిరిగి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు తలా ఓ చేయి వేశారు. పాఠశాల యాజమాన్య కమిటీలు తమతో కలసి వస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చని అంటున్నారు.

దళితులకు చదువు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో 1930లో ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ సెంటర్ సమీపంలో ఆది ఆంధ్ర పాఠశాల ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ పాఠశాలలో అన్ని వర్గాలవారు చదువుకుని ఉన్నత స్థితికి చేరారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 12 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే మిగిలారు. పాఠశాలలో కనీస వసతులు కొరవడ్డాయి. రాత్రి వేళల్లో పాఠశాల ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. ఈ దుస్థితిని గమనించిన పూర్వ విద్యార్థులు, డీవైఎఫ్ఐ నేతలు పాఠశాల ప్రాంగణం పరిశుభ్రతకు నడుంకట్టారు. ప్రాంగణంలో ఉన్న మద్యం బాటిళ్లను, ప్లాస్టిక్ గ్లాసులు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. పాఠశాల గదుల్లో బూజును దులిపారు. మౌలిక వసతుల మెరుగుదలకు తమవంతు చే యూత నందిస్తామని, అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీ స్పందించి, సహకరిస్తే పాఠశాలకు పూర్వవైభవం తెస్తామని చెబుతున్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న పూర్వవిద్యార్థులు

చైతన్యవంతం కావాలి



ఎస్‌ఎంసీ సభ్యులు తరచూ పాఠశాల సం దర్శిస్తే సమస్యలను ఎప్ప టికప్పుడు పరిష్కరించ డానికి వీలు కలుగుతుం ది. యాజమాన్య కమిటీ చురుగ్గా ఉంటే పాఠశాలల స్వరూపం మారుతుంది.

- లక్కు ప్రసాద్, ఉపాధ్యాయుడు

దళితుడిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ఆత్మకూరు: పట్టణంలోని వీధి వెంకటేశ్వర్లు అనే దళితుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి న్యాయం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు హక్కుల పరిరక్షణ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ సెంటర్ నుంచి దళిత ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అత్యాచారాలను నివారించేందరు చర్యలు చేపట్టాలన్నారు. వీధి వెంకటేశ్వర్లుపై దాడి చేసిన గంగినేని వెంకటేశ్వర్లునాయుడును రక్షించేందుకు అధికారులు ప్రయత్నిస్తుండడం బాధాకరమన్నారు. కమిటీ అధ్యక్షుడు జ్యోతి గురవయ్య, ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, కొప్పోలు డేవిడ్‌రాజు, వెండి వెంకటరమణ, ప్రధానకార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, కార్యదర్శి కొప్పోలు వెంకటేశ్వర్లు, తోడేటి మణి, ట్రెజరర్ వీధి వెంకటేశ్వర్లు, ఈశ్వాస్ ఎన్జీవో బి.శేషాద్రి, వైసీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, పలువురు దళిత నేతలు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

ఉదయగిరి: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ బుధవారంతో ముగిసింది. ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను బోధనలో అమలు చేయాలని ఎంఈవో పి.మోహన్‌రావు సూచించారు.

ఘనంగా గూటూరు జన్మదిన వేడుకలు

ఆత్మకూరు: నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి గూటూరు మురళీకన్నబాబు జన్మదిన వేడుకలను బుధవారం ఆత్మకూరు పట్టణంలో పలువురు టీడీపీ నేతలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఎస్‌ఆర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి భారీబాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ 100 పడకల వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఏఎస్‌పేట, చేజర్ల, ఆత్మకూరు మండలాల టీడీపీ మాజీ అధ్యక్షులు అబ్బూరి రమేష్‌నాయుడు, గోనుగుంట రాంబాబు, దావా పెంచలరావు, మాజీ మండల ప్రధానకార్యదర్శి గొర్ల రవి, ఏఎస్‌పేట మాజీ కో-ఆప్షన్‌సభ్యుడు షేక్ ఖాదర్‌బాషా, ఏఎంసీ డైరెక్టర్ వాకిచర్ల బాబు, ఏఎస్‌పేట సర్పంచు షేక్ సంధాని, కరటంపాడు ఎంపీటీసీ సభ్యుడు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, నేతలు తలచీరు సుబ్బరాయుడు, తలపనేని శ్రీనివాసులు, తెలుగుయువత నాయకులు మంతు వెంకటేశ్వర్లురెడ్డి, కరటంపాడు సర్పంచు దొరస్వామియాదవ్, టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగల్‌యస్దాని, బి.చిరువెళ్ళ, కరటంపాడు సర్పంచులు మంతు యానాదిరెడ్డి, వుంటా దొరస్వామి యాదవ్, కన్నబాబు వ్యక్తిగత కార్యదర్శి రామకృష్ణ, గంగా పద్మయ్య, ఓంకార్, తిరుపతినాయుడు, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గూటూరుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్రమంత్రులు

పొద్దుటూరులో...

నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో పొద్దుటూరులో బస చేసిన గూటూరు మురళీకన్నబాబు జన్మదిన వేడుకలు రాష్ట్ర మంత్రుల సమక్షంలో జరిగాయి. కన్నబాబు బర్త్‌డే కేక్ కట్ చేయగా రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, స్థానిక టీడీపీ నేతలు కన్నబాబుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

స్త్రీ నిధి రుణాలకు

వడ్డీ రాయితీ

సీతారామపురం: మండలంలోని అన్ని గ్రూపులు స్త్రీనిధి రుణాలను పూర్తిగా చెల్లిస్తామంటే వడ్డీలో రాయితీ కల్పిస్తామని స్త్రీనిధి మేనేజర్ మేరి పేర్కొన్నారు. ఆమె బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సంఘమిత్ర ఈసీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగతంగానైనా స్త్రీనిధి రుణాలు చెల్లించవచ్చన్నారు. అనంతరం ఏపీఎం వైనారూత్ మాట్లాడుతూ ఈవోల మార్పులు, చేర్పులు జరిగితే మండల సమాఖ్యలో కూడా ప్రక్షాళన చేస్తామన్నారు. హార్టికల్చర్ కింద 99 ఎకరాలు గుర్తించామని, 20 కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్, పశుగ్రాస క్షేత్రాలకు రంగం సిద్ధం చేశామన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు పరిధిలో 12 ఓడీ గ్రూపులకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేశాన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఓబమ్మ, రమణమ్మ, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే

ఉపాధ్యాయుల లక్ష్యం



మహిమలూరు: సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు: ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అంకితభావంతో పని చేస్తారని అనంతరాయునియేని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి హజరత్తయ్య పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సొంత నిధులతో విద్యార్థులకు పలకలు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మహిమలూరు మెయిన్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుడు నారయ్య, ఆర్.వెంకటేశ్వరురెడ్డిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.మాల్యాద్రి, ఉపాధ్యా యులు కె.రవీంద్ర కుమార్, రఫీ, వెంకటేశ్వర్లు, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



మర్రిపాడు: ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఈవో

సంగం: మక్తాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీరాం ప్రసాద్‌ను బుధవారం గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఆయన మక్తాపురం పాఠశాల నుంచి అనసూయనగర్ పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బుజ్జమ్మ, ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ అజయ్ బాబు, ఉపాధ్యాయులు గంగాధర్, అరుణ, హేమంత్‌కుమార్, స్థానికుడు భీమతాటి వెంకయ్య తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీరామ్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మర్రిపాడు: పెగళ్ళపాడు ఎస్టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయుడు పని చేస్తున్న వెంకటయ్య బదిలీ కావడంతో బుధవారం ఆయనను ఉపాధ్యాయులు, కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. దీంతో పాటు ఎంఈవో సత్యనారాయణ ఆయన సేవలను కొనియాడారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

గూడూరు(రూరల్): మండలంలోని కుందకూరు, గొల్లపల్లి, పుట్టంరాజురాజు కండ్రిగ, కొమ్మనేటూరు, చెమిర్తి గ్రామాలలోని పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బుధవారం తిప్పవరప్పాడు గ్రామానికి చెందిన బత్తల సుబ్బారెడ్డి దాతృత్వంతో నోటు పుస్తకాలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బత్తల సుబ్బారెడ్డి, క్లబ్ కార్యదర్శి జీ చంద్రశేఖర్, కోశాధికారి కడివేటి చంద్రశేఖర్, వెంకటేశ్వరరాజు, హెచ్ఎం లుసుధీర్, జావేద్‌బాషా, ఎస్‌దాన్, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

గూడూరు(టౌన్): మండలంలోని మేగనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బయోమెడ్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి యాదగిరి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవులు, గోపాల్, మణి, ముత్యాలయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'ఆదిశంకర'లో ఓరియెంటేషన్ కార్యక్రమం

గూడూరు: స్థానిక ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి ఎంబీఏ డిపార్ట్‌మెంటు హెడ్ సుజా నాయర్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధితోపాటు నిబద్ధత, సరైన దృక్పథం ఉంటే విజయం సాధిస్తారన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణ పాల్గొన్నారు.

టంగుటూరికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న బ్రాహ్మణసేవా సంఘం నాయకులు

గూడూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం 146వ జయంతి సందర్భంగా బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక మాళవ్యనగర్‌లోని కార్యాలయంలో టంగుటూరు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణసేవా సంఘం అధ్యక్షుడు చలపతిరావు, నాథబ్రహ్మం, అనిమెళ్ల శివకుమార్, శ్రీనివాసులు, శ్రావణ్‌కుమార్, సోలకుమార్, బాలసుందరస్వామి పాల్గొన్నారు.

చిల్లకూరు: పారిచెర్లపాళెం ఉన్నత పాఠశాలలో టంగుటూరు ప్రకాశం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రమోహన్‌రావు, వీవీ కుమార్, కళ్యాణి పాల్గొన్నారు.

నేడు న్యాయవాదుల విధులు బహిష్కరణ

గూడూరు(టౌన్): రాష్ట్ర హైకోర్టు కేసుల విషయమై 2012లో ఇచ్చిన సర్క్యులర్ పునఃసమీక్షించాలని న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు గూడూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీకృష్ణ అన్నారు.

నైపుణ్యాలపై దృష్టి పెట్టండి

కోట: విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కోఆర్డినేటర్లు శైలాష్, శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో బుధవారం డిగ్రీ విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక్కరోజు శిక్షణ జరిగింది. ఈ శిక్షణను విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ ప్రారంభించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

దుగరాజపట్నం(వాకాడు): మండలంలోని దుగరాజపట్నం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న వారిని ఎంఈవో బాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు కిషోర్ (కొండూరు), లీలావతి (సంగం)ు, కృష్ణవేణి (కొండాపురం)కు బదిలీపై వెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు దోసకాయల కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో బాబు

రుణాలు సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే



గూడూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం



చిల్లకూరు: ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో



వాకాడు: ఇంటర్వ్యూకు హాజరైన లబ్ధిదారులు

గూడూరు: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక సీఎస్ఎం పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా అర్హులైన వారికి సబ్సిడీ రుణాలను అందజేసే ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు టీడీపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన, వైస్ చైర్మన్ శీలం కిరణ్‌కుమార్, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అంబేద్కర్, సీనియర్ కౌన్సిలర్లు పులిమి శ్రీనివాసులు, బాలిబోయిన రమేష్, షంషీర్, మస్తానమ్మ, విజయమ్మ, నాయకుడు కొండూరు కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి, పిట్టి నాగరాజు, ఎంపీడీవో భవాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

చిల్లకూరు: స్థానిక మండల కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు చెంది రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఎంపీడీవో విజయేంద్రకుమార్, ఎంపీపీ రమాదేవి, జన్మభూమి కమిటీ సభ్యులు, ఆయా బ్యాంకు మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య, యనమల ప్రభాకర్, అన్నం మునిశేఖర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



కోట: ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

వాకాడు: వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రాయితీ రుణాలకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 1,170 మంది లబ్ధిదారులకు గాను 720 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో ప్రమీలరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రుణ కమిటీ సభ్యులు ఎంపీపీ పాపారెడ్డి సునీతమ్మ, దువ్వూరు మధుసూదనరెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కోట: వివిధ కార్పొరేషన్ల నుంచి రుణాలు పొందేందుకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపులకు సంబంధించి మండలానికి 150 యూనిట్లు మంజూరు కాగా 1,100 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 700 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రసాద్‌గౌడ్, వంజివాక, తిన్నెలపూడి సర్పంచులు దీప, శ్రీనివాసులు, రుణ కమిటీ సభ్యులు దారా సురేష్, మధుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలు వినియోగించాలి

గూడూరు(టౌన్): వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు మట్టి వినాయక ప్రతిమలు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని టీడీపీ నాయకుడు మనపాటి రవీంద్ర, జెవీవీ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక టవర్‌క్లాక్ కూడలిలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల వాడకంపై అవగాహన కల్పిస్తూ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలలో రసాయనిక పదార్థాలు ఉండటం వలన నిమజ్జన సమయంలో నీటిని కలుషితం చేస్తాయన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. జెవీవీ ఆధ్వర్యంలో వినాయక చవితి నాడు మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగరాజు, రామ్మోహన్‌రావు, కృష్ణారావు, మహీధర్, బాబు, ఇబ్రహీం, గోపీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న జేవీవీ నాయకులు

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పర్యావరణ పరిరక్షణకై వినాయకచవితి నాడు మట్టి వినాయక ప్రతిమలను వినియోగిద్దామని మైఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాహుల్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం మట్టి విగ్రహాలను పూజిస్తామని విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టో ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రేవతిదేవి, హరి, విష్ణు, మోహన్, హర్ష, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీలు గ్యాస్ వినియోగించాలి

కోట: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు గ్యాస్ వినియోగించాలనిలని ఎంఈవో ఎం. వెంకటసునీల్ అన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం తీరుతెన్నులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలో కట్టేలతో వంట చేయరాదన్నారు. గ్యాస్ కన్షెన్‌ల మంజూరుకు తక్షణం ప్రతిపాదనలు పంపాలన్నారు. పాఠశాలకు యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీపై జాబితా తయారు చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో సునీల్

పర్యావరణాన్ని కాపాడుదాం

జాంధ్రపేట(వాకాడు): పర్యావరణాన్ని కాపాడటంలో చెట్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయని కోట మండలం విద్యానగర్‌కి చెందిన ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ శ్రీహరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జాంధ్రపేటలో ఎన్ఎస్ఎస్ మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా వీధుల్లో వంద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలతో మానవ మనుగడకు అవసరమయ్యే విధానాలపై గ్రామస్థులకు అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన శ్రీనివాసులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న శ్రీహరిరెడ్డి

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	వివేకం
సుందరమహల్:	జయ జానకి నాయక
సీవీ :	ఫిదా
సంగం:	లై

కోట

ఆర్ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	జయ జానకి నాయక
అరుణ:	నేనే రాజు నేనే మంత్రి

తపాలా ఉద్యోగుల సమ్మె

గూడూరు(రూరల్): పోస్టల్ ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం బుధవారం పోస్టల్ ఉద్యోగులు సమ్మెకు దిగారు. స్థానిక ప్రధాన పోస్టాఫీస్ వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి పురుషోత్తం మాట్లాడుతూ కాంటిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పదవీ విరమణ సమయంలో ఉద్యోగస్థులు పొందే వేతనంలో 50 శాతం పెన్షన్‌గా ఇవ్వాలన్నారు. తపాలా శాఖలో ఖాళీలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

వరదొస్తే ముప్పే..!



ముంపు గ్రామాలకు సహాయక చర్యలు అందించేందుకు బోటులో వెళుతున్న పోలీసులు(ఫైల్)

- 11 గ్రామాలకు రాకపోకలు బంద్
- నీరు తగ్గేంత వరకూ బోట్లే ఆధారం
- ఉపయోగపడని తుఫాన్ షెల్టర్లు
- శాశ్వత చర్యలు శూన్యం
- నవంబరు అంటేనే ప్రజల్లో భయం

అవన్నీ మారు మూల సముద్ర తీర ప్రాంతాలే. వరదొస్తే ఆ గ్రామాలకు ముప్పే.. నవంబర్ నెల వస్తోందంటే జిల్లా ప్రజల్లో తుపాను భయం రగులుతోంది. ఒక వేల తుపాన్లు సంభవిస్తే సుమారు 11 గ్రామలు జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. జనజీవనం స్తంభిస్తోంది. రాకపోకలుండవ్. ఏదైనా ఆపద జరితే ప్రమాద భరిత ప్రయాణం సాగించాల్సిందే తప్ప సాధారణ రాకపోకలు జరగవు. నీరు పూర్తిగా తగ్గేంత వరకు బోట్ల ఆధారంగా ప్రయాణించాల్సిందే. అధికారులు సైతం సహాయక చర్యలు చేపట్టాలంటే బోట్లే ఆధారం. గ్రామాల్లో నిర్మించిన తుపాను రక్షిత భవనాలు శిథిలమై పనికిరాకుండా ఉండటంతో అవి ఆసరా ఇవ్వవు. దీంతో రేయింబవళ్లు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఈ గ్రామాల ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించడానికి పాలకులు చేసిన ప్రకటనలు నీటిమీద రాతాల్లా మారాయి. ఇప్పటి వరకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రానున్న నవంబర్‌ను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే భయంతో వణుకుతున్నారు. - వాకాడు

జిల్లాలో వరదలతో ముంపునకు గురయ్యే మండలాల్లో వాకాడు ప్రధానమైనది. సముద్రతీర ప్రాంతం కావడంతో వరద తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఆ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం కూడా ఈ మండలంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. వరదలు సంభవిస్తే గంగనపాళెం, జెమీన్‌కొత్తపాళెం, వాలమేడు, పామంజి, తూపిలి, తూపిలిపాళెం, అందలమాల, కొండూరు, ఉప్పరపాళెం, జువ్వినట్టు, బూడిదలవాగు గామాలను వరదనీరు చుట్టుముట్టి రాకపోకలు నిలిచిపోతాయి. ఈ 11 గ్రామాల్లో జనజీవనం స్తంభిస్తోంది. జలదిగ్బంధంలో చిక్కుకున్న ప్రజల ఆర్తనాదాలు మిన్నంటుతాయి. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న ఈ గ్రామల ప్రజలకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టే దిశగా అధికారులు, పాలకులు ఇప్పటి వరకు దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఈ క్రమంలో గ్రామాలను నీరు తగ్గేంత వరకూ ఆయా గ్రామాలకు బోట్లు, పడవలు ద్వారా వెళ్లి భోజన, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఇది ప్రతిసారీ వరదలు వచ్చినప్పుడు జరిగే తంతే అయినప్పటికీ ఎవరూ దీనిపై చర్యలు చేపట్టిన పాపానపోలేదు. అదేవిధంగా గంగనపాళెం, వాలమేడు, తూపిళిపాళెం, అందలమాల ప్రాంతాల్లో 1986లో అప్పటి రెవెన్యూశాఖ మంత్రి నల్లపరెడ్డి శ్రీనువాసులురెడ్డి తుఫాన్ షెల్టర్లను నిర్మించారు. ప్రస్తుతం అవి పూర్తిగా శిథాలావస్థకు చేరి పనికిరాకుండా పోయాయి. వాటిల్లో తలదాచుకోవడానికి కూడా ఈ ప్రాంతాల ప్రజలకు అవకాశం లేదు. దీంతో వర్షాకాల సమయాల్లో బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసాలు జిల్లాకు వరదల కాలంగా చెప్పుకోవచ్చు. ప్రధానంగా ప్రతి ఏటా జిల్లాను నవంబరు మాసం హడలెత్తిస్తోంటోంది. వరదల కాలం సమీపిస్తోండటంతో ఈ ప్రాంత ప్రజల్లో ఆందోళన నెలకొంటోంది.

కాజ్‌వేలతో అవస్థ

మండలంలో 11 ముంపు గ్రామాల్లో సుమారు 4 వేలుకు పైగా జనాభా నివశిస్తున్నారు. ఈ గ్రామాలకు రోడ్డు మార్గాలు ఉన్నా బాలిరెడ్డిపాళెం, గంగనపాళెంకి మధ్యలో ఉన్న స్వర్ణముఖి కాజ్‌వే 5 అడుగుల ఎత్తు మాత్రమే ఉండటంతో వర్షాకాలంలో కాజ్‌వేపై మరో 5 అడుగుల మేరకు వరద ప్రవహిస్తోంది. దీంతో ఆ మార్గంలో ఉన్న గంగనపాళెం, వాలమేడు, జమీన్‌కొత్తపాళెం, అందలమాల ప్రాంతాలు ముంపునకు గురవుతోన్నాయి. అలాగే గూండ్లు గిరిజన కాలనీకి తూపిలి మార్గ మధ్యలో ఉన్న కాజ్‌వే, దుగరాజపట్నం ప్రధాన రహదారి నుంచి మారెమ్మ దేవాలయం మీదుగా కొండూరుకు వెళ్లే మార్గ మధ్యలో రొయ్యల చెరువుల వద్ద, కొండూరు నుంచి అందలమాల, తూపిలిపాళెం వెళ్లే మార్గ మధ్యలో కొండూరు వద్ద, బూడిదలవాగు నుంచి కొండూరు మార్గంలో వంతెనల వద్ద వరద నీటి ప్రవాహం అధికంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో వరద ప్రవాహం ఉధృతం కావడానికి గంగనపాళెం వద్ద ఉన్న స్వర్ణముఖి కాజ్‌వేనే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. వరదొస్తే జలదిగ్బంధంలో చిక్కుకుంటున్న ఈ గ్రామాల్లో వరద ప్రవాహంలో కొట్టుకుపోయినవారు, రవాణా మార్గం లేక అనారోగ్యంతో వైద్య సేవలు అందక మృతి చెందిన వారు పదుల సంఖ్యలో ఉండగా, వరద ప్రవాహానికి బలైన పశువులు, మూగజీవాలు వందల సంఖ్యలో ఉన్నాయి.

తొలగించని ఇసుక మేటలు

2015లో వచ్చిన వరదలకు పొలంలో ఏర్పడ్డ ఇసుకమేటలను ఇప్పటి వరకు రైతులు తొలగించలేదు. మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకూ ప్రభుత్వం వరద పరిహారం అందించలేదు. వరదల సమయంలో మంత్రులు, జిల్లా అధికారులు ఉరుకులు, పరుగులతో ఇక్కడికి చేరుకోవడం, తాత్కాళిక సహాయక చర్యలు చేపట్టడంతోనే సరిపెడుతున్నారే కానీ శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఈ క్రమంలో వారు చేసిన వాగ్దానాలు బుట్టదాఖలుగానే మిగులుతున్నాయి. ఈ క్రమంలో రైతాంగం పూర్తిగా ఇబ్బందులకు గురవుతోన్నారు.



బూడిదలవాగు వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు (ఫైల్)

నివేదికలు కాగితాలకే పరిమితం

బాలిరెడ్డిపాళెం-గంగనపాళెం మధ్యంలో స్వర్ణముఖి కాజ్‌వేపై ర్యాంపు ఏర్పాటు చేయాలని, పూర్తిగా కాజ్‌వేని తొలగించి వంతెన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు గతంలో ఎన్నో సార్లు నివేదికలు సిద్ధం చేసి, సర్వేలు కూడా చేశారు. అవన్నీ కాగితాలకే పరిమితమవడంతో ఇప్పటి వరకు ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. దీంతో రానున్న వర్షాకాలం దృష్ట్యా ఎదుర్కోవాల్సిన సమస్యలపై ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



అనారోగ్యానికి గురైన మహిళను వరదనీటిలో తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు(ఫైల్)

వర్షాకాలం అంటేనే భయం



ప్రతి ఏటా నవంబరులో వరదలు రావటం పరిపాటి. వరదలు వచ్చిన ప్రతి సారీ గంగనపాళెం కాజ్‌వే వద్ద ముంపునకు తగిన చర్యలు చేపట్టకపోవడంతో స్వర్ణముఖిని ఆనుకుని ఉన్న మా గ్రామాలు వరద ముంపునకు గురవుతున్నాయి. దీంతో వర్షాకాలంలో ఏం జరుగుతుందోనని భయబ్రాంతులకు గురవ్వాల్సిందే. - పెద్ద పెంచలయ్య

ర్యాంపు ఏర్పాటు చేయాలి



మా గ్రామాలు వరద నీటిలో చిక్కుకునేందుకు గంగనపాళెం కాజ్‌వేనే ప్రధాన కారణం. ప్రతి సారీ వరద నీరు ఈ మార్గం ద్వారా మా గ్రామాలను ముంచెత్తుతుంది. అధికారులు, నాయకులు వస్తున్నారే కానీ, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదు. ఈ ప్రాంతంలో ర్యాంపు ఏర్పాటు చేసి ప్రజలను కాపాడాలి. - ఉదయ్

రైతులకు తీరని నష్టం



గతంలో కురిసిన తుపాన్లకు వరద నీరు ఉధృతం కావడంతో లోతట్టు గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకుపోగా వందలాది ఎకరాల రొయ్యల సాగు సముద్రంపాలు అయింది. వేలాది ఎకరాలు పంట పొలాలు ఇసుకమేటలకు గురయ్యాయి. అధికారులు, నాయకులు ఎలాంటి చర్యలు చేపట్టక రైతులకు తీరని నష్టం కలిగింది. - నెల్లిపూడి కోటయ్య, రైతు

కల్తీ చేస్తే క్రిమినల్ కేసులు



నిల్వ చకోడీలను పారవేస్తున్న ఫుడ్ఇన్‌స్పెక్టర్

కోట: వ్యాపారులు ఆహార పదార్థాల్లో రంగులు కల్తీ చేస్తే క్రిమినల్ కేసులు పెడుతామని జిల్లా గెజిట్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బీ శ్రీనివాస్ హెచ్చరించారు. కోటలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎస్‌కేబీ కూల్‌డ్రింగ్ షాపును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులోని శీతల పానియాల్లో రంగులు కలుపుతున్నారని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీ చేసి కొన్ని శీతలపానియాల శ్యాంపిల్స్ సేకరించారు. అదేవిధంగా బస్టాండ్ సమీపంలోని బేకరీని తనిఖీ చేశారు. రంగులు కలిపిన చకోడీలు బేకరీలో ఉండడంతో యజమానిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిల్వఉంచిన ఆ చకోడీలను విక్రయించరాదంటూ యజమానిని హెచ్చరించారు. అనంతరం పట్టణంలోని పలు షాపులలో శ్రీనివాస్ ఆకస్మిక దాడులు నిర్వహించారు.

భూసార పంటలు సాగుచేసుకోవాలి

చిల్లకూరు: ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో రైతులు భూసార పంటలు సాగు చేసుకోని భూసారం పెంచుకోవాలని వ్యవసాయశాఖ ఏవో రమణ అన్నారు. బుధవారం మండలంలోని అన్నంబాక, తొణుకుమాల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, చెంచు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి

కాశీపురం(వాకాడు): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని బుధవారం మండలంలోని కాశీపురం ప్రాథ మిక పాఠశాలో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం జాలది కిషోర్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు సేవలను కొనియాడారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి ఉండాలి

కోట: గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు జరిపే ముందు పోలీసుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎస్ఐ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఉత్సవాలకు సంబంధించి ఎక్కడా బలవంతపు వసూళ్లు చేయకూడదన్నారు. ప్రజలకు హానికలిగించే విధంగా చర్యలు చేపట్టరాదన్నారు. మైక్‌సెట్లు, అశ్లీల ప్రదర్శనలు చేయరాదన్నారు.

నెలాఖరుకల్లా వంట గ్యాస్ అందిస్తాం

చిల్లకూరు: మండలంలోని ప్రతి పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు నెలాఖరుకల్లా వంట గ్యాస్ అందజేస్తామని ఎంఈవో మధుసూధన్‌రావు అన్నారు. బుధవారం స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వంట గ్యాస్ పంపిణీ ప్రారంభమైందన్నారు. అనంతరం స్వచ్ఛ విద్యాలయపై అవగాహన కల్పించారు.

రైతులకు అవగాహన సదస్సు

గూడూరు(రూరల్): మండలంలోని వెందోడు, కాండ్ర గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగమోహన్‌రావు, టీడీపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లురాజు, సుధాకర్, శివయ్య, శివప్రసాద్ పాల్గొన్నారు

కోర్టు విధులు బహిష్కరణ

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో నాయుడుపేట పట్టణ బార్ అసోసియేషన్ కార్యదర్శి పార్థసారధిరెడ్డి మాట్లాడుతూ పెళ్లకూరు ఎస్సై న్యాయవాదుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని చెప్పారు. ఇందుకు నిరసనగా విధులను బహిష్కరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై సీఐకి కూడా వినతిపత్రం సమర్పించామని చెప్పారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఎస్సైకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ న్యాయవాదులు ఆందోళన కొనసాగించారు.

ఆంధ్రుల ఆత్మగౌరవం.. ఆంధ్రకేసరి




ప్రకాశం పంతులు పటానికి నివాళులు అర్పిస్తున్న రెవెన్యూ డివిజనల్ సిబ్బంది, ఎంపీడీవో, తదితరులు

నాయుడుపేట : ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు వింటేనే ఆంధ్రుల ఆత్మగౌరవం ఉప్పొంగుతుందని నాయుడుపేట రెవెన్యూ డివిజనల్ పరిపాలనాధికారి రవికుమార్ అన్నారు. నాయుడుపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివయ్య ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశంపంతులు ఆగస్టు 23వ తేదీ 1872వ సంవత్సరంలో జన్మించారన్నారు. గోపాలకృష్ణయ్య - సుబ్బమ్మల సంతానమైన ప్రకాశం కుటుంబం నాయుడుపేట ప్రాంతానికి వలసవచ్చారన్నారు. ఈ క్రమంలో నాయుడుపేటలోని బోర్డ్ స్కూల్‌లో టంగుటూరి ప్రకాశం విద్యను అభ్యసించారని చెప్పారు. తమిళనాడు ఉమ్మడిరాష్ట్రం నుంచి ఆంధ్రరాష్ట్రం వేరు పడటంతో క్రమంగా బోర్డ్ స్కూల్, జనరల్ స్కూల్‌గా తరువాత టంగుటూరి ప్రకాశంపంతులు ప్రభుత్వ పాఠశాలగా ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిందన్నారు. ఆంధ్రరాష్ట్రంలోని కర్నూలు రాజధానిలో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం సేవలు ఎనలేనివని కొనియాడారు. నేటి తరం యువత ఆయన ధైర్యసాహసాలను గుర్తించుకోవాలన్నారు.

ఆయా కార్యక్రమాల్లో సివిల్ సప్లయ్ డీటీ రవికుమార్, ఆర్ఐ గోపీనాథ్‌రెడ్డి, రాగిణి, మణి, ఆనంద్, మురళీకృష్ణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..



స్కూల్ ముందు ఆందోళన చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేటలో అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఏబీవీపీ నాయుడుపేట శాఖ నాయకులు తెలిపారు. స్థానిక వెంకటేశ్వరపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఎదుట ఏబీవీపీ కార్యకర్తలు బుధవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు అనుమతులు లేని పాఠశాలలను తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ సభ్యులు మనోజ్‌కుమార్, నాగభూషణం, తరుణ్, సందీప్, చాన్‌బాషా, అఖిల్, భార్గవ్, శరత్‌కుమార్, జశ్వంత్, శివకుమార్, జగన్నాథ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న రాజారెడ్డి

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట మండలం కలిపేడు గ్రామానికి చెందిన పల్లం చెంగయ్య కుటుంబసభ్యులకు సీఎం సహాయనిధి నుంచి వచ్చిన 5.25 లక్షల రూపాయల చెక్కును టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి బుధవారం అందజేశారు. ఎముకలవ్యాధికి గురైన చెంగయ్య చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నాడు. వైద్యఖర్చులు 12 లక్షల రూపాయలు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద అయిన చెంగయ్యకు మంత్రి నారాయణ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కామిరెడ్డి రాజారెడ్డి 5.25 లక్షల రూపాయలను వచ్చేవిధంగా చర్యలు చేపట్టారు. ఈ చెక్కును వారి కుటుంబసభ్యుడైన మస్తానయ్యకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు అవధానం సుధీర్, టీడీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, తిరుపాల్, విజియల్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కో-ఆర్డినేటర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

నాయుడుపేటరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నవచైతన్య వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌లో చేపట్టే కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా మండల కోఆర్డినేటర్లు కావాలని ఆ సంస్థ జనరల్ మేనేజర్ మునెయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్త్రీ, పురుషులు 18 నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగి 10వ తరగతి నుంచి డిగ్రీవరకు చదివినవారు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. 9701273584, 9866557163కు సంప్రదించవచ్చన్నారు.

లైంగికదాడి కేసులో నలుగురిపై కేసు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట మండలం మేనకూరులో ఓ బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు నాయుడుపేట ఎస్ఐ రవినాయక్ తెలిపారు. మేనకూరు గిరిజన కాలనీకి చెందిన జడల అంకయ్య, బండి శ్రీను, జడల విష్ణు, ఈగా శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రెండోరోజు ఆరాధన మహోత్సవాలు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట జువ్వలపాళెం కట్టమీద వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనమహోత్సవాలలో భాగంగా రెండో రోజైన బుధవారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు జరిగాయి. స్వామివారికి కలశస్థాపన, ప్రత్యేక అభిషేకాలు, పిండిదీపాలు, స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి ప్రత్యేక భజనలతో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, నవీన్, వెంకటేశ్వర్లు, చెంగాళమ్మ భక్తి బృందం పాల్గొన్నారు.

దివ్యాంగుల్ని ఆదుకోవాలి

కోవూరు: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల్ని ఆదుకోవాల్సిందిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఆవుల నాగేంద్ర కోరారు. స్థానిక వియానీహోమ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్య, ఉపాధి, రక్షణ రంగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాల్సిందిగా కోరారు. దివ్యాంగులతో కమిటీల్ని నియమించి అభివృద్ధి కార్యక్రమాల్ని చేపట్టాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వియానీహోమ్ నిర్వాహకులు మెట్టీ కల్పన, రమ, చిట్టికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

నాయుడుపేట

సీఎస్‌తేజ : జయ జానకి నాయక
మురారి : ఫిదా
శ్రీవెంకటేశ్వర : నేనే రాజు..నేనే మంత్రి

సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి : జయ జానకి నాయక
ఎన్‌వీఆర్ : నేనే రాజు..నేనే మంత్రి

గ్రామీణులకు చేరువగా బ్యాంకు సేవలు

● ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ మురళీమోహన్



మాట్లాడుతున్న మురళీమోహన్

నాయుడుపేటరూరల్ : ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు గ్రామ గ్రామాన ఇండియన్ బ్యాంక్‌శాఖలను విస్తరింపచేస్తున్నట్లు ఆ బ్యాంక్ చీఫ్ మేనేజర్ మురళీమోహన్ తెలిపారు. నాయుడుపేట ఇండియన్ బ్యాంక్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని 2,695 ఇండియన్ బ్యాంక్ శాఖల్లో 3లక్షల 25వేల కోట్ల వ్యాపార లావాదేవీలు కలిగి ఉన్నాయని అన్నారు. మొబైల్ బ్యాంకింగ్, నెట్‌బ్యాంకింగ్ ఇండియన్ బ్యాంక్ అనేక సేవలు అందిస్తుంది. స్థానిక ఇండియన్ బ్యాంక్ వ్యాపార లావాదేవీలు ప్రముఖంగా ఉండటంతో ఈ శాఖను ఉన్నతశాఖగా గుర్తింపు లభించిందన్నారు. తద్వారా ఈ శాఖలోనే గృహ, వాహన, వ్యక్తిగత లోన్‌లు ఇక్కడే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 2018 జనవరి 31 వరకు గృహ లోన్‌ల మీద ప్రాసెసింగ్ చార్జీలు ఉండవని ఆయన తెలిపారు. పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలను మంజూరు చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యంగా ఇండియన్ బ్యాంక్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంక్ ఏబీఎం వై. నాగమణి, అసిస్టెంట్ మేనేజర్ టి. ప్రభంజన్, వ్యాపారవేత్తలు జలదంకి మధుసూధన్‌రెడ్డి, పూనాటి తిరుమలనాయుడు, దాసరి ప్రభాకర్‌నాయుడు, బాలాజీరెడ్డి, పసుపులేటి రాజాబాబు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ



పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న సుమతి

తడ : బైక్‌పై వెళ్తున్న మహిళ మెడలోనుంచి దొంగలు బంగారు గొలుసు తెంపుకెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. సూళ్లూరుపేట నాగరాజపురానికి చెందిన ఎ. సుమతి తన భర్తతో కలసి బైక్‌పై బుధవారం చిత్తూరు జిల్లా పిచ్చాటూరులో ఓ కార్యక్రమానికి హాజరై సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. మార్గ మధ్యలో చేనిగుంట రిలయన్స్‌పెట్రోలు బంకుకు సమీపం జాతీయ రహదారిపై వీరి బైక్ వెళ్తుండగా అదే దారిలో పల్సర్ బైక్‌పై ఈ దంపతులను అనుసరిస్తూ వచ్చిన ముగ్గురు సుమతి మెడలో ఉన్న 3 సవర్ల బంగారు సరుడును లాక్కొని వెళ్లిపోయారు. దీంతో దిగ్భ్రాంతికి గురైన దంపతులు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల సృజనకు తరగతి గదుల్లో అవకాశం కల్పించాలి

నాయుడుపేట : ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధనతోపాటు విద్యార్థుల సృజనకు ఎక్కువ అవకాశం కల్పించాలని ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ పాండురంగారావు అన్నారు. నాయుడుపేట మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండల పరిధిలోని తెలుగు, సైన్స్, మ్యాథ్స్, సోషల్ బోధించే ఉపాధ్యాయులకు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ పాండురంగారావు ఉపాధ్యాయులకు బోధనలో పలు సూచనలను అందజేశారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశ బోధనలకే పరిమితం కాక విద్యార్థిలోని భావవేశ అంశాలను వెలుగులోకి తెచ్చేందుకు చొరవచూపాలన్నారు. ముఖ్యంగా పాఠ్యాంశానికి అనుబంధంగా ఉన్న పలు అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా చేసి వారిలోని సృజనకు అవకాశం కల్పించాలన్నారు. అప్పుడే విద్యార్థులు పాఠ్యాంశాలను కష్టంతోకాక ఇష్టంతో చదువుతారని తెలిపారు. నేషనల్ అచ్యూవ్‌మెంట్ సర్వే సెప్టెంబరు, అక్టోబరులో నిర్వహించే అవకాశం ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులను సర్వేకు సంసిద్ధత చేయాలని సూచించారు. నాయుడుపేట ఎంఈవో నలమాకుల శ్రీనివాసులు, తెలుగు జిల్లా రిసోర్స్ పర్సన్ పండిట్ జి. వెంకటేశ్వర్లు, తదితరులు ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి
12
సూళ్లూరుపేట
గురువారం, 24 ఆగస్టు 2017
సూళ్లూరుపేట । తడ । దొరవారిసత్రం । పెళ్లకూరు । ఓజిలి । చిట్టమూరు

రైతు బజారు ఏర్పాటు చేయాలి

నాయుడుపేటరూరల్ : పట్టణంలోని ఎల్ఏసాగరంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని నాయుడుపేట రెవెన్యూ డివిజన్ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు నాయుడుపేట బార్ అసోసియేషన్స్ కార్యదర్శి వెందోటి పార్థసారధిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమీప మండలాల్లో కూరగాయాలను సాగుచేసి నాయుడుపేట పట్టణంలో విక్రయిస్తుంటారు. అయితే ఒకే దగ్గర ఎల్ఏసాగరంలో రైతు బజారును ఏర్పాటు చేస్తే కూరగాయాలు పండించే రైతులకు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు.



అమ్మకానికి బుజ్జి గణపయ్యలు

చవితి సందడి ప్రారంభం

● భారీ విగ్రహాలతో ఉత్సవాలకు ఏర్పాట్లు

సూళ్లూరుపేట : వినాయక చవితి సందడి మొదలైంది.. సూళ్లూరుపేట పట్టణంలో వినాయక చవితి మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి సెంటర్‌లో వినాయక ప్రతిమలను స్థాపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్క సూళ్లూరుపేట పట్టణంలోనే సుమారు 40 సెంటర్లల్లో వినాయక ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

షార్ బస్టాండ్ వద్ద : సూళ్లూరుపేటలోని షార్ బస్టాండ్ వద్ద గణేష్ ఉత్సవకమిటి వినాయక చవితి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. 25వ తేదీ శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. 28వ తేదీ గణేష్ నిమజ్జనం నిర్వహించనున్నారు. ఈ ఐదు రోజులపాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఈ ప్రాంతానికి చెందిన పలువురు ప్రతిభావంతులను సన్మానించ నున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బైరి పార్థసారధిరెడ్డి వెల్లడించారు. తొలిరోజు శుక్రవారం సినీ నేపథ్యగాయకులు సురేష్, స్వరగోపురం ఆర్కెస్ట్రా పాటకచ్చేరి నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆరోజు మారీషస్ క్రికెట్ లీగ్‌లో ప్రతిభచూపిన సూళ్లూరుపేట క్రీడాకారుడు శ్రీహరికోట మస్తాన్‌ను సన్మానించనున్నారు. శనివారం నెల్లూరు షార్స్ ఈవెంట్స్ ఆర్కెస్ట్రా పాటకచ్చేరి జరుగనుంది. 27 ఆదివారం నెల్లూరు శక్తి ఈవెంట్స్‌చే పాటకచ్చేరి జరుపనున్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత వాసి ప్రముఖ పాత్రికేయులు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాయలసీమ ఇన్‌చార్జ్, ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ఎం ఉమామహేశ్వరరావుకు పౌరసన్మానం జరుపనున్నారు. 28వ తేదీ సోమవారం సప్తస్వర ఆర్కెస్ట్రా, సినీ గాయకులు రాము బృందంచే సంగీత విభావరి జరుగనుంది. ఈ సందర్భంగా బిట్స్‌పిలానీలో సీటు సాధించిన లవిశెట్టి చెరిత్ తల్లిదండ్రులు లవిశెట్టి శ్రీనివాసులు-కృష్ణవేణులకు సన్మానం జరుపనున్నారు. చివరి రోజు 29 మంగళవారం పెద్ద ఎత్తున గ్రామోత్సవం నిర్వహించి గణేష్ నిమజ్జనం నిర్వహించనున్నారు. 23 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవ కమిటీ ఇక్కడ ఉత్సవాలను నిర్వహిస్తుంది.

పీర్లచావడి సెంటర్ వద్ద.. : సూళ్లూరుపేట పీర్లచావడి సెంటర్‌లో గణేష్ ఉత్సవాలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని 25 అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. మాజీ జడ్పీటీసీ మారిబోయిన పాండురంగయ్యాయాదవ్ ఆధ్వర్యంలో 25 సంవత్స రాలుగా పీర్లచావడి సెంటర్‌లో గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.



పీర్లచావడి వద్ద 25 అడుగుల భారీ బొజ్జ గణపయ్య ప్రతిష్ఠకు ఏర్పాట్లు

అధ్వానంగా మున్సిపాలిటీ

● ఎమ్మెల్యే కిలివేటి అసంతృప్తి

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మున్సిపాలిటీ రోజురోజుకు అధ్వానంగా తయారవుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన 'ఆచార్య ఇదేమి రోడ్డయ్యా..!' కథనంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం సూళ్లూరుపేటకు విచ్చేసి కమిషనర్ రాజ గోపాల్‌రావుతో కలసి ఆత్రేయ రోడ్డును పరిశీలించారు. రోడ్లు ఇలా ఉంటే అందరికి అవమానమే అన్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి రోడ్లు ఎన్ని ఉన్నాయన్నవి తనకు తెలపాలని ఆదేశించారు.

షార్ చేయూతతో అభివృద్ధి చేసుకుందాం : సూళ్లూరుపేట అభివృద్ధికి షార్ సుముఖంగా ఉందని ఏడాదికి 10 కోట్లు ఖర్చు పెట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ వారిని ఉపయోగించుకోవడం లేదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. పట్టణంలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని షార్ ఉన్నతాధికారులకు తెలిపి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ మున్సిపాలిటీకి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించినా వెంటనే డిప్యూటేషన్‌పై ఆత్మకూరుకు వెళ్లిపోయాడని తెలుసుకున్న ఎమ్మెల్యే తిరిగి పిలిపించాలని సూచించారు. అలాగే రెగ్యులర్ డీఈ, ఏఈ పోస్టులను భర్తీ చేయాలంటూ మున్సిపల్ రాష్ట్ర అధికారి ఈఎంసీని ఫోన్‌లో కోరారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ అధ్వానస్థితిని రూపుమాపుకోకుంటే ఇది అందరికి సిగ్గుచేటని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ ఫ్లోర్ లీడర్ ముత్తుకూరు లక్ష్మమ్మ, కౌన్సిలర్ పాలా మురళీ, చిట్టిబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, తిరుపాల్, తదితరులు ఎమ్మెల్యేతోపాటు పాల్గొన్నారు. మున్సిపల్ డీఈ నాగేశ్వర రావు, సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.



ఆత్రేయ రోడ్డును కమిషనర్‌తో కలసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి



ఆంధ్రజ్యోతి కథనాన్ని చదువుతున్న ఎమ్మెల్యే కిలివేటి

ప్రకృతి వ్యవసాయం.. రైతుకు శ్రేయస్కరం

● ఏడీఏ రాజ్‌కుమార్

దొరవారిసత్రం: అప్పుల ఊబి నుంచి రైతులు బయటపడాలంటే ప్రభుత్వం సూచిస్తున్న పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం శ్రేయస్కరమని సూళ్లూరుపేట ఏడీఏ రాజ్‌కుమార్ తెలియజేశారు. దొరవారిసత్రం మండలం తనియాలి గిరిజన కాలనీలో బుధవారం పంటపొలాల్లో నివాసం ఉంటున్న రైతులతో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో రైతులు రసాయనిక ఎరువుల వినియోగం నుంచి బయట పడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఇస్తున్న శిక్షణ ద్వారా రైతులు పూర్తిగా ప్రకృతి వ్యవసాయం తెలుసుకోవాలన్నారు. ప్రకృతిలో లభ్యమయ్యే ఆకులు, ఆవు మూత్రం, పేడ, పుట్టమట్టి వంటితో తయారు చేసుకొనే ఎరువులను వాడుకోవాలని తెలియజేశారు. అలాగే రసాయనిక పిచికారి మందులు కంటే కషాయాలతో తయారైన వాటిని వాడుకోవాలని తెలిపారు. ఈ విధానంలో వ్యవసాయం చేయడంలో పెట్టుబడులు తగడంతో పాటు లాభాలు పెరుగుతాయని, దిగుబడులు తగ్గవని తెలియజేశారు. శిక్షణను వినియోగించుకోని రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకుని ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దొరవారిసత్రం ఇన్‌చార్జ్ ఏవో గణేష్, ఆత్మ ప్రాజెక్టు బీటీఎం భారతి, ఎంపీఈవో గ్రేస్, సీఏ విజయలత, సీఆర్‌పీ శిరామప్పా, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ రాజ్‌కుమార్

సమర్థవంతమైన నాయకురాలిని కోల్పోయాం..

● మాజీ మంత్రి పరసారత్నం

ఓజిలి: పార్టీకి, ప్రజలకు సమర్థవంతంగా పనిచేసే మహిళా నాయకురాలు ఓజిలి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు జగన్నాటి లక్ష్మిని కోల్పోయామని మాజీ మంత్రి పరసారత్నం అన్నారు. ఓజిలి మండలం రాజుపాళెంలో బుధవారం జరిగిన ఆమె ఉత్తరక్రియలకు ఆయన హాజరయ్యారు. లక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులంతా ఏకతాటిపై కార్యక్రమంలో పాల్గొన్నారు. మంచి నాయకురాలిగా పేరు తెచ్చుకున్న లక్ష్మి మృతి పార్టీకి తీరనిలోటుగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాశరావు, నాయుడుపేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పరసా వెంకటరమణయ్య, పార్టీ ప్రధానకార్యదర్శి నలమాకుల కమలాకర్‌బాబు, కుందాం సొసైటీ అధ్యక్షుడు కనుమూరు గోపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎద్దల ధనుంజయరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్కే ఖలీల్, తెలుగుమహిళ సరోజనమ్మ, నాయకులు డీసీ రెడ్డి, కొండూరు ఈశ్వరరాజు, కలపాటి పుల్లయ్య, వేణు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పరసా, టీడీపీ నేతలు

వైద్యం పేరుతో మోసం

● పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

పెళ్లకూరు : పక్షవాతం నయం చేస్తామని చెప్పి నమ్మించి ఇద్దరు వ్యక్తులు 8వేల రూపాయలు తీసుకొని మోసగించిన సంఘటన మండల పరిధిలోని ముమ్మారెడ్డిగుంట దళితవాడలో చోటుచేసుకుంది. ఈ మేరకు బాధితుడు పసల రమేష్ బుధవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ముమ్మారెడ్డిగుంట గ్రామ దళితవాడకు చెందిన పసల రమేష్ కొంత కాలంగా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో అతను వేరోకచోట వ్యాధికి సంబంధించిన మందులను తింటూ నయం చేసుకొంటున్నాడు. ఈ నెల 11వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలోని కేరళ ఫిజియోథెరపి ధన్వంతరి ఆయుర్వేదం సంస్థకు చెందిన ఆశోక్, రాజు అనే ఇద్దరు వ్యక్తులు పక్షవాతంకు మందులు ఇచ్చి ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా నయం చేస్తామంటూ రమేష్‌కు నమ్మబలికారు. తన వ్యాధి తొందరగా నయం అయిపోతుందోనని ఆశతో వ్యాధిగ్రస్థుడు రమేష్ వారు డిమాండ్ చేసిన నగదు ఇచ్చేందుకు అంగీకరించాడు. ఈ క్రమంలో రమేష్ తన ఇంట్లో ఉన్న బంగారు వస్తువులను తీసుకెళ్లి శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ దుకాణంలో కుదవపెట్టి 8వేల రూపాయలను వారికి ఇచ్చాడు. దీంతో వారు రమేష్‌కు రెండు రోజుల్లో వచ్చి మందులిస్తామని తెలిపారు. వారి మాటలు నమ్మి ఇంటికి చేరిన రమేష్ నేటికి రాకపోయేసరికి తాను మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు ఇచ్చిన ఫోన్ నెంబర్ల ద్వారా కాల్‌చేసినా ప్రయోజనం లేదని బాధితుడు వాపోయాడు. పోలీసులు తనకు న్యాయం చేయాలని కోరారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ

వెంకటాచలం: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అక్షర ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు బుధవారం వెంకటాచలంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత ఆవశ్యకతను వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ విద్యార్థులు చేపట్టారు. వెంకటాచలం, దొడ్రాజుపాళెం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రతతో ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ దుస్తుల్లో విద్యార్థులు చేసిన ర్యాలీ గ్రామస్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అక్షర ప్రిన్సిపాల్ కుముద పాల్గొన్నారు.

పంపుసెట్లకు దరఖాస్తు చేసుకోండి

పొదలకూరు: వ్యవసాయ కనెక్షన్‌లు కలిగి ఉన్న రైతులు ప్రభుత్వం అందజేసే పంపుసెట్ల కోసం ఈ నెలాఖరు లోగా దరఖాస్తు చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ శివారెడ్డి తెలిపారు. స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం రైతుల వినియోగంలో ఉన్న బోర్‌వెల్ మోటార్ల స్థానంలో ప్రభుత్వం నూతన పంప్‌సెట్లను ఉచితంగా అందజేస్తోందన్నారు. రైతులు వ్యవసాయ కనెక్షన్‌కు సంబంధించిన విద్యుత్ బిల్లు, ఆధార్‌కార్డు, ఫొటోను దరఖాస్తుకు జత చేసి పొదలకూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అందజేయాలని కోరారు. దరఖాస్తులు సబ్‌స్టేషన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తులు అందిన తరువాత ప్రస్తుతం ఉన్నత బోర్లలో ఉన్న సబ్‌మెర్సిబుల్ పంపులను తీసుకొని వాటి స్థానంలో కొత్తవాటిని బిగిస్తామని వివరించారు. వ్యవసాయ కనెక్షన్‌లు కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు వెంకయ్యస్వామి ఆరాధన ఉత్సవం

పొదలకూరు: పొదలకూరు శివాలయం ప్రాంగణంలో వెలసిన భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు నున్నా శ్రీనివాసులు, మల్లికార్జునలు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 29వ ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని స్వామి వారికి విశేష పూజలు, భజనలు, భక్తులకు అన్నవితరణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. అనంతరం స్వామి వారికి గ్రామోత్సవం ఉంటుందన్నారు. వెంకయ్యస్వామి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



శిక్షణనిస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్ లోకనాథం

పొదలకూరు: విద్యార్థులు రెగ్యులర్ పాఠ్యాంశాలతో పాటు డిగ్రీ స్థాయిలోనే వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్వీబీవీడీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామయ్య అన్నారు. స్థానిక ఎస్వీబీవీడీ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్‌ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధిపై శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసుకునే లోపే విద్యార్థులు ఉద్యోగ సాధనకు అవరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్ లోకనాథం, శిక్షకులు క్రాంతికుమార్, కో-ఆర్డినేటర్ భార్గవి, ఎస్వీబీవీడీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే కోటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారు ఢీకొని హెడ్‌మాస్టర్‌కు గాయాలు

వెంకటాచలం: కారు మోటారు సైకిల్‌ను ఢీకొని హెడ్ మాస్టర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన వెంకటాచలంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. కసుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న జీవీ.శేషయ్య నెల్లూరులో నివాసముంటున్నారు. బుధవారం ఉదయం తన మోటారు సైకిల్‌పై కసుమూరుకు పాఠశాలకు బయలుదేరాడు. సర్వేపల్లి రోడ్డు కూడలిలో మోటారు సైకిల్ రోడ్డును దాటుతుండగా గూడూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో శేషయ్య రెండు కాళ్లు విరిగిపోయాయి. బాధితుని స్థానికులు నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామీణ వైద్యులకు చట్టబద్ధతపై హర్షం

ముత్తుకూరు: గ్రామాల్లో వైద్య సదుపాయం అందించే ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించడంపై తెలుగునాడు పారామెడిక్స్ కమ్యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.రత్నం హర్షం వ్యక్తం చేశారు. ముత్తుకూరు టీఎన్‌సీపీఏ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. ఆయనతోపాటు వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, టీఎన్‌సీపీఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీఎల్ వెంకట్రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇటుక కొనలేం.. ఇల్లు కట్టలేం..!

- గృహనిర్మాణాలకు ఇటుకల భారం
- 2వేల రాయి రూ.15వేలు
- ప్రభుత్వ గృహాలపై అనాసక్తి
- లబ్ధిదారుల ఆందోళన



ఇటుక బట్టీలు

తోటపల్లిగూడూరు : ఇటుకల ధర విపరీతంగా పెరగడంతో ఇళ్లు కట్టేదెలా అని లబ్దిదారులు ఆందోళనలు చెందుతున్నారు. 2వేల ఇటుకలు సుమారు రూ.11వేల నుంచి 15వేల వరకు ఉండడంతో ప్రభుత్వం మంజూరు చేసే పక్కా గృహాలపై లబ్దిదారులు అనాసక్తి చూపుతున్నారు. గృహనిర్మాణాలు ప్రారంభించి వినియోగదారులు ఇటుకల ధరలు ఆకాశాన్నంటడంతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయలేకున్నారు. ఇటుకల ధర సామాన్యులకు అందుబాటులో లేకపోవడంతో సొంతింటి కల నెరవేరడం లేదు. ప్రస్తుతం మండలంలో గృహనిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ఇటుకలు రూ.4,500 నుంచి 6వేల వరకు ధర పలుకుతుంది. ఇటుకల తయారీకి మట్టి, ఇసుక, కర్రలు, బొగుగ తదితర పరికరాలు వినియోగిస్తారు. ఇవి దూర ప్రాంతాల నుంచి తీసుకుని రావాల్సి ఉండడంతో ఇటుకల ధరను ఆమాంతంగా పెంచేశారు. ఒక ట్రాక్టర్ ఇసుక రూ.2నుంచి 3వేల వరకు ఉంది. ట్రాక్టర్ మట్టి భట్టీవరకు చేరేటప్పటికి రూ.1500 నుంచి 2వేల వరకు పలుకుతుంది. దీనికితోడు కూలీల కూలీ కూడా అధికమైయ్యాయి. ఇటుకలు తయారు చేసే నైపుణ్యం కలిగిన కూలీలు రూ.600ల నుంచి 7వందల వరకు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఇటుకల తయారీ తడిసిమోపెడు అవుతుందని తయారీ దారులు వాపోతున్నారు. ఇటుకలు కాల్చి పటిష్టపరిచేందుకు వరి పొట్టు, బొగ్గు, సవక ఆకు, కట్టెలు వినియోగిస్తారు. ప్రస్తుతం ఎక్కడా కలప దొరకని పరిస్థితి ఏర్పడింది. ఒక ట్రాక్టర్ కట్టెలు కొనుగోలు చేయాలంటే రూ.15వేల వరకు ఖర్చు అవుతుంది. దీంతో టన్ను కలప ధర రూ.2,500 నుంచి 3వేల వరకు ఉండడంతో తయారీ దారులు ఎక్కువగా పొట్టును వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఇటుక ధరలు ఇటీవల కాలంలో భారీగా పెరిగిపోయాయి. ఇటుక సైజు, నాణ్యతను బట్టి ధరలను నిర్ణయించి విక్రయిస్తున్నారు. బాగా నాణ్యవంతమైన ఇటుక రూ.14,500 నుంచి 15వేల వరకు పలుకుతుంది. ప్రస్తుతం మండలంలో ఎన్టీఆర్ గృహకల్ప కింద పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో మండలం లోని గ్రామాలకు నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడు, పల్లిపాడు, నాలుగోమైలు గ్రామాల నుంచి ఇటుకలు చేరుతున్నాయి. కొందరు వ్యాపారులు నాణ్యతలేని ఇటుకలను కొంత ధర తగ్గించి ఇస్తున్నారు. ఇటుకలు అమాంతంగా పెరిగిపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరు చేసినా నిరుపేదలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి దాపురించిందని పలువురు లబ్దిదారులు వాపోతున్నారు.

భారీగా ధరలు పెరిగాయి



ఇటుకల ధరలు భారీగా పెరిగిపోయాయి. దీంతోపాటు సిమెంటు, ఇనుము, తదితర గృహ నిర్మాణాలకు అవసరమైన వస్తు సామాగ్రి ధరలు ఆకాశాన్నంటుకున్నాయి. దీంతో ఎన్టీఆర్ గృహ నిర్మాణం గృహాలు పనులు నత్తనడకన సాగు తున్నాయి. 2వేలు ఇటుకలు ఇంటికి చేరాలంటే రూ.15వేలు ఖర్చు అవుతుంది.

- మాతయ్య

ఇటుకలు కొనలేకున్నాం



సొంతింటి నిర్మాణం గగనమైపోతోంది. ఒకప్పుడు 2వేలు ఇటుకలు రూ.6,500 నుంచి 7వేల వరకు ధర ఉండేది. ప్రస్తుతం ఆ ధర రెండింతలుగా పెరిగి పోయింది. దీనికి తోడు సిమెండు, స్టీలు సామాన్యులకు అందనంత ఎత్తు లో ఉన్నాయి.ఈ పరిస్థితిలో ఇళ్లు కట్టడం కష్టత రంగా ఉంది.

- రమణయ్య

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

పొదలకూరు: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి తహసీల్దార్ అన్నదాత నిర్మలానందబాబా పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని కీర్తించారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పవన్‌కిషోర్, ఆర్ఐలు తులసీరామ్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ధైర్యసాహసాలకు ప్రతిరూపం ఆంధ్రకేసరి

సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆంగ్లేయుల తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన గొప్పధైర్యశాలి గంటుటూరి ప్రకాశం పంతులు అని ఉపాధ్యాయుడు జీ గిరిబాబు అన్నారు. మండలంలోని అమ్మవారిపాళెం ఎస్సీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తాటిపర్తి వైకేకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవిప్రసాద్, ఉపాధ్యాయులు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు రవిప్రసాద్ పాల్గొన్నారు.



తాటిపర్తిలో టంగుటూరికి నివాళులర్పిస్తున్న టీచర్లు

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత

ముత్తుకూరు: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యతని ముత్తుకూరు మండల విద్యాశాఖాధికారి మధుసూధన తెలియజేశారు. ముత్తుకూరు పాత దళితవాడ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జరిగిన ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ వీడ్కోలు సభలో ఆయన ప్రసంగించారు. సమాజంలో విద్యార్థుల తొలి అడుగులు ప్రాథమిక పాఠశాలలో నేర్చుకుంటారన్నారు. ఈ దశలో వారికి చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి ప్రవర్తనలను నేర్పించాలన్నారు. అధునిక బోధనాభ్యాసాలతో చదువు నేర్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన మురళీకృష్ణను అభినందించారు. ఉపాధ్యాయునిగా తన బాధ్యతలను నెరవేర్చడంతో పాటు విద్యాభివృద్ధిలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములుగా చేయడంలో మురళీకృష్ణ సఫలీకృతుల య్యారని సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి ప్రశంసించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న జీవీబీ మురళీకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపస్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మురళీకృష్ణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దేశ సేవలో విద్యార్థులే కీలకం

ముత్తుకూరు: దేశసేవలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ కౌశిక్ కోరారు. ముత్తుకూరు షాదీమంజిల్‌లో బుధవారం కార్యకర్తలకు, విద్యార్థులకు సైద్ధాంతిక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఏబీవీపీ ముత్తుకూరు మండల కన్వీనర్‌గా మణి, కోకన్వీనర్లుగా వెంకటరమణయ్య, బాలకృష్ణ, మహిళా విభాగం కన్వీనర్‌గా నాగమణిలను నియమించారు. బీజేపీ నాయకులు వంశీధర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, సురేష్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, ఏబీవీపీ నాయకులు రాజేష్, జగదీష్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న తహసీల్దార్, రాజకీయ నాయకులు

మట్టి వినాయకుడినే పూజించాలి

మనుబోలు : మట్టి వినాయకుడినే పూజించాలని జై భారత్ సంస్థ జిల్లా కమిటీ సభ్యుడు తలారి నాగరాజు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి. లీలారాణిచే బుధవారం మట్టి వినాయకుడి విగ్రహాలతోనే పండుగ జరుపుకోవాలన్న గోడపత్రికలను విడుదల చేయించారు. కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మస్తాన్ నాయుడు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూరపనేని కిషోర్ నాయుడు, టీడీపీ నాయకులు రాజా గౌడ్, సీపీఎం కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బారెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

వీఆర్ఏల కార్యవర్గం ఏకగ్రీవం

రాపూరు: మండల వీఆర్ఏల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఐ.రవీంద్ర, గౌరవాధ్యక్షుడుగా ఎం.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడుగా ఆర్. అంకయ్య, ప్రధాన కార్యదర్శిగా కె. శిరీష, కార్యదర్శిగా ఎస్కె షరీఫ్, ట్రజరర్‌గా సుధాకర్, సలహాదారుడుగా శంకరయ్యతోపాటు మరో 11 మంది ఈసీ మెంబర్లుగా ఎన్నుకున్నారు. ఏపీజేఏసీ ఉద్యోగ సంఘం నాయకులు చొప్పా రవీంద్రబాబు పిలుపు మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నామన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

నియోజకవర్గంలో రూ.3.5 కోట్లతో అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీ వరప్రసాద్

వెంకటగిరి(టౌన్): వెంకటగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి రూ.3.5 కోట్లు ఖర్చు చేశామని ఎంపీ వరప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎంపీ అయిన మూడేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ ప్రజలకిచ్చిన హామీలు మరచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీబాబు, నక్కా వెంకటేశ్వర్లు, తోట గిరిరెడ్డి, రాజామణి, రాధ, రాజేష్,సాయినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితికి ముమ్మర ఏర్పాట్లు



కొలువుదీరిన గణనాథులు

రాపూరు: వినాయక చవితికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. రాపూరుతోపాటు పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున తాత్కాలిక గణేష్ విగ్రహ ప్రతిష్టామహోత్సవాలు చేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. గ్రామాల్లో వినాయకుడ్ని ఏర్పాటు చేసేందుకు తాత్కాలిక మండపాల నిర్మాణ పనులు జోరుగా చేపడుతున్నారు. మండపాలకు ఇరువైపులా విద్యుత్తు దీపాలంక రణ చేపట్టి మండపాలను శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే యువకులు వినాయక విగ్రహాలను తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో సందడి వాతావరణం నెలకొనింది. గణేష్ ఉత్సవ కమిటీలు నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని ఎస్సై లక్ష్మణరావు కోరారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం



సభ్యత్వ నమోదులో ఉపాధ్యాయులు

రాపూరు: మండలంలో బుధవారం ఏపీటీఎఫ్-1938 యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించగా 86 మంది ఉపాధ్యాయులు తొలిరోజు సభ్యులుగా చేరినట్లు యూనియన్ అధ్యక్షుడు జీవీఎస్ గుప్తా తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూనియన్ చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో అక్రమ్, అబ్దుల్‌జబ్బార్, పరంధామయ్య, అలాబక్షు, పెంచలయ్య, హజరత్తయ్య, రియాజ్, తులసీ పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్‌కి తరలిరండి

రాపూరు: సెప్టంబరు 1న విజయవాడలో సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా జరిగే మిలీనీయం మార్చ్‌కు ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కందికట్టు నాదానందరావు ఒక ప్రకటనలో కోరారు.

నేడు రుణమేళా

రాపూరు: మండల పరిషత్‌లో గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు నిరుద్యోగ యువతీ యువకులకు రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. 2017-18 సంవత్సరానికి గానూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

మట్టి విగ్రహాలతోనే కాలుష్య నివారణ

వెంకటగిరి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య నివారణకు చేపడుతున్న యజ్ఞంలో వెంకటగిరిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో వెంకటగిరిలో కాలుష్యానికి హాని కలిగించే రసాయన పదార్థాలతో తయారు చేసే వినాయక ప్రతిమలు కాకుండా ప్రజలు మట్టి వినాయక ప్రతిమలకే పూజలు నిర్వహించాలని వెంకటగిరి రాజకుటుంబీకులు సాయికృష్ణయాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్ర కోరారు. బుధవారం స్థానిక రాజాల నివాసంలో వారు విలేఖర్లతో మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా పట్టణ ప్రజలకు ఈ నెల 24వ తేదీ సాయంత్రం వెంకటగిరి రాజా ప్యాలెస్ వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందచేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిన ప్రశ్నలకు సర్వజ్ఞ యాచేంద్ర స్పందిస్తూ ఆఫ్ ది రికార్డు అంటూనే సంచలన వ్యాఖలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లోనే నెల్లూరు తర్వాత వెంకటగిరి అన్ని విధాలా అభివృద్ధి చెందిందని తెలిపారు. అలాంటి వెంకటగిరి నేడు అన్ని రంగాల్లో వెనుకబడటం చూస్తుంటే తనకేంతో బాధకలిగిస్తుందని చెప్పారు. వెంకటగిరి తాలూకాలో ఆ రోజుల్లో ఓ కుగ్రామమైన నాయుడుపేట ఇవాళ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. వెంకటగిరి ప్రజలకు తామెప్పుడూ అన్నివిధాల అందుబాటులో ఉండటంతోపాటు అభివృద్ధి కోసం ఎటువంటి పోరాటానికైనా ముందుంటామని స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వెంకటగిరీయులు అందరు తమవారన్నారు. అవసరమైతే వీరికోసం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి అయినా తమ వంతు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వెంకటగిరి అభివద్ధే తమ కుటుంబ ధ్యేయంగా పెట్టుకొన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీరం రాజేశ్వరరావు, కావేరిపాకం రమేష్, కోటి నాయుడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ఎమ్మెల్యే కురుగొండ్ల పూజలు

బాలాయపల్లి: బాలాయపల్లి పోలేరమ్మ ఆలయంలో బుధవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, బొల్లినేని వైద్యశాల ఈడీ గిరినాయుడు, వైద్యుడు భాస్కర్‌నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లనాటి పోలేరమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రాయిమస్తాన్‌నాయుడు, కరణం రమేష్‌నాయుడు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోలేరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

రాయితీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

వెంకటగిరి(టౌన్): మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులకు సంబంధించి బుధవారం మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో 1,217 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలలో పది బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు పాల్గొన్నారు. అన్ని కేటగిరీలకు సంబంధించి 522 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. అదేవిధంగా మండలంలోని అభ్యర్థులకు ఎంపీడీవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద, బీరం రాజేశ్వరరావు, విజయలక్ష్మి, మునిరామయ్య, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సైదాపురం: ప్రభుత్వం రాయతీతో ఇస్తున్న రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్‌కుమార్ మాట్లాడుతూ 500 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా 270 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

డక్కిలి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పేదరికాన్నే అర్హతగా తీసుకొని లబ్ధిదారులను రుణాలకు ఎంపిక చేస్తామని డక్కిలి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజరు రవీంద్ర తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు సుమారు రెండు వందల మంది పైగా లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, ఎంపీడీవో విజలక్ష్మి పలు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.



వెంకటగిరి(టౌన్): ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

రైతులకు శిక్షణ

గాజులపల్లి(బాలాయపల్లి): గాజులపల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఏడీ ఉషారాణి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రాయితీలో అందించే పచ్చిరొట్ట విత్తనాల వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ, రంగనాథం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉషారాణి

‘మా తోట’ను పరిశీలించిన ఏజీఎం

వెంకటగిరి(టౌన్): మండలంలోని గిరిజనులను ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో 2010లో మా తోట అనే కార్యక్రమంలో భాగంగా నాబార్డ్ నిధులతో 500 ఎకరాల్లో నిమ్మతోట, మామిడి తోటల సాగు చేస్తున్నామని నాబార్డ్ ఏజీఎం రమేష్‌బాబు అన్నారు. మా తోటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుక బడుతున్న గిరిజనులను సీజేఎఫ్ఎస్ భూములు ఇచ్చి గిరిజన అభివృద్ధి నిధులతో కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అనంతరం ఆయన పాళెంకోట, మొక్కలపాడు, కలపాడు, డక్కిలి మండలంలోని గ్రామాలలో తోటలను పరిశీలించారు. ఆయన వెంట సహదేవయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వాహనాల తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

రాపూరు: ఆర్టీసీ, మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టరు ఆధ్వర్యంలో బుధవారం ప్రయివేటు వాహనాలపై దాడులు నిర్వహించారు. ఐదు ఆటోలు, 2 మోటారు సైకిళ్లు, 1 ట్రాక్టరుకు సరైన రికార్డులు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టరు రవికుమార్, డీఎం ఫయాజ్ అహ్మద్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఈ దాడులు చేపట్టామన్నారు.

ఘనంగా టంగుటూరి జయంతి

వెంకటగిరి(టౌన్): ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు 146వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో నాగలక్ష్మి సిబ్బంది తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుర్నాధం, వెంకటాచలం పాల్గొన్నారు.

నవరత్నాల సభ ఏర్పాట్ల పరిశీలన

వెంకటగిరి(టౌన్): ఈ నెల 30న నియోజకవర్గ స్థాయిలో వైసీపీ నిర్వహించే నవరత్నాల సభను విజయవంతం చేయాలని జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరావు అన్నారు. టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేసే వేదిక స్థలాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు ఆయన పాదయాత్ర నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీబాబు, నక్కా వెంకటేశ్వర్లు, రాజేష్, గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాయకులతో కలసి స్థలాన్ని పరిశీలిస్తున్న జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి

సినిమాగ్రైడ్

వెంకటగిరి

త్రిభువని: లై
జ్యోతిమహల్: నేనే రాజు నేనే మంత్రి
భ్రమరాంభ : జయ జానకి నాయక

రాపూరు

శ్రీనివాసమహల్: నేనే రాజు నేనే మంత్రి
వేంకటేశ్వరమహల్: జయ జానకి నాయక